www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 42 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ అధిక శ్రావణ బహుళ షష్ఠి

07-13 ఆగస్టు 2023

వెల : ₹20/-

పార్లమెంట్‌లో ధారావాహిక ప్రహసనం

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ఒకటి రెండు రోజుల ముందు ఒక వార్త వస్తుంది. అది పట్టుకుని విపక్షాలు ఉభయ సభలను భ్రష్టు పట్టిస్తాయి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

ఆధునిక అద్భుతం

వచ్చే జనవరిలో సంక్రాంతికి అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుంది. ఇందుకు 1600 మంది శ్రామికులు, నిపుణులు 24 గంటలు పని చేస్తున్నారు. మొన్నటిదాకా 18 గంటలు పనిచేసేవారు. ఇప్పుడు 24 గంటల పాటు పని సాగుతోంది. ఇందుకు సంబంధించిన కొన్ని ఫోటోలను ఇటీవలనే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర (ట్రస్ట్) ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ విడుదల చేశారు కూడా. ఈ నిర్మాణంలో ఆధునిక భారతదేశంలోనే ఒక అద్భుతమన్న మాట అప్పుడే మొదలయింది. ఎక్కడా ఇనుము వాడకుండా, మళ్లీ మరమ్మతులు అవసరం లేని రీతిలో ఈ నిర్మాణం జరుగుతున్నది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆలయ నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెబుతున్నారు. ఇది నిజంగా హిందువులందరికీ గర్వకారణమే.



వాకాటి పాండురంగారావు స్మారక కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం సుప్రసిద్ధ కథా రచయిత స్వర్గీయ వాకాటి పాండురంగారావు స్మారక 'కథల పోటీ - 2023' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..

ప్రథమ బహుమతి : రూ. 12000/-
ద్వితీయ బహుమతి : రూ. 7000/-
తృతీయ బహుమతి : రూ. 5000/-

1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 3 కథలకు మించి పంపరాదు.
4. కథ తన స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.
6. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో టిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి. చేతి రాత అందంగా, న్యాయనిర్ణేతలకు అర్థమయ్యేలా ఉంటే స్కాన్ చేసి పంపినా పరవాలేదు. కొట్టివేతలు ఉన్నా, సరిగా స్కాన్ చేయకున్నా పోటీకి తీసుకోలేం.
7. కథను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
8. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.

కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 2 సెప్టెంబర్, 2023

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- **చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.**

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

జ్ఞాన్‌వాపి వివాదం గురించి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ మొదటిసారి మాట్లాడారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో జరిపిన ముఖాముఖీలో ఆయన ముస్లిం వర్గాలను ఉద్దేశించి ఈ మాటలు చెప్పారు. 'జ్ఞాన్‌వాపి ప్రాంతాన్ని ఇంకా మసీదు అని పిలవడం సబబు కాదు. అక్కడ ఉన్నది జ్యోతిర్లింగం. ఆ లింగాన్ని మేమేమీ ప్రతిష్టించలేదు. హిందూ దేవీదేవతా విగ్రహాలు ఉన్నాయి. కాబట్టే ముస్లిం వర్గం నుంచి ఒక ప్రతిపాదన రావాలని నేను అభిప్రాయపడుతున్నాను. చారిత్రక తప్పిదం జరిగింది. మేమే ఆ తప్పిదాన్ని సరిచేస్తామని వారే ముందుకు రావాలి' అని యోగి సూచించారు. 'ఇంకా దానిని మసీదు అని పిలిస్తే వివాదం అలాగే ఉంటుంది. అక్కడ త్రిశూలం ఎందుకు ఉన్నదో ప్రజలు ఆలోచించాల'ని కూడా అన్నారాయన. ఇంత హుందాగా ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేసినా దాని గురించి కొంచెం కూడా ఆలోచించకుండా, వెంటనే మాటల యుద్ధానికి దిగడం, ఒక వర్గం మీడియా సంచలనం చేయాలని చూడడం ఇప్పుడు కనిపిస్తున్నది.

ఇందులో ఎక్కువమందిని ఉలికిపడేటట్టు చేసినది– జ్ఞాన్‌వాపిని ఇంకా మసీదు అని పిలిస్తే వివాదాస్పదంగానే ఉంటుందని యోగి నిర్ద్వంద్వంగా చెప్పడం. ఇది 1990నాటి కాలం కాదనీ, ప్రార్థనాస్థలాల చట్టం ఒకటి ఉందని గుర్తుంచుకోవాలని ముస్లింలు చెబుతున్నారు. ఇంకా జ్ఞాన్‌వాపి అంశం కోర్టులలో ఉండగా ఆ అంశం మీద వ్యాఖ్యానించడం నేరమవుతుందని చెబుతూనే దాని గురించి గంటల కొద్దీ మాట్లాడుతున్నారు. ఆలయాన్ని కూల్చి జ్ఞాన్‌వాపి మసీదును కట్టారా లేదా అన్న అంశం తేల్చడానికి సర్వే నిర్వహించాలని పురావస్తు సర్వే శాఖను అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు నిర్ణయం సరైనదా కాదా అన్న అంశాన్ని విచారించిన సుప్రీంకోర్టు తన తీర్పును వెలువరించనున్నదన్న వార్తల నేపథ్యంలో యోగి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకోవడం సహజమే. ప్రస్తుతం కాశీలో పూజలు అందుకుంటున్న విశ్వేశ్వరుని మందిరాన్ని ఆనుకుని జ్ఞాన్‌వాపి మసీదు ఉంటుంది.

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ అధిక శ్రావణ బహుళ షష్ఠి

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
పార్లమెంట్‌లో ధారావాహిక ప్రహసనం
6లో

జాతీయం
మంటలు రేపిన మత్తుమందు
12లో

12
ధారావాహిక నవల
మహా సంకల్పం
– పి. చంద్రశేఖర ఆజాద్
20లో

జాగృతి

సంపాదకీయం

జ్ఞాన్‌వాపి అంశం ఆగస్ట్, 2021లో మొదటిసారి దేశం దృష్టికి వచ్చింది. మసీదు పేరుతో పిలుస్తున్న ఆ కట్టడం మీద ఉన్న దేవతకు నిత్యం పూజాదికాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఐదుగురు మహిళలు వారణాసి సివిల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఏప్రిల్ 8, 2022న వారణాసి కోర్టు జ్ఞాన్‌వాపి ప్రాంగణంలో సర్వే జరపవలసిందని ఆదేశించింది.

ఇక్కడ రెండు విషయాలను పరిశీలించవలసిన అవసరం కనిపిస్తుంది. మొదటిది– ప్రతి మసీదులోను శివలింగాన్ని చూసే ప్రయత్నం చేయవద్దని ఇదే జ్ఞాన్‌వాపి వివాదం తారస్థాయిలో ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్

యోగి ఆదిత్యనాథ్ సూచన

డాక్టర్ మోహన్‌జీ భాగవత్ ప్రకటించిన సంగతి గుర్తు చేసుకోవాలి. ఆయన దూరదృష్టితో చేసిన సూచన ఇది. కానీ భారతదేశంలో ఇస్లాం పాలనాకాలంలో కావచ్చు, తరువాత కావచ్చు, మొత్తం 30 వేల నుంచి 40 వేల హిందూ దేవాలయాలు ముస్లిం మతోన్మాదుల మౌఢ్యంతో నేలమట్టమైన సంగతి ఏమిటని డాక్టర్ సుబ్రహ్మణ్యంస్వామి వంటివారు ఎప్పటి నుంచో నిలదీస్తున్నారు. అంటే అవన్నీ మళ్లీ ముస్లింలు నిర్మించి ఇవ్వాలని వారు అభిప్రాయపడుతున్నారని అనుకోనక్కరలేదు. చరిత్రలో ఇస్లాం మతోన్మాదం గురించి అమాయకత్వం నటిస్తున్న సెక్యులరిస్టుకీ, అది మా విశ్వాసం అని ఇప్పటికీ నమ్ముతున్న వారి కళ్లు తెరిపించడానికీ తెరమీదకు తెస్తున్న వాదం. అయితే ఆర్ఎస్ఎస్, ఇంకొందరు పెద్దలు మొదటి నుంచి సామరస్యానికి పెద్ద పీట వేసే విధంగానే మాట్లాడుతున్నారు. హిందువులు పరమ పవిత్రంగా భావించే మూడు పుణ్యక్షేత్రాలు – కాశీ, మధుర, అయోధ్య. వీటిని అప్పగించడానికి ముస్లింలు పెద్ద మనసుతో అంగీకరించాలి అనే. ఇప్పుడు ఆ మాటనే యోగి ఆదిత్యనాథ్ పునరుద్ఘాటించారు.

ఇక కోర్టు పరిధిలో ఉన్న అంశం గురించి ముఖ్యమంత్రి ఎలా మాట్లాడతారు అన్న ప్రశ్న గురించి. ఎలా చూసినా అయోధ్య వివాదం నూరేళ్లు న్యాయస్థానాలలో మగ్గింది. బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వాణి రథయాత్ర జరిపినప్పుడు కూడా అయోధ్య అంశం కోర్టులోనే ఉంది. కానీ ఆ సమయంలో సెక్యులర్ పార్టీలలో ఉంటూ మౌల్వీలను తలదన్నే తీరులో మాట్లాడిన ముస్లిం నాయకులంతా కూడా అప్పుడే ఎదుగుతున్న బీజేపీని అడ్డుకోవడానికి అయోధ్యను అడ్డంపెట్టుకునే కదా విమర్శలకు తెగబడ్డది! అయోధ్యలో రామమందిరం కాకుండా ఇంకేదైనా కట్ట వచ్చునని బయట తీర్పులు రాలేదా? ఆఖరి తీర్పు వచ్చిన తరువాత కూడా అయోధ్యలో ఎప్పటికైనా మళ్లీ అదే స్థలంలో మసీదు నిర్మిస్తామంటూ వాచాలత్వం ప్రదర్శించినవారు లేరా? అసలు కోర్టు తీర్పుల మీద, కోర్టుల మీద కనీస గౌరవం ఉన్నవారు షాబానో తీర్పునే శిరోధార్యం అనేవారు. తమకి అనుకూలంగా నిర్ణయాలు వస్తే కోర్టులు చాలా గొప్పవి. లేదంటే మత విశ్వాసాలు రంగంలోకి దిగుతాయి.

జ్ఞాన్‌వాపి మీద యోగి లేదా, ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ఆర్ఎస్ఎస్, బీజేపీ పెద్దలు ఇంతవరకు పెదవి విప్పలేదు. మొదటిసారి యోగి హుందాగా ఒక ప్రతిపాదన చేశారు. జరిగిన చారిత్రక తప్పిదాన్ని దిద్దుకుందామంటూ ముస్లింలు ముందుకు రావాలని కోరారు. అలాంటి చారిత్రక తప్పిదాలు అబద్ధమని ముస్లింలు సహా ఎవరూ ధంకా బజాయించలేరు. కాబట్టి యోగి ప్రతిపాదనలోని వాస్తవికత గురించి వారు ఆలోచించవచ్చు. లేదా న్యాయస్థానాలు వాటి పని అవి ఎలాగూ చేస్తాయి. కానీ ఆ నిర్ణయాలనైనా గౌరవించే సంసిద్ధత ఉండాలి. అయోధ్య ముగిసిన అధ్యాయం కాబట్టి, యోగి ముస్లింలను కోరినది రెండుసార్లు పెద్ద మనసు చేసుకోమని మాత్రమే. అంతేతప్ప 30 నుంచి 40 వేల సార్లు పెద్ద మనసు చేసుకోమనడం లేదు. ★

కథ

హంసలేఖ

– విజయశ్రీముఖి



అక్రమ వలసలకు ఇంగ్లండ్ అడ్డుకట్ట (అంతర్జాతీయం) - 14
జవాబు లేకే వ్యక్తిగత విమర్శలు (వేదిక) - 16
అందరికీ యూపీఐ (ఆర్థికం) - 24
నిరతాన్నదాత 'బాలాంబ'! (మహిళ) - 26
మనదీ, వనవాసీలదీ ఒకే సంస్కృతి (ముఖాముఖి) - 36
హామీలకు కొదవలేదు.. ఖజానాలో సైసా లేదు (తెలంగాణ) - 38
భారత ఫుట్‌బాల్‌కు ప్రధాని అండ! (క్రీడ) - 43
సందేశాత్మక వినోద చిత్రం 'బ్రో' (సినిమా) - 50

భారత పార్లమెంట్ నిర్వహణకు ఒక నిమిషానికి అయ్యే ఖర్చు రూ. 2.5 లక్షలు. ఇది లోక్‌సభ మాజీ కార్యదర్శి పీడీటీ ఆచార్య మొన్న మార్చిలో చెప్పిన లెక్క. సమస్య ఏదని కాదు, ఎంతటిదని కాదు, భారత అత్యున్నత చట్టసభ కార్యకలాపాలను అడ్డుకుని ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాల్జేయడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయి. పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేయడం ఏకైక లక్ష్యంగా కనిపిస్తున్నది. మణిపూర్ కేంద్ర బిందువుగా ప్రస్తుతం జరుగుతున్న గలభా ఇందుకు కొనసాగింపు మాత్రమే. మణిపూర్ గురించి ప్రధాని వివరణ ఇవ్వాలన్న నినాదంతో విపక్షాలన్నీ తరబడి చర్చలను

పార్లమెంట్‌లో ధారా

వర్షాకాల సమావేశాలు ప్రారంభమై ఆగస్ట్ 1వ తేదీకి తొమ్మిది రోజులు. కానీ జరిగింది శూన్యం. లోక్‌సభ, రాజ్యసభ నిరంతరం వాయిదా పడుతూనే ఉన్నాయి. చట్టసభలలో 'సున్నా' కార్యకలాపాల మూల్యం ఎంతో దేశమే తేల్చాలి. ఈ విషయంలో ప్రతిపక్షాలది అదే వ్యూహం. అదే మౌఢ్యం కూడా. గతంలో జరిగిన రఫేల్, హిండెన్‌బర్గ్ నివేదిక, పెగాసస్ వివాదం బాటలోనే విపక్షాలు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు మణిపూర్ సంక్షోభం. ఇది భారత జాతి గమనిస్తున్న సంగతి మాత్రం విపక్షాలకు పట్టడం లేదు.

పార్లమెంటు సమావేశానికి ముందు ప్రతిపక్షాలు ఇదే చందంగా వ్యవహరిస్తున్నాయి. ఎన్నికల సమయం సమీపిస్తుంటే మరీ ఉష్ణోగ్రతలను పెంచేస్తుంటాయి. ఈ విపరీత ధోరణి, ప్రజాస్వామిక వ్యవస్థకు ఏమాత్రం గౌరవప్రదం కాని వైఖరి 2018లో మొదలయిందని అనిపిస్తుంది. ప్రముఖ జాతీయ పత్రికలు 'ది హిందూ', 'ది ఇండియన్ ఎక్‌ప్రెస్'లలో రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం ధరవరల్లో అవినీతి జరిగిందని వార్త రావడం, వెంటనే ప్రతిపక్షం దాన్ని అందిపుచ్చుకుని, ఆయుధంగా చేసుకుని పార్లమెంటులో రచ్చ చేసిన విధానం గుర్తుండే ఉంటుంది. ఇలా 'కొన్ని' పత్రికలు ప్రచురించే వార్తలే తమను ఎన్నికల సముద్రాన్ని దాటించే నావలన్న భావన పార్టీలలో ఉన్నట్టుంది. ఇటువంటి వార్తలను ఆయుధాలుగా భావించి పార్లమెంటును స్తంభింపచేస్తూ, రోజుకు రూ. 9 కోట్ల (ఐదేళ్ల కిందటి అంచనా) చొప్పున ప్రభుత్వ ఖజానాకు నష్టాన్ని కలిగించాయి.

ఐదేళ్ల కింద ముఖ్యంగా ఫ్రెంచి మీడియా సంస్థ నాటి ఫ్రాన్స్ అధ్యక్షుడు హొలెండ్‌తో జరిపిన ఇంటర్వ్యూలో భారతీయ పక్షమే రిలయెన్స్ పేరు సూచించిందన్న మాటలు ఆధారంగా చేసుకుని ప్రతిపక్షాలు చెలరేగిపోయిన తీరు ప్రజాస్వామ్యానికే ఒక మచ్చ. ఆ సమయంలో, రక్షణ మంత్రిత్వ శాఖ ఇందులో రెండు ప్రభుత్వాలకూ సంబంధంలేదంటూ ఇచ్చిన వివరణలు, తరువాత రఫేల్ తయారీ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ రిలయెన్స్‌ను ఎంపిక చేసుకోవాలన్న నిర్ణయం తమదేనని, ఇలాంటి ఒప్పందాలే పలు కంపెనీలతో కుదుర్చుకున్నామని స్పష్టం చేయడంతో విపక్షాలు దారుణంగా దెబ్బ తిన్నాయి. ఆఖరికి ఈ ఒప్పందాన్ని సుప్రీం కోర్టు కూడా సమర్థించింది.

మళ్లీ అవే దృశ్యాలు. మణిపూర్ పేరుతో పునరావృత్తమవుతున్నాయి. ఇప్పుడు ప్రతిపక్షాలు క్రైసిస్ టూరిజంను ప్రోత్సహిస్తున్నాయి. అట్టుడికిపోతున్న ప్రాంతాలకు వెళ్లి తమకు అనుకూలంగా ఉన్న పక్షాన్ని రెచ్చగొట్టి, అక్కడ పరిస్థితిని జటిలం చేయడమే క్రైసిస్ టూరిజం లక్ష్యం.

అంతేకాదు, ప్రతిపక్షాల శైలిని తరచి చూస్తే మనకు టూల్ కిట్ గ్యాంగ్‌ల మోడస్ ఆపరెండై కనిపిస్తుంది. ఆధారరహితంగా దినపత్రికలలో వచ్చిన వార్తలను పట్టుకుని పార్లమెంటును ఎలా నిలిపివేయాలి, ప్రజా దృష్టిని ఎలా ఆకర్షించాలి, సోషల్ మీడియాలో ప్రచారం ఏ స్థాయిలో చేయాలి, దోషులు లేదా బాధితులుగా ఎవరిని చూపించాలి అనే విషయాలను ముందుగా నిర్ణయించుకొని బరిలోకి దిగి, ఎవరికి సాధ్యమైన విధ్వంసాన్ని వారు సృష్టించడమే ఈ ప్రణాళికల లక్ష్యం. సిఎఎ, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు, దానికి ప్రతిపక్షాల మద్దతుపై అంశాలకు అద్దం పట్టడం లేదా?

2018 నాటి పార్లమెంట్ సమావేశాలనే 2021

జమలాపురపు విఠల్‌రావు/జాగృతి డెస్క్

స్తంభింపచేస్తున్నాయి. దీనికి పరాకాష్ట కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మీద ఆవిశ్వాస తీర్మానం. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభకావడానికి ఒకటి రెండు రోజుల ముందు ఒక వార్త వస్తుంది. ఆ ఉదంతం పాతదే అయినా పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి కొన్ని గంటల ముందే దేశం మీదకు వస్తుంది. అది పట్టుకుని విపక్షాలు ఉభయ సభలను భ్రష్టు పట్టిస్తాయి. ఇదే ఇటీవలి విపక్ష విన్యాసం. కానీ ఇదొక ఖరీదైన ప్రతిష్టంభన. అపార ప్రజాధనం చట్టసభల ఖర్చు పేరుతో లూటీ కావడం కూడా.విపక్షాలు ప్రదర్శిస్తున్న ధారావాహిక ప్రహసనం.

వాహిక ప్రహసనం

వర్షాకాల సమావేశాలు గుర్తుకు తెస్తాయి. అప్పుడు పెగాసస్ గూఢచర్యం పేరుతో పార్లమెంట్‌ను స్తంభింపచేశారు. జూలై 18, 2021న ఇందుకు సంబంధించిన నివేదిక ఒక్కసారిగా దేశం ముందుకు వచ్చింది. ఈ నివేదిక రావడానికీ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికీ ఉన్న వ్యవధి కేవలం ఒక్కరోజు. ఒక అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం భారతదేశంలోని 300 సెల్‌ఫోన్లలో రహస్యంగా వినడానికి ఏర్పాటు జరిగింది. ఇవన్నీ మానవ హక్కుల నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, దేశమంతటా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకులకు సంబం ధించినవే. ఈ గూఢచర్యం కోసం ఏర్పాటు చేసిన ఆ వినికిడి ఏర్పాటు ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌జీ గ్రూప్ చేసిందన్నదే ఇందులో ఆరోపణ. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వంతో పాటు, ఎన్‌ఎస్‌జీ గ్రూప్ కూడా జూలై 19న ఖండించాయి. ఫర్‌బిడెన్ స్టోరీస్ పేరుతో వెలువడిన ఈ కథనంలో అన్నీ అబద్ధాలేనని, ఆ వివరాలన్నీ ఊహాజనితాలనే ఎన్‌ఎస్‌జీ వెల్లడించింది.

తరువాతి ప్రహసనాన్ని మార్చి 13, 2023న మొదలైన బడ్జెట్ రెండో దశ సమావేశాలలో ప్రతి పక్షాలు ప్రదర్శించాయి. దీనికి కేంద్ర బిందువు హిండెన్‌బర్గ్ రిసెర్చ్ ఎల్‌ఎల్‌సి ఇచ్చిన నివేదిక. ఇది అమెరికా కేంద్రంగా పనిచేసే పెట్టుబడుల పరిశోధన సంస్థ. జనవరి 24, 2023న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడింది. తొలిదశ బడ్జెట్ సమావేశాలు జనవరి 30 నుంచి మొదలై ఫిబ్రవరి 13న ముగిశాయి. దీని ఫలితం ఏమిటి? సాధించినదేమిటి? శూన్యం. హిండెన్‌బర్గ్ నివేదిక ఉద్దేశం ఏమిటి? గుజరాత్‌కు చెందిన భారత పారిశ్రామిక దిగ్గజం, గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ మార్కెట్‌లో తన వేర్లకు లేని విలువను ఆపాదించి కృత్రిమంగా ధరలు పెంచింది. ఇంకా నిధుల మళ్లింపు, విదేశాల నుంచి ధనప్రవాహం వంటి తీవ్ర ఆరోపణలే ఉన్నాయి. ఈ అంశం మీదే ప్రతిపక్షాలు పార్లమెంట్‌ను వారాల తరబడి స్తంభింపచేశాయి. ఆఖరికి సుప్రీం కోర్టు ప్రమేయంతో మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం సాప్రే నాయకత్వంలో ఒక దర్యాప్తు బృందాన్ని నియమించింది. ఈ కమిటీ ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని తేల్చింది.

మణిపూర్ తాజా సంక్షోభం, గడచిన మే నెలలో జరిగిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడం నిస్సందేహంగా ఆందోళన కలిగిస్తాయి. కానీ ఆ సమస్య, ఆ మహిళల మీద సానుభూతి కంటే మోదీని బోనులో నిలపాలన్న ప్రతిపక్షాల ధ్యేయమే ఎక్కువగా కనిపిస్తున్నది. చర్చకు పట్టుపట్టడం, ప్రభుత్వం ఒప్పుకుంటే కుంటిసాకులు చెప్పడం కనిపిస్తున్నది. పార్లమెంట్‌లో నానా యాగీ చేస్తూ విలువైన సమయాన్ని వృధా చేస్తున్న విపక్షాలు మరోసారి 'విజయవంతమైన ఓటమి' కోసం ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టాయి. మణిపూర్ సంఘటనలపై మోదీ ప్రకటన చేయాలన్న విపక్షాల డిమాండ్‌ను ప్రభుత్వం తిరస్కరించిన నేపథ్యంలో ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఐ.ఎన్.డి.ఐ.ఎ) అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది.

లోక్‌సభలో 332 మంది సభ్యుల మద్దతున్న ఎన్‌డీఏకు దీనివల్ల వచ్చే ప్రమాదం ఏమీలేదు. కాకపోతే మణిపూర్ సంఘటనపై చర్చకు సమ్మతించినా, ప్రధాని నరేంద్రమోదీ ఈ అల్లర్లపై తక్షణం ప్రకటన చేయాలని కోరుతూ పార్లమెంట్‌ను స్తంభింపజేసిన విపక్షాలు.. అవిశ్వాస తీర్మానం ద్వారా సాధించేదేమిటో తెలియదు. కాకపోతే పార్లమెంట్‌లో మణిపూర్‌పై అన్ని పక్షాలూ చర్చిస్తాయి. ఇక ప్రధానికి మణిపూర్ సంఘటనలను

వివరించడంతో పాటు, పశ్చిమ బెంగాల్‌లో మహిళలను వివస్త్రలను చేసిన సంఘటనలు, రాజస్తాన్‌లో ఎస్సీ మహిళలపై అత్యాచార సంఘటనలన్నింటిపై మాట్లాడే అవకాశం లభిస్తుంది. మణిపూర్ మహిళలపై దురాగతాన్నీ, ఈ రాష్ట్రాలలో మహిళలపై జరిగిన దురాగతాన్ని ఒకే విధంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు చెప్పినా, చర్చలో అవి రాకుండా ఉండవు. ఈ విధంగా గతంలో తప్పుల్నే మళ్లీ చేస్తున్న విపక్షాలు ఇప్పుడు మోదీ చేతికి అస్త్రాన్నిచ్చాయి. విపక్షాలు తెలివిగా రాజకీయ క్రీడను నడుపుతున్నామని భావించినా, బీజేపీ, నరేంద్రమోదీ వారికి చెక్ పెట్టేస్తున్నారు.

ఇంక అవి రాజకీయ పాఠాలు నేర్చుకునే దెప్పుడు? దేశంలో ప్రస్తుతం ఎనిమిది జాతీయ పార్టీలు, 24 ప్రాంతీయ పార్టీలు, 2700 చిన్నా చితకా పార్టీలు ఉన్నాయి. పార్లమెంట్‌లో 15 పార్టీలకు ఒక్కొక్క సభ్యుడు మాత్రమే ఉండగా పది పార్టీలకు ఐదు కంటే తక్కువ మంది ఎంపీలు ఉన్నారు. వీటితో దృఢమైన, నిర్మాణాత్మక ప్రతిపక్షం ఏర్పాటు నేతిబీరలో నెయ్యి చందమే. ఈ నేపథ్యంలో మనదేశానికి ఈ పార్టీలు గుదిబండ కాక మరేమిటి?

తమ తప్పులపై మౌనం

పశ్చిమ బెంగాల్, రాజస్తాన్, బిహార్ వంటి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో నేరాల రేటు విపరీతంగా ఉన్న అంశాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్, మరో మంత్రి స్మృతి ఇరానీలు పట్టి చూపుతూ చేస్తున్న ఆరోపణలకు విపక్షాల నుంచి సమాధానం లేదు. గత నాలుగేళ్ల కాలంలో రాజస్తాన్‌లో మహిళలపై జరిగిన 33వేల లైంగిక దాడులకు సంబంధించిన కేసులు నమోదైన అంశాన్ని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలో ఇద్దరు గిరిజన మహిళలను దారుణంగా కొట్టి వివస్త్రలను చేసిన సంఘటనలను ఆయన పట్టిచూపుతున్నారు.అయినా ఈ ఘటనలను మణిపూర్ ఘటనతో కలిపి చూడడానికి సుప్రీంకోర్టు నిరాకరించడం విచారకరం. బిహార్‌లోని బెగుసరాయ్‌లో ఒక మైనర్ బాలిక, మరో పురుషుడు అభ్యంతరకర పరిస్థితుల్లో ఉన్నప్పుడు వారిపై దారుణంగా దాడిచేసిన సంఘటనకు సంబంధించి పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న విషయాన్ని మంత్రి బయటపెట్టారు. విపక్షాలు ఇటువంటి వాటిపై నోరు మెదపవు. రాజస్తాన్‌లో పెరుగుతున్న నేరాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆ రాష్ట్ర మంత్రిని తక్షణమే పదవి నుంచి తొలగించిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌ది!

మణిపూర్‌పై ఏకాభిప్రాయం శూన్యం

గురివింద సామెతగా ఉన్న విపక్షాల్లో మణిపూర్ సమస్యపై ఏ పంథా అనుసరించాలనే దానిపై ఏకాభిప్రాయం లేదు. టీఎంసీ, ఆర్జేడీ, ఆప్‌లు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతుండగా, సీనియర్ మాజీ కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ఏకంగా ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం విచిత్రం. ఇదిలా ఉంటే, విపక్షాల పాలనలో ఉన్న పది రాష్ట్రాల ముఖ్యమంత్రులను మణిపూర్‌లో పరిస్థితిని అంచనా వేసేందుకు పంపాలని ముందుగా భావించినా, రాజకీయ విభేదాల భయంతో జులై 29, 30 తేదీల్లో ఎంపీలను పంపాలని నిర్ణయించాయి. ఇందులో సుస్మితాదేవ్ (టీఎంసీ), వందనా చవాన్ (ఎన్‌సీపీ), మోహువామజీ (జేఎంఎం), ఎన్.కె. ప్రేమ్‌చంద్రన్ (ఆర్ఎస్‌పీ), ఎ.ఎ. రహీమ్ (సీపీఐఎం) ఉన్నారు. అయితే రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు హిబి ఈడెన్, డీన్ కురియకోసె, తృణమూల్ కాంగ్రెస్‌కు

విపక్షాల క్షుద్ర రాజనీతి

ఊసరవెల్లి రంగులు మార్చినట్టు, పేరు మార్చినంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం పొరపాటు. ఈ తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, ప్రజాసంక్షేమం, దిక్సూచిగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనతా జనార్దనుడు తన అంతర్యం విప్పబోతున్నాడన్న మాట అక్షరసత్యం. ఇటీవల 26 ప్రతిపక్షాలు (ఐ.ఎన్.డి.ఐ.ఎ) అని కొత్త అవతారం ఎత్తడం దేశవాసులు గమనించకపోలేదు. దేశ ప్రగతి రథ చక్రాలకు అడుగడుగునా అడ్డు పడుతూ మొత్తం దేశాన్నే 'కబ్జా' చేసుకోవడం క్షమించరాని ద్రోహం.

కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే అధికరణం 370ని రద్దు చేసి తద్వారా కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసింది ప్రభుత్వం. స్త్రీలకు సమాన హక్కు ప్రతిపత్తి సంతరించడానికి 'కామన్ కోడ్' తెచ్చేందుకు యత్నిస్తోంది. తాడిత, పీడిత, జనాభా సంక్షేమం కోసం పలు పథకాలను చేపట్టింది. సామాజిక, ఆర్థిక, సంస్కరణలు బహుళ ప్రయోజనం సాధించిన తీరు, తెన్ను గమనిస్తున్న విదేశాలూ భారత్‌ను ఒక 'విశ్వగురువు'గా ఆరాధిస్తున్నాయి. ప్రతిపక్షాలు మాత్రం అదే పనిగా దుమ్మెత్తి పోస్తున్నాయి. భవిష్యత్తులో తమ అస్థిత్వానికి చోటుండదు అన్న భయంతో ఎంతటి నీచానికైనా దిగజారుతున్నాయి. పీకల దాకా అవినీతిలో కూరుకుపోయిన ప్రతిపక్షాలు నీతులు వల్లించడం, దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదేనని సగటు భారతీయుడికి అర్థం అయింది. ప్రధానమంత్రిని లక్ష్యంగా పెట్టుకుని 'మోదీ హఠావ్' అంటూ ఎంతకాలం హఠయోగం చేసినా, రోగం ముదురుతుంది తప్ప లాభం ఒరగదు.

అన్నం ఉడికిందా లేదా అని తెలుసుకోవడానికి ఒక మెతుకును పట్టి చూస్తే చాలు. దేశభక్తులు ఎవరో, దేశద్రోహులు ఎవరో దేశానికి బాగా తెలుసు. ఎర్రకోటపైన మువ్వన్నెల జెండా రెపరెపలాడక ముందే, పదవుల కోసం కాంగ్రెసు నేతలు మాతృదేశాన్ని విభజించడానికి సహకరించిన తీరు, జాతికి తలవంపులు తెచ్చిన తెన్ను మరుగున పడలేదు. బ్రిటిషు ప్రభువులు రగిల్చిన మత చిచ్చు రావణకాష్ఠంలా రగులుతూనే ఉన్నది. 'నన్ను రెండుగా నరికి, నా దేశాన్ని రెండు ముక్కలుగా చేయండి' – అన్న బాపూజీ ఆక్రందన ఇప్పటికీ చెవులలో రింగుమంటున్నది. ఏడు దశాబ్దాలు, కేవలం పదవీ వ్యామోహంతో నెహ్రూ – గాంధీ వారసత్వం దేశాన్ని అధోగతి పాలుచేసింది. 'ఇందిరా – ఇండియా' అన్న నినాదం నేడు విపక్షాల విషవృక్షం నీడలో విడివిడిగా పొడి పొడిగా మారిపోయింది. 'మెజారిటీ'.. 'మైనారిటీ' ముందు గజగజలాడడం ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనిపించదు ఒక్క భారత్‌లో తప్ప. పక్కనే బల్లెంలా తయారైన పాకిస్తాన్‌లో మైనారిటీ హిందూ జనాభా తుడుచుకుపోయి, ధార్మిక, సాంస్కృతిక, చిహ్నాలయిన దేవాలయాలు, చారిత్రక కట్టడాలు నేలకూలాయి.

ప్రస్తుతం న్యాయస్థానం పరిశీలనలో ఉన్న 'జ్ఞాన్‌వాపి' ఉదాహరణ ఒకటి చాలు దేశం ఎటుపోతున్నదో తెలుసుకోవడానికి. కాశికాపురి చారిత్రకంగా, పౌరాణికంగా, ఆధ్యాత్మికంగా పేరెన్నికగన్న పుణ్యక్షేత్రం. సనాతన హిందూ ధర్మానికి సజీవ సంకేతం. 'కాశీ' అన్న పదానికి ప్రకాశవంతం అయిన ప్రదేశం అన్న అర్థం ఉన్నది. ఆ దేశమేలిన రాజులు, చరిత్ర సృష్టించారు. ఆచార్యులు విద్యాపీఠం నెలకొలిపారు. కాశీ అన్నపూర్ణాదేవిని నిరసించి వ్యాసుడు బహిష్కరణకు గురి అయ్యాడు. పవిత్రమైన గంగాజలంలో మునిగితే పాపాలు తొలిగిపోతాయని, ఆ పుణ్యభూమిలో మరణిస్తే పునర్జన్మ ఉండదని జన

చెందిన డెరెక్ ఓబ్రియాన్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం, వామపక్షాల ప్రతినిధులు, ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వినయ్ విశ్వం తదితరులు కూడా ఇంతకు ముందే మణిపూర్‌ను సందర్శించారు.

మంచిపై కూడా విమర్శలేనా?

విపక్షం కేవలం ప్రభుత్వాన్ని నిందించడానికే ఉందా? ప్రస్తుత భారతదేశంలో అయితే విపక్షాలు ఇందుకే ఉన్నాయి. ప్రభుత్వం చేసిన మంచి పనుల మీద, అవి ఇచ్చిన మంచి ఫలితాల గురించి గతంలో విపక్షాలు సంయమనం పాటించేవి. హుందాగా వ్యాఖ్యానించేవి. ఇప్పుడు అంతటి ఔదార్యం లేదు. బీజేపీ ప్రభుత్వం ప్రారంభించిన జన్‌ధన్ ఖాతా యోజన చాలా మంచి పథకం. దీన్ని ప్రశంసించడం ఇష్టం లేకపోతే విపక్షాలు మౌనంగా ఉంటే సరిపోయేది. ఇవన్నీ 'జీరో అకౌంట్లు' అంటూ ఎన్‌డీఏ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించాయి. నిజానికి జన్‌ధన్ ఖాతాలన్నీ జీరో బ్యాలెన్స్ కలిగినవే. నోట్ల రద్దు కూడా ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న గొప్ప చర్య. దీనివల్ల అధిక మొత్తంలో నల్లధనం బ్యాంకులకు చేరింది. తర్వాతి దశలో బ్యాంకులు డిజిటల్ కరెన్సీలోకి అడుగుపెట్టడానికి ఇది మార్గం సుగమం చేసింది. దీనివల్ల నల్లధనాన్ని చాలావరకు అరికట్టడానికి వెసులుబాటు కలిగింది. నల్లధనాన్ని పూర్తిగా తొలగించడం సాధ్యమయ్యే పనికాదు. కానీ నియంత్రించవచ్చు. నోట్లరద్దు దీన్ని సాధ్యంచేసింది. కలుగుల్లో ఎలుకల్లా బయటపడిన ఎన్నో నకిలీ కంపెనీలు రద్దయ్యాయి. వీటిపై చాలా కేసులు రిజిస్టరయ్యాయి కూడా. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు మంచి చేకూర్చిన ఈ చర్యకు విపక్షాలు మద్దతివ్వక పోయినా కనీసం మౌనంగా ఉన్నా సరిపోయేది. కానీ ఈ చర్యలకు వక్రభాష్యాలు చెప్పాయి. ఆఖరికి కరోనా సహాయక చర్యలలో మోదీ ప్రభుత్వాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసించినా మన ప్రతిపక్షాల దృష్టిలో కరోనా కాలంలో మోదీ చేతులు ముడుచుకుని కూర్చున్నారనే. ప్రతి అంశం మీద కొంపలు ముంచేస్తున్నదన్న రీతిలో గగ్గోలు పెడుతూ ప్రజల్లో వ్యతిరేకత తెచ్చేందుకు యథాశక్తి కృషి చేసినా ఫలితం దక్కలేదు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం ఓటర్లతో పోలిస్తే నేటి ప్రజల్లో రాజకీయ చైతన్యం, ఔచిత్యాన్ని గ్రహించే సామర్థ్యం చాలా ఎక్కువన్న సంగతిని అవి విస్మరించడం వల్ల ఈ విషయంలో వాటి వ్యూహం బూమరాంగ్ అయింది.

సర్జికల్ స్ట్రైక్స్ విషయంలో కూడా విపక్షాల వ్యవహారశైలిలో మార్పులేదు. యురి సంఘటన తర్వాత భారత సైన్యం పీఓకేలోకి ప్రవేశించి ఉగ్రవాదుల శిక్షణశిబిరాలను ధ్వంసం చేసింది. సైన్యమే ఈ విషయాన్ని వివరించింది. ఈ



విశ్వాసం.

అలాంటి ప్రసిద్ధమైన క్షేత్రం, తీర్థం.. కాంగ్రెసు ప్రభుత్వపు వైఖరితో ఏ గతికి దిగజారిందో తలచుకుంటే నెత్తురు ఉడికిపోతుంది. ఓటుబ్యాంకు రాజకీయం కారణంగా జ్ఞానవాపి దరిదాపులకు వెళ్లలేని పరిస్థితిని కల్పించింది. గుడి చుట్టూ సైన్యాన్ని కాపలా పెట్టించింది. విశ్వేశ్వరుడి దర్శన భాగ్యం కోసం దేశ విదేశాల నుంచి వస్తున్న ఆస్థిక వర్గానికి అందని ద్రాక్షపండుగా తయారయింది. కాశీకి పోతే కాటికి పోయినట్లేనన్న సామెతను అక్షరాలా అమలు చేసింది కాంగ్రెసు ప్రభుత్వం. గతంలో కాశీ మజిలీలలో కథా కాలక్షేపం చేస్తూ భక్తులు కష్టనష్టాలకు ఓర్చి కాశీయాత్రను జీవితంలో ఒక్కసారైనా పూర్తి చేసేవారు. రవాణా సౌకర్యాలు, ప్రయాణమార్గాలు, ఎన్ని వచ్చినా మొన్నటి దాకా కనీసం రైలులో శీఘ్ర గమనానికి అవకాశం లేకపోయింది.

భారతదేశానికి తలమానికమైన అయోధ్య, కాశీ, మధుర పుణ్యక్షేత్రాలు తురుష్కుల దాడికి గురి అయ్యాయి. వాటి పునఃవైభవం ఉట్టి పడేలా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో బీజేపీ ముందడుగు వేసింది. రామజన్మ భూమిలో బాబరు కట్టించిన మసీదును కూలగొట్టినందుకు ఆనాటి ప్రధాన మంత్రి పీవీకి రాజకీయ వనవాసం తప్పలేదు. రాజ్యాంగబద్ధంగా హిందువులు రామమందిరం కట్టుకోవడానికి దశాబ్దాల కాలం పట్టింది. మోదీ ఆధ్వర్యంలో కాశీపురి మళ్లీ వెలుగులోకి రావడం ప్రతిపక్షాలకు కన్నెర్రగా ఉన్నది. వారణాసి నియోజకవర్గం నుంచి ఆయన అత్యధిక మెజారిటీతో ఎన్నిక కావడం వారికి మరింత బాధాకరంగా పరిణమించింది. మోదీని ఎలాగైనా ఓడించాలన్న పట్టుదల తప్ప దేశం పట్ల, సార్వభౌమత్వం పట్ల, వికాసం పట్ల ఏ మాత్రం దృష్టి సారించలేకపోతున్నాయి విపక్షాలు. కాంగ్రెసు నిజస్వరూపం ఏమిటో ప్రజలకు బాగా అర్థమయింది.

ఆత్మవిమర్శకు బదులుగా ఆత్మవంచనకు 'ఒకనాటి' జాతీయ పార్టీ పాలువడడం శోచనీయం. నాయకత్వం కొరవడి కాంగ్రెసు నావ నడిసంద్రంలో భంగపడకుండా, అంతర్గత సంస్కరణలకు, కార్యకర్తలలో ఆత్మవిశ్వాసం పెంచుకోవలసిన సమయం ఆసన్నం అయింది.

ఆర్థిక నేరాలలో, అవినీతి చట్టం కింద నలిగిపోతున్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెసుతో జతకట్టడం అంటే దొంగలు దొంగలు దేశాన్ని పంచుకోవడమేనన్న అభిప్రాయం రాను రాను బలం పుంజుకుంటున్నది. నిష్కల్మష రాజకీయానికి, ఆదర్శ ప్రజాస్వామ్య పరిపాలనకు శ్రీకారం చుట్టిన మోదీని ఎలాగైనా ఓడించాలనుకోవడం వృథా ప్రయాస అన్న సత్యాన్ని విపక్షాలు ఎంత త్వరగా తెలుసుకుంటే అంతమంచిది. కనీసం తమ అస్థిత్వం ప్రమాదానికి గురికాకుండా తల దాచుకునే అవకాశం ఉన్నది. బీజేపీ ప్రభుత్వాన్ని ఎలాగైనా పడగొట్టాలన్న దుష్టసంకల్పంలో ఉన్న విపక్షాలు కర్ణాటకలో గెలిచినంత మాత్రాన 2024లో దేశమంతా తమదే రాజ్యం అనుకోవడం దురాశ. ఎన్ని ఎత్తులు, జిత్తులు చేసినా, సత్యానిదే అంతిమ విజయం. ప్రతిపక్షాలను కూడగట్టుకుని అధికారం చేజిక్కించుకోవడానికి కాంగ్రెసు పన్నిన పన్నాగంలో భాగమే పార్లమెంటులో 'అల్లరు'. మానస సరోవరంలో విహరిస్తున్న రాజకీయ రాజహంసలు పాలు, నీరు వేరు చేసే సహజ గుణానికి భిన్నంగా ప్రవర్తిస్తే పరాభవం తప్పదు. ★

విషయంలో సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలను ప్రశంసించకపోగా అసలీ సర్జికల్ స్ట్రైక్స్ వెనుక నిజానిజాలను ప్రశ్నించిన విపక్షాల నైజాన్ని ఏమనాలి? అదేవిధంగా భారతీయ వైమానికదళం పుల్వామా దాడులు చేసిన తర్వాత, విదేశాంగ శాఖ కార్యదర్శి విలేకరులకు దీనిని వివరించారు. ఇక్కడ కూడా విపక్షాలు మన వైమానికదళం చేసిన సాహసకృత్యాన్ని ప్రశంసించడం మాట అట్లా ఉంచి తక్కువ చేసి చూపడానికి యథాశక్తి ప్రయత్నించాయి. ఆఖరికి భారత్.. 'మిషన్ శక్తి' కింద నాలుగు దేశాలతో కూడిన స్పేస్ క్లబ్‌లో చేరితే, ఇక్కడ కూడా విపక్షాలది 'శకుని' పాత్రే.

బాధ్యత మరిచి..

జాతీయ భద్రతను ఎట్టిపరిస్థితుల్లో రాజకీయం చేయరాదన్న సత్యాన్ని విపక్షాలు గుర్తించాలి. 2020-21లో వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ పంజాబ్, హర్యానాలకు చెందిన రైతులు మాత్రమే ఆందోళనకు దిగారు. దేశంలో ఎక్కడా వ్యతిరేకత లేదు. కానీ విపక్షాలు తమ రాజకీయ లబ్ధి కోసం, పంజాబ్‌లో దళారీ వ్యవస్థకు మద్దతిచ్చాయనే చెప్పాలి. ప్రభుత్వం వెనక్కి తగ్గడం వల్ల నష్ట పోయింది రైతులు మాత్రమే. విపక్షాలు కాదు కదా! జాతిహితం, దేశ భద్రత అనేవి భావోద్వేగ అంశాలు. ఎన్నికల్లో రాజకీయాలు కాదు, ఈ భావోద్వేగాలే కీలక పాత్ర పోషిస్తాయి. ఇస్రో, డీఆర్‌డీఓ వంటి సంస్థల నైపుణ్యాలు, సామర్థ్యాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయంటే ఆ ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానికే ఎందుకు చెందాలన్నది, చాలా మంది వేసే ప్రశ్న. దీనికి సమాధానం చాలా సులభం. దేశంలోని ఏ సంస్థకైనా నైపుణ్యం, సామర్థ్యం ఉంటేనే సరిపోదు. పౌర ప్రభుత్వం తీసుకునే దృఢమైన రాజకీయ నిర్ణయం వాటి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దోహదం చేస్తుంది. అటువంటి నిర్ణయ సామర్థ్యం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఉండితీరాలి.

నాటి సమన్వయం ఇప్పుడేదీ?

1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత.. 1996లో అత్యాధునిక యుద్ధ విమానాలుగా పేరుపడ్డ సుఖోయ్‌ల విషయం నాటి ప్రధాని పీవీ నరసింహారావుకు బాగా తెలుసు. అప్పటికి వీటి కొనుగోలుపై భారత్-రష్యాల మధ్య ఒప్పందం కుదరనప్పటికీ, నాటి రష్యా అధ్యక్షుడు ఎల్సిన్ అభ్యర్థన మేరకు కొంత మొత్తం అడ్వాన్స్‌గా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తర్వాత కుదిరే ఒప్పందంలో ఈ అడ్వాన్స్ మొత్తాన్ని సర్దుబాటు చేసుకోవచ్చని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఏవిధమైన నింద పడకుండా ఉండేందుకు, ముందు జాగ్రత్త చర్యగా పీవీ సూచన మేరకు నాటి రక్షణ శాఖ మంత్రి ములాయంసింగ్ యాదవ్, విపక్ష నేతలైన అటల్ బిహారీ వాజ్‌పేయి, జస్వంత్ సింగ్‌లతో సమావేశమై సంగతి వివరించారు. దేశభద్రతకు సంబంధించిన అంశం కావడంతో వీరు తమ సమ్మతిని తెలియజేయడంతో ప్రభుత్వం ముందు కెళ్లింది. అంటే దేశహితం విషయంలో పీవీ నరసింహారావు, అటల్‌బిహారీ వాజ్‌పేయి, ములాయంసింగ్ యాదవ్, జస్వంత్ సింగ్‌లు ఒకే మాటపై నిలబడ్డారు. మరి దేశభద్రత విషయంలో అంతటి విజ్ఞత చూపే విపక్ష నాయకులు ప్రస్తుతం ఉన్నారా? అన్నది ప్రశ్న. మరో సందర్భంలో జెనీవాలో జరిగిన కీలకమైన ఐక్యరాజ్య సమితి సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించాల్సిందిగా ప్రధాని పీవీ నరసింహారావు కోరినప్పుడు విపక్ష నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అంగీకరించి, సమర్థవంతంగా మనదేశ వాణిని సదస్సులో వినిపించడం నాటి విజయగాథ. ఈ సమావేశంలో కశ్మీర్ సమస్యలను అంతర్జాతీయం చేయాలని చూసిన పాక్ కుయత్నాలు ఫలించలేదు.

ఏదో ఒక సమస్యను పట్టుకొని ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని చూస్తున్న విపక్షాలకు ఇప్పుడు దొరికిన ఆయుధం 'మణిపూర్ అల్లర్లు'. ఇవి ఇప్పటివి కావు మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో కూడా జరిగాయి. ఈ అల్లర్లకు మూడు ప్రధాన కారణాలు. ఒకటి రాష్ట్ర ప్రభుత్వం అక్రమ చొరబాటుదార్లను గుర్తించి వారిని స్వదేశానికి పంపే ఏర్పాట్లు చేయడం. రెండోది మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపడం. మయన్మార్ నుంచి అక్రమంగా వలసవచ్చి మణిపూర్ పర్వత ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని గుర్తించి వెనక్కి తిరిగి పంపే ప్రక్రియను బీరేన్ సింగ్ ప్రభుత్వం మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో తెంగ్‌నౌపాల్, ఛురాచంద్‌పూర్, కామ్‌జోంగ్, చందేల్ జిల్లాలకు చెందిన 41 గ్రామాల్లో 2187 మంది అక్రమ వలసదార్లను ఇప్పటివరకు గుర్తించారు. ఇది మయన్మార్‌లోని డ్రగ్ మాఫియాకు ఎంతమాత్రం ఇష్టంకాదు. మూడోది మణిపూర్‌లో తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలకు, నార్కో-ఎకానమీకి సంబంధం ఉండటం. ఇది మణిపూర్ పరిణామాలను లోతుగా అధ్యయనం చేస్తున్న వారు చెబుతున్న విషయం. ఈ ఏడాది ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో గంజాయి సాగు గతంలో మాదిరి సాధ్యం కావడం



లేదు. మణిపూర్ ప్రభుత్వ లెక్కల ప్రకారం 2013–16 మధ్య కాలంలో 1889 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేయగా, 2022 మార్చి 20 నుంచి 2023 ఏప్రిల్ 20 వరకు 4305.1 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేయడం అక్కడ గంజాయి సాగు ఎంత విస్తృతంగా ఉన్నదో అర్థమవుతుంది. ఇక్కడ జరుగుతున్న డ్రగ్స్ ఉత్పత్తిలో అంతర్జాతీయ ముఠాల ప్రమేయం ఉంది. ఉదాహరణకు మే 8న మణిపూర్‌కు చెందిన ప్రత్యేక పోలీసు విభాగం నార్కొటిక్స్ అండ్ అఫైర్స్ ఆఫ్ బోర్డర్ (ఎన్ఏబీ) వారు ఇంఫాల్‌కు చెందిన ఫుఖ్రి ప్రాంతంలో దాడులు జరిపి 77 బస్తాల గంజాయి విత్తనా లతో పాటు మయన్మార్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటిని స్వాధీనం చేసుకున్న ఇల్లు అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు చెందిన వ్యక్తిది. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో అల్లర్ల సృష్టికి అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఈ మాఫియాకు 'రిజర్వేషన్ల' సమస్య అంది వచ్చింది.

2007లో యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీఓజే) 'ది చైనీస్ కనెక్షన్: క్రాస్–బోర్డర్ డ్రగ్ ట్రాఫికింగ్ బిట్‌వీన్ మయన్మార్ అండ్ చైనా' పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈశాన్య భారత్, మయన్మార్ ప్రాంతంలో రెండేళ్లపాటు అధ్యయనం చేసి దీన్ని విడుదల చేసినట్టు పేర్కొంది. మత్తుమందుల అక్రమ రవాణాను నిరోధించేం దుకు మయన్మార్ ప్రభుత్వానికి యూఎస్ అందిస్తున్న సహాయాన్ని నిలిపివేయడంతో, ఇండో–మయన్మార్ ప్రాంతంలో గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింద న్నది నివేదిక సారాంశం. చైనా, మయన్మార్‌లలో డ్రగ్స్ నిరోధానికి కఠిన చట్టాలున్నప్పటికీ మయన్మార్ సరిహద్దుల్లో పనిచేస్తున్న అత్యంత శక్తిమంతమైన మత్తుమందుల రవాణా ముఠాల్లో అధికశాతం మంది చైనీయులేనని నివేదిక స్పష్టం చేసింది. దీన్ని అమెరికా తనకు అనుకూలంగా తయారు చేసిందని భావించినా, ఇప్పుడు గంజాయి సాగు 'గోల్డెన్ ట్రయాంగిల్' దేశాలకు సరిహద్దుల్లో ఉన్న మణిపూర్ ప్రాంతానికి విస్తరించిందనేది తిరుగులేని సత్యం. 'మర్చంట్స్ ఆఫ్ మ్యాడ్‌నెస్: ది మెథాఫిటమైన్ ఇన్ ది గోల్డెన్ ట్రయాంగిల్' పేరుతో స్వీడిష్ జర్నలిస్ట్ బెర్టిల్ లింట్‌నర్, థాయ్‌లాండ్‌కు చెందిన రచయిత మైఖేల్ బ్లాక్‌లు రాసిన పుస్తకంలో ఆగ్నేయా సియా దేశాల్లో మత్తుమందుల ఉత్పత్తి వెనుక బలీయమైన శక్తులున్నాయని స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో, ప్రస్తుతం మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండ చల్లారకపోవ డానికి ఇటువంటి శక్తులే కారణమని అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేం కాదు. ఈ వాస్తవాలను పరిగణనలోనికి తీసుకో కుండా పార్లమెంట్‌ను స్తంభింప చేయడమే పనిగా పెట్టుకున్న విపక్షాల ధోరణికి ఏ పేరు పెట్టాలి? చర్చకు పట్టుపట్టి ప్రభుత్వం సిద్ధమైతే వెనక్కి తగ్గే వైఖరిని ఏమనాలి? పార్ల మెంటును పనిచేయకుండా ప్రభుత్వాన్ని నిరోధిస్తే ఏదో సాధించవచ్చునని ప్రతిపక్షాలు అనుకోవడమే నీచమైన ఎత్తుగడ. ఇది గతంలోను రుజువైంది. కానీ ఆ విన్యాసాన్నే నమ్ముకుంటున్న విపక్షాలకు ప్రజలు ముమ్మాటికీ బుద్ధి చెబుతారు. ★

మణిపూర్ జ్వాల కాంగ్రెస్ పెట్టినదే!

'మణిపూర్ మండిపోతున్నదంటే అందుకు కారణం వేరే ఎవరో కాదు, కాంగ్రెస్ పార్టీయే' ఈ మాట బీజేపీ, లేదా ఎన్‌డీయే కూటమిలో మరొక పార్టీ అంటే అది పెద్ద వార్త కాదు. కానీ మణిపూర్‌లో పనిచేస్తున్న ప్రాంతీయ పార్టీ, మణిపూర్ పేట్రియాటిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి నావారెమ్ మోహెన్ తాను రాసిన లేఖలో ఈ ఆరోపణ చేశారు. అదీ కాంగ్రెస్ పార్టీ ప్రముఖుడు రాహుల్ గాంధీకి రాసిన బహిరంగ లేఖ కావడం విశేషం.

ఈశాన్య భారత రాష్ట్రం మణిపూర్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న దారుణ సంక్షోభానికి మూలకారణం కాంగ్రెస్ పార్టీయేనని నావారెమ్ ఆ లేఖలో పేర్కొ న్నారు. మయన్మార్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమ వలసలను ప్రోత్సహించి, మెయితీ తెగ పట్ల బ్రిటిష్ వారు అనుసరించిన విధానాన్నే అమలు చేయడం ఈ సంక్షోభానికి దారి తీసిందని నావారెమ్ ఆరోపించారు. ఆ లేఖలో ఆయన ఇంకా అనేక అంశాలను పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జూలై 28న రెండవ పర్యటన కోసం మణిపూర్ చేరారు.

మీ పార్టీ అక్రమ వలసలను ప్రోత్సహించి, వారిని ఓటు బ్యాంకుగా మార్చుకున్న ఫలితంగానే ప్రస్తుత సంక్షోభం తలెత్తింది తప్ప, అది రెండు వర్గాల మధ్య సంఘర్షణ కాదు.

రాహుల్‌జీ! ప్రస్తుత మణిపూర్ సంక్షోభం పట్ల ఆవేదన పడుతున్నందుకు మీకు ధన్యవాదాలు. కానీ అది రెండు వర్గాల మధ్య సంఘర్షణ అని తప్పుగా అభివర్ణించారు. ప్రస్తుత మణిపూర్ హింసాత్మక సంఘర్షణకు కారణం, మయన్మార్, బంగ్లాదేశ్‌ల నుంచి సాగుతున్న అక్రమ వలసలను ప్రోత్సహించి, మెయితీల పట్ల బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిని కొనసాగించడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. వలసదారులను మీ పార్టీకి అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికే ప్రోత్సహించారు.

కుకీ తెగలు నడిపే ఉగ్రవాద శిబిరాల మీద దాడిని ఆపేసే కార్యక్రమానికి రూపకల్పన చేసినది కూడా కాంగ్రెస్ పార్టీయే. కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశంతోనే ఆగస్ట్ 1,2005లో భారత సైన్యం ప్రారంభించిన ఉగ్రవాదుల నిర్మూలన కార్యక్రమం ఆగస్ట్ 22, 2008లో అధికారికంగా నిలిచిపోయింది. ఆప్పుడు కుదిరిన ఆ త్రైపాక్షిక ఒప్పందం ముఖ్య ఫలితం ఏమిటంటే, లోయలో సాగుతున్న ఆందోళనలను ఆపేసి, కుకీ శిబిరాలు పెరగడానికి ఉపయోగపడింది.

అసలు మణిపూర్ సంక్షోభాన్ని నివారించడానికి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు లేదా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజకీయ పరిష్కారం ఏమైనా కనుగొన్నాయా? అని కూడా నావారెమ్ ప్రశ్నించారు.

మణిపూర్ సంక్షోభం ఆరంభమైన 52 రోజులకు గాని బీజేపీ ప్రభుత్వానికి దాని గురించి స్పృహ కలగలేదని జూన్ 24న కాంగ్రెస్ ప్రముఖుడు జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు. మణిపూర్ మండిపోతూ ఉంటే 52 రోజుల తరువాత కేంద్ర హోంమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. నిజానికి ఆ సమావేశానికి ప్రధాని అధ్యక్షత వహించాలని, కానీ ఆయన ఈ అంశం మీద అసలు నోరు విప్పడం లేదని కూడా జైరామ్ రమేశ్ విమర్శించారు.

'రాహుల్ గాంధీ ఈ సమయంలో మణిపూర్ వెళ్లడం గురించి కొందరు నేతలు తమదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాహుల్ వెళ్లడం మంచిదే. కేంద్ర హోంమంత్రి వెళ్లినా ప్రయోజనమేమీ సిద్ధించలేదు. ప్రధాని అయితే ఒక్కమాట కూడా మాట్లాడడం లేదు. కానీ మణిపూర్‌లో పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ఎందుకంటే అందులో చైనా జోక్యం ఉంది' అని ఉద్ధవ్ ఠాక్రే వర్గం నాయకుడు, ఎంపీ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించడం విశేషం. ★

మంటలు రేపిన మ

మణిపూర్‌లో ఇటీవలి జరుగుతున్న అల్లర్లకు లోతైన మూలాలు కలిగి ఉన్నాయి. కానీ హైకోర్టు ఇచ్చిన తీర్పు మాత్రం ప్రస్తుత కారణంగా కనిపిస్తోంది. గిరిజనులు అనుభవిస్తున్న మాదిరిగానే మెయితీలకు కూడా షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) హోదా కల్పించడాన్ని పరిశీలించాలని తీర్పునిస్తూ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే మణిపూర్ భౌసర్గిక స్వరూపాన్ని, ప్రస్తుతం కొనసాగుతున్న కలహాలను అర్థం చేసుకోవడమనేది కీలకమైన అంశమే.

22,327 చదరపు కిలోమీటర్ల భౌగోళిక వైశాల్యం కలిగిన రాష్ట్రం మణిపూర్. 90 శాతానికి పైగా కొండలు, మిగిలినవి లోయలు. ఇది మూడు ప్రధాన జాతులకు నిలయం. మెయితీలు, కుకీలు, పంగల్లు (మణిపురి ముస్లింలు), ఇంకా నాగాలు 29 స్థానిక తెగలు ఉన్నాయి. మెయితీలు ప్రధానంగా లోయలో నివసిస్తున్నారు. వీరు మొత్తం జనాభాలో 53శాతం. కుకీ నాగా/జోమి తెగలు (చిన్-మిజో)తో సహా గిరిజన సమూహాలు దాదాపు 40% కొండలలో నివసిస్తున్నారు. మెయితీలు హిందూమతాన్ని అనుసరిస్తున్నారు. కుకీ, నాగా జనాభాలో 90% పైగా గత కొన్ని దశాబ్దాలుగా క్రైస్తవానికి చెందిన వివిధ వర్గాలకు మారారు. మణిపూర్ రాష్ట్రం మయన్మార్‌తో 398 కి.మీ అంతర్జాతీయ సరిహద్దును కలిగి ఉంది.

మెయితీలకు ఎస్టీ హోదా కల్పిస్తే కొండ ప్రాంతాలలో భూములు కొనుగోలు చేస్తారని భయపడి కుకీల నేతృత్వంలోని గిరిజన సంఘాలు హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేయడంతో వివాదం తలెత్తింది. కొండ ప్రాంతంలోని భూమిని పొందడం, నిరాకరించడం అనే క్లిష్టమైన సమస్య సంఘర్షణకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కుకీ జాతి నేతృత్వంలోని ఆల్-ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్ (ATSUM), మే 4, 2023న ఏడు కొండ జిల్లాల్లో గిరిజన సంఘీభావ యాత్ర నిర్వహించింది. ఈ ప్రదర్శన ఇంఫాల్ లోయకు సరిహద్దుగా ఉన్న చురాచాంద్‌పూర్ జిల్లాలో హింసాత్మకంగా మారింది. కుకీలు, మెయితీలు కలిసి సుమారు 60 వేలమంది పాల్గొన్నారు. ఈ హింస రాష్ట్రంలోని మరో పది జిల్లాలకు వేగంగా వ్యాపించింది.

డ్రగ్స్ అడ్డాగా మణిపూర్

ఈ అల్లర్ల నేపథ్యంలో తరచుగా విస్మరించే కీలకమైన అంశం-ఈశాన్య ప్రాంతం, ముఖ్యంగా మణిపూర్, గత ఐదు నుండి ఏడు దశాబ్దాలలో రవాణా కేంద్రం నుంచి ఉత్పత్తి కేంద్రంగా మారుతూ మాదకద్రవ్యాల వ్యాపారానికి అడ్డాగా ఎలా మారింది అన్నదే?

ఈ ఈశాన్య ప్రాంతం థాయిలాండ్, మయన్మార్, చైనా, లావోస్‌లతో అంతర్జాతీయ సరిహద్దులను కలిగి ఉంది. అఫ్ఘానిస్తాన్ తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద నల్లమందు ఉత్పత్తి చేసే మయన్మార్‌కు సమీపంలో మణిపూర్ ఉండటం మాదకద్రవ్యాల ఉత్పత్తికి, అభివృద్ధికి దోహదపడింది. మాదకద్రవ్యాల ఉత్పత్తితో గోల్డెన్ ట్రయాంగిల్‌గా అపఖ్యాతి పాలైన థాయ్‌లాండ్, మయన్మార్, లావోస్ సరిహద్దులను మణిపూర్ కలిగిఉంది. పెట్రోలియం, ఆయుధాల వ్యాపారం తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యాపారం మత్తుమందులు.

ప్రపంచవ్యాప్తంగా నల్లమందు అక్రమంగా ఉత్పత్తి చేసే పరిమిత దేశాల్లోనే అఫ్ఘానిస్తాన్‌లో ఎక్కువ భాగం కొనసాగుతోంది. 2022లో అఫ్ఘానిస్తాన్ 6,200 టన్నులు ఉత్పత్తి చేసింది. ఇది అంచనా వేసిన ప్రపంచ ఉత్పత్తిలో (7,800 టన్నులు) 80 శాతానికి సమానం. 2019-20కి సంబంధించి అందుబాటులో ఉన్న తాజా వివరాల ప్రకారం మయన్మార్ (795 టన్నులు), మెక్సికో (504 టన్నులు) నల్లమందు ఉత్పత్తి చేశాయి.

మణిపూర్‌లో ఈ డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవడానికి, ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ 2018లో 'నిషా థాడోక్లాసి', 'వార్ ఆన్ డ్రగ్స్' ప్రచారాలను ప్రారంభించారు. నల్లమందు మొక్కలను నిర్మూలించడానికి, నాశనం చేయడానికి ప్రతి జిల్లాలో కనీసం 100 మంది పోలీసులతో కూడిన ప్రత్యేక బృందాన్ని కేటాయించారు.

అందుబాటులో ఉన్న గణాంకాలు ఈశాన్య ప్రాంతంలో మాదకద్రవ్యాల సమస్య తీవ్రతను చెబుతున్నాయి. అక్టోబర్ 8, 2022న అస్సాంలో జరిగిన 'డ్రగ్ ట్రాఫికింగ్ అండ్ నేషనల్ సెక్యూరిటీ' సదస్సులో ప్రభుత్వం డ్రగ్స్ ఉత్పత్తి, వ్యాపారంపై భయంకరమైన గణాంకాలను వెల్లడించింది.

2006-2013 మధ్యకాలంలో 1.52 లక్షల కేజీల మాదకద్రవ్యాలను అధికారులు జప్తు చేశారు. ఇది రెట్టింపై 2014-2022 మధ్యకాలంలో 3.30 లక్షల కిలోగ్రాములకు చేరింది. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ కూడా గణనీయంగా పెరిగింది. 2006-2013లో రూ.768 కోట్ల నుండి 2014-2022 రూ.20 వేల కోట్లకు చేరింది.

2018 నుండి అనేక చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల తయారీ యూనిట్లను గుర్తించడం, నిర్వీర్యం చేయడంతో పాటు, మాదకద్రవ్యాల స్వాధీనం గణనీయంగా పెరిగింది. డ్రగ్స్‌పై యుద్ధంలో భాగంగా దాదాపు 3,716 ఎకరాల్లో అక్రమ గసగసాల (నల్లమందుకు ముడిసరుకు) తోటలు, 5.51 ఎకరాల్లో గంజాయిని అధికారులు ధ్వంసం చేశారు. 2019లో నార్కోటిక్స్ అండ్ అఫైర్స్ ఆఫ్ బోర్డర్ (NAB) పోలీసు బృందంతో కలిసి తౌబల్ జిల్లాలోని లిలాంగ్ వద్ద అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 100 కోట్లు విలువ చేసే బ్రౌన్ షుగర్ ఫ్యాక్టరీని ధ్వంసం చేశారు. జూన్ 2019 నుంచి అక్టోబర్ 2020 వరకు ఎనిమిది బ్రౌన్ షుగర్ ల్యాబ్‌లను మణిపూర్ పోలీసులు ధ్వంసం చేశారు. ఈ ఎనిమిది ల్యాబ్‌లతో, ఆరు ల్యాబ్‌లు తౌబాల్ జిల్లాలో ఉన్నాయి.

మణిపూర్‌లోని మారుమూల కొండ ప్రాంతాలలో ముఖ్యంగా ఉఖ్రుల్, సేనాపతి, కాంగ్‌పోక్పి,

కె. సురేందర్

కమ్‌జోంగ్, చురచన్‌పూర్, తెంగ్నౌపాల్ వంటి జిల్లాల్లో గసగసాల సాగు అధికం కావడం వల్ల డ్రగ్ మాఫియా విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈ ప్రాంతాలు కూడా కుకి గిరిజన ఆధిపత్య ప్రాంతాలు. మాదకద్రవ్యాల నిర్వహణ, వాణిజ్యాన్ని నియంత్రించడంలో నిధులు సమకూర్చడంలో కొన్ని రహస్య సాయుధ బలగాలు (armed underground groups) పాల్గొంటున్నాయని తెలుస్తోంది.

అలాగే మణిపూర్‌లో గసగసాల సాగుదారులను ప్రేరేపిస్తున్నారని కుకీ నేషనల్ ఆర్మీ (KNA), జోమీ రివల్యూషనరీ ఆర్మీ (ZRA) తిరుగుబాటుదారులను నిషేధించినట్టుగా నివేదికలు చెబుతున్నాయి.

ఈ ప్రాంతాల్లో డ్రగ్స్ మాఫియా భారీగా పెట్టుబడులు పెట్టింది. 2020-2021 మధ్య 1,420 ఎకరాల గసగసాల తోటలను నాశనం చేయగలిగాయి. అదే సంవత్సరంలో ఉఖ్రుల్ జిల్లాలోని ఒక గ్రామంలో పెరిగిన గసగసాల మొక్కలను స్వచ్ఛందంగా నాశనం చేసినందుకు గాను ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఆ గ్రామానికి రూ.10 లక్షలు అందజేశారు.

పొగాకు ఉత్పత్తులు, గంజాయి (గంజాయి), ఆల్కహాల్, నల్లమందు, స్పాస్మో ప్రాక్సివోన్ (SP), మెథాంఫేటమిన్ (WY), కోడైన్ దగ్గు సిరప్, సూడోపెడ్రిన్‌తో సహా సులభంగా అందుబాటులో ఉండే మాదకద్రవ్యాల ముప్పును మణిపూర్ ఎదుర్కొంటోంది.

చర్చి ఘటనలో కూడా తప్పుదారి పట్టించే కథనాన్ని ప్రచారం చేస్తున్నారు. కొన్ని క్రైస్తవ వార్తా సంస్థలు, చర్చి వివాదంలో తమను తాము బాధితులుగా చిత్రీకరించుకుంటున్నాయి. దాదాపు 500 చర్చిలను అల్లరిమూకలు ధ్వంసం చేశాయని బీబీసీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో సువార్తికులు విరాళాలు సేకరిస్తున్నారు. స్థానిక చర్చిలలో సంఘీభావ ప్రార్థనలలో పాల్గొనమని వారి అనుచరులను ప్రోత్సహిస్తున్నారు. వారి పరిసరాల్లో ఊరేగింపులు చేస్తున్నారు. క్రైస్తవులకు సహాయ చర్యల పేరుతో కొంతమంది సువార్తికులు మణిపూర్ చేరుకున్నారు.

మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు ఏ వ్యక్తి లేదా రాజకీయ పార్టీకి ముడిపడి లేదు. ఇది కేవలం ఒక సమూహం చేస్తున్న రాద్ధాంతం. అల్లర్లు సృష్టిస్తున్న కుకీ మూకల చేతుల్లో ఆధునిక ఆయుధాలు, యంత్రాలు, చట్టవిరుద్ధమైన బంకర్లను ఉండటమే కాకుండా మెయితీలను నాశనం చేస్తామంటూ నినాదాలు చేయడం వంటి ఘటనలు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. దేశ ప్రజలు దీన్ని గమనిస్తున్నారు. స్థానిక మహిళలు దోషులను రక్షించడంతో పాటు, ఉద్రిక్తతలను నియంత్రించే పనిలో ఉన్న ఆర్మీ బెటాలియన్‌లను అడ్డుకోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది.

మణిపూర్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి

యాక్ట్ ఈస్ట్ విధానం కింద గత ఎనిమిదేళ్లలో 2014 నుండి 2022 వరకు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (DoNER), ఎన్ఇసి పథకాల కింద రూ.15,867 కోట్ల విలువైన 1,350 ప్రాజెక్టులను ఎన్డీయే ప్రభుత్వం మంజూరు చేసింది. ఇటీవల మణిపూర్ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను కలుపుతూ ప్రపంచంలోనే ఎత్తైన పైర్ రైల్వే వంతెనను నిర్మించడం ద్వారా రైల్వేలతో అనుసంధానం జరిగింది. జిరిభామ్ నుండి ఇంఫాల్ వరకు ప్రతిపాదిత రైలు మార్గం రాష్ట్ర రాజధానికి రైల్వే అనుసంధానాన్ని తీసుకువస్తుంది. రైలు మార్గాన్ని ఇండో-మయన్మార్ సరిహద్దులోని మోరే వరకు విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ పరిణామాలతో మణిపూర్ త్వరలో మిగతా భారతదేశంతో బలమైన అభివృద్ధిని చవిచూస్తుంది. ఫలితంగా మౌలిక సదుపాయాలు, పర్యాటకం, విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది.

ఈ పరిణామాల మధ్య మెయితీలకు ఎస్టీ హోదా కల్పించాలన్న హైకోర్టు ఆదేశంతో మణిపూర్ అభివృద్ధి, శ్రేయస్సుకు విఘాతం కలిగించే శక్తులు, రాష్ట్రాన్ని శాశ్వతంగా పేదరికంలోకి ఉంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అణగదొక్కడానికి దేశంలోని మిగిలిన విద్రోహశక్తులతో చేరి దేశ ప్రతిష్టను దిగజార్చడానికి కుట్రలు చేస్తున్నారు. ★



ఏ దేశమైన వలసల పేరుతో, శరణార్థుల పేరుతో వచ్చే వారి పట్ల పటిష్టమైన చట్టాలు చేయడానికే చూస్తుంది. వర్తమాన ప్రపంచంలో వలసలు, కాందిశీకులుగా రావడం వెనుక కొన్ని హేతుబద్ధమైన కారణాలు, కొన్ని కుట్రపూరిత ప్రయత్నాలు కూడా కనిపిస్తున్నాయి. అక్రమంగా ప్రవేశిస్తున్న విదేశీయుల సమస్య కూడా సామాజిక అశాంతికి దారి తీస్తున్న పరిస్థితులు చాలా దేశాలలో ఒక వాస్తవం. ప్రధానంగా జనాభా సమతౌల్యంలో వస్తున్న మార్పులు, ఫలితంగా ఆశ్రయం ఇచ్చిన దేశాల తిప్పలు ఇప్పుడు ప్రపంచంలో పలు దేశాలు గమనించక తప్పడం లేదు. ఫ్రాన్స్‌లో జరిగింది ఇదే. ఇదే యూరప్ అంతటా పునరావృతం అవుతుందన్న అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. కానీ ఫ్రాన్స్ పరిణామాలకు ముందే ఇంగ్లండ్ దేశంలో ఆశ్రయం పొందడానికి వస్తున్న వారికి సంబంధించి చట్టాలను పటిష్టం చేసుకునే ప్రయత్నంలో ఉంది. ఆ ప్రయత్నంలో చాలా అడుగులు వేసింది కూడా.

శరణార్థుల పేరుతో దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారిని కట్టడి చేసేందుకు ఇంగ్లండ్ ప్రయత్నం చేస్తున్నది. అందుకోసం ఒక చట్టం దాదాపు సిద్ధమైంది. భారత సంతతికి చెందిన ప్రధాని రుషీ సౌనక్ హయాంలో ఈ పరిణామం జరుగుతున్నది. ఈ ప్రయత్నం ఇంకా బిల్లు రూపంలోనే ఉన్నా, రాజు సంతకం చేయవలసి ఉన్నా, అప్పుడే ఇలాంటి చట్టం సరికాదంటూ వత్తిడులు ఆరంభమైనాయి. వీటిని ప్రధాని ఖాతరు చేయడం లేదు. శరణార్థుల అక్రమ రాక మీద చట్టం తీసుకురావడం సరికాదని సాక్షాత్తు ఐక్య రాజ్యసమితి ఇంగ్లండ్‌ను దుయ్యబడుతోంది. ఎవరు నమ్మినా నమ్మక పోయినా ఇది నిజం. ఏ అనుమతులు లేకున్నా దేశంలోకి వస్తున్న వారి రాకను 'అక్రమం' అని చెప్పడానికి ఆ అంతర్జాతీయ వేదిక వ్యతిరేకం. ఐక్య రాజ్యసమితి కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ ఇంగ్లండ్ ప్రయత్నాల మీద మాటల యుద్ధమే ప్రారంభించారు. ఈ బిల్లు ప్రకారం అక్రమ వలసదారులను 'మూడో దేశానికి' పంపుతారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రమాదకర మార్గాల ద్వారా ప్రాణాలరచేత పెట్టుకుని బ్రిటన్‌లో ప్రవేశించిన వారి కోసమే ఈ బిల్లును ఆమోదింప చేయాలని ప్రస్తుత ప్రభుత్వం మొన్న మార్చి నుంచి గట్టి ప్రయత్నమే చేస్తున్నది.

జనవరి 2023లో ప్రధాని రుషి సౌనక్ తన పాలనకు ఐదు ప్రాథమ్యాలను ప్రకటించారు. అందులో ఒకటి ఇంగ్లండ్‌లోకి సాగుతున్న శరణార్థుల అక్రమ రాక లేదా వలసలకు వ్యతిరేకంగా చట్టాన్ని తీసుకురావడం. ఫ్రాన్స్ నుంచి ఇంగ్లీష్ చానల్ మీదుగా, ఏ మాత్రం సురక్షితం కాని మార్గాల ద్వారా ఈ వలసలు సాగుతున్నాయి. రుషి చెప్పిన ప్రకారమే సంవత్సరం మార్చి 7న ఇంగ్లండ్ పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ (దిగువ) సభలో ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు చట్టమైతే ఇంగ్లండ్‌లోకి అక్రమంగా ప్రవేశించిన శరణార్థులకు ఇకపై ఆశ్రయం మంజూరు చేయరు. మార్చి 7, 2023 తరువాత వచ్చిన వారిని దేశంలో ఉండనివ్వరు. ఈ చట్టం తరువాత దేశంలోకి ఎవరు అనుమతి లేకుండా ప్రవేశించినా పోలీసులు నిర్బంధంలోకి తీసుకుంటారనీ, వెనక్కి పంపుతారనీ ప్రధాని రుషి 'ది సన్' పత్రికకు రాసిన వ్యాసంలో పేర్కొన్నారు కూడా. తాము పీడనకు, హింసకు, అణచివేతకు గురి అవుతున్నామని చెప్పి, అనుమతులు లేకుండా నేరుగా ఆయా దేశాల నుంచి ఇంగ్లండ్‌లో ప్రవేశించడానికి ఇక వీలు ఉండదు. అలా అని శరణార్థులకు అన్ని తలుపులు మూసివేయలేదు. తమ పరిస్థితులను వివరిస్తూ వారు దరఖాస్తు చేసుకోవాలి. ఆ దరఖాస్తులను హోం మంత్రి పరిశీలన తరువాతే ఆమోదిస్తారు. మొత్తానికి ఈ బిల్లును జూలై 18న ఎగువసభ (హౌస్ ఆఫ్ లార్డ్స్) కూడా ఆమోదించింది. ఇక రాజు ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. ఎగువసభ నుంచి బిల్లుకు చాలా సవరణలు వచ్చాయి. నిజానికి ఈ బిల్లును అటక ఎక్కించే ప్రయత్నమే అదంతా. చివరకు ఆ సవరణలను నూచించిన వారే ఉపసంహరించుకున్నారు. లేదా ఉభయ సభలలో వీగిపోయాయి.

'పడవలను ఆపండి' అంటూ పిలుపునిచ్చిన ప్రధాని, ఇంగ్లండ్‌కు రావాలని భావిస్తున్న శరణార్థుల వెల్లువ, ఆశ్రయం కోరుతూ వస్తున్న దరఖాస్తుల సంఖ్య ప్రభుత్వానికి ఆందోళన కలిస్తున్నాయని చెప్పారు. ఈ వ్యవహారం ప్రభుత్వ ఖజానా మీద పెను ప్రభావం చూపుతున్నదని వెల్లడించారు. మొన్న మార్చిలో బ్రిటిష్ పార్లమెంట్‌లో ఈ బిల్లును హోం మంత్రి సుయెల్లా బ్రవెర్మెన్ ప్రవేశపెట్టారు. దేశంలోకి అనుమతి లేకుండా ప్రవేశించిన శరణార్థులంతా 'మూడో దేశానికి' అంటే వారి స్వదేశం కాకుండా, లేదా ఆశ్రయం కోరుతున్న ఇంగ్లండ్‌లో కాకుండా మరొక దేశానికి వెళ్లవలసి ఉంటుందనీ, బహుశా రువాండాకు వెళ్లవలసి ఉంటుందనీ మంత్రి తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆ దేశంతో ఇంగ్లండ్‌కు ఒప్పందం కుదిరిందని తెలియచేశారు. పంపించే పని వచ్చే సంవత్సరం నుంచి మొదలు కాబోతోంది. నిజానికి ఇలాంటి శరణార్థులను వదిలించుకోవాలన్న దృఢ సంకల్పమే ఇంగ్లండ్ తాజా నిర్ణయంలో కనిపిస్తున్నది. అక్రమంగా ప్రవేశించిన శరణార్థులంతా ఇక జీవితాంతం ఇంగ్లండ్‌లో నివసించలేరనీ, అలాగే వారి పౌరసత్వం మీద జీవితకాల నిషేధం విధిస్తామని మంత్రి వివరించారు.

ఈ నిర్ణయం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమనీ, శరణార్థుల సమస్య మీద 1951లో ప్రపంచ దేశాలు కుదుర్చుకున్న ఒప్పందానికి కూడా వ్యతిరేకమేననీ ఐక్య రాజ్యసమితి హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ వాదిస్తున్నారు. 1951 నాటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదిస్తూ సంతకం చేసిన దేశాలలో బ్రిటన్ ఒకటని గుర్తు చేశారు. ఇంతకీ ఇప్పుడు ఆ ఒప్పందాన్ని ఇంగ్లండ్ ఉల్లంఘిస్తే జరిగేదేమిటి? ఏమీ లేదు. ఆ ఆరోపణతో ఇంగ్లండ్ మీద ఎలాంటి ఆంక్షలు విధించే అవకాశం కూడా లేదు. ఇంగ్లండ్ తాను సంతకం చేసిన అంతర్జాతీయ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న నిందను మాత్రమే ఎదుర్కొంటుంది.

అక్రమంగానే అయినా కొన్ని కొన్ని పరిస్థితులను బట్టి మాత్రమే శరణార్థులు కొన్ని దేశాలలోకి ప్రవేశిస్తారని రెఫ్యూజీస్ హైకమిషనర్ వాదన. ప్రాణ రక్షణ కోసం సొంత ఊరు ఆఖరికి సొంత దేశం కూడా వదిలి వచ్చే వారికి అన్ని రకాల విధివిధానాలను పాటించే అవకాశం, ప్రమాణపత్రాలను సేకరించుకునే వెసులుబాటు ఉండదని ఆయన చెబుతున్నారు. అయితే ఒక్క 2022లోనే ఇలా ఇంగ్లండ్‌లోకి ప్రవేశించిన వారి సంఖ్య 45,000

బ్రిటన్‌లోని డంజనెస్ నౌకాశ్రయం వద్ద ఆ దేశ సరిహద్దు రక్షణ దళాలకు పట్టుబడిన శరణార్థుల పడవ. సెప్టెంబర్ 13, 202 1న ఇది వచ్చింది.

అక్రమ వలసలకు ఇంగ్లండ్ అడ్డుకట్ట

అని అంచనా. వీరంతా చిన్న చిన్న పడవలలో ఇంగ్లండ్ నేల మీద అడుగుపెట్టినవారే. వారు ఆర్థిక సమస్యల కారణంగా ఆశ్రయం కోసం వచ్చినవారే కానీ, రాజకీయ ఆశ్రయంకోరిన వారు కాదనీ, కానీ ఈ రెండురకాల శరణార్థులను ఇంగ్లండ్ ఒకే గాట కట్టడం సరికాదని చెబుతున్నారు. ఇరుగు పొరుగు దేశాల నుంచి వచ్చే శరణార్థులను అడ్డుకోవడానికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన 'గోడ నిర్మించండి!' పిలుపు వంటిదే ఇంగ్లండ్ నిర్ణయం కూడానని ఐక్య రాజ్యసమితి విమర్శిస్తున్నది.

ఇంగ్లండ్ ప్రధాని, ఆయన విధానాన్ని సమర్థిస్తున్నవారి వాదనలు, అందులోని వాస్తవాలను పట్టించుకోకుండా ఐక్యరాజ్యసమితి వాదనలు ఉన్నాయన్న ఆరోపణ ఉన్నది. ఇంగ్లండ్ ప్రయత్నంలో వలసలకు వ్యతిరేకత, విదేశీయుల పట్ల ద్వేషం కనిపిస్తున్నదని, ఇప్పుడు ఇదే ధోరణి కొన్ని ప్రజాస్వామిక వ్యవస్థలలో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటున్నదన్న అభిప్రాయం కూడా ఉంది. శరణార్థులుగా వచ్చి, తరువాత స్థానికుల పట్ల, వారి సంస్కృతి మీద ఆధిపత్య ధోరణిని ప్రదర్శించే గుణం కొన్ని దేశాల నుంచి వలసవచ్చిన వారు ప్రదర్శిస్తున్న ఫలితమిది. నిజానికి దేశం నుంచి రోహింగ్యా ముస్లింలను మైన్మార్‌కు తిరిగి పంపించాలని భారత్ యోచించినప్పుడు, పౌరసత్వ సవరణ చట్టంలో ముస్లింల పట్ల వివక్ష చూపుతున్నట్టు ఆరోపణలు వచ్చినప్పుడు పాశ్చాత్య దేశాలన్నీ 1951 నాటి ఒప్పందాన్నే ఉదహరించాయి. అంటే, ఇప్పుడు ఇంగ్లండ్ మనోభావాలను పట్టించుకోవడానికి సిద్ధంగా లేనట్టే రోహింగ్యాలను పంపివేయాలన్న నిర్ణయం, పౌరసత్వ సవరణ చట్టం అసలు ఉద్దేశం, అందులోని వాస్తవికత వంటి అంశాలలో భారత్ అభిప్రాయాలను, అంతరంగాన్ని పట్టించుకోవడానికి కూడా పాశ్చాత్య దేశాలు సిద్ధపడలేదు.

చిన్న చిన్న పడవల మీద ప్రాణాలరచేత పట్టుకుని వచ్చినట్టు చెబుతున్న శరణార్థుల సంఖ్య అర లక్షగా తెలుస్తున్నప్పటికీ, 2022లో యునైటెడ్ కింగ్‌డమ్‌కు నికరంగా వచ్చినవారు 6,06,000 అని బీబీసీ వెల్లడించింది. ఇది బ్రిటిష్ గణాంకాల కార్యాలయం అందించిన సమాచారమే. వీరంతా ప్రపంచ దేశాలలోని 20 జాతులకు చెందినవారు. ఇందులో బయటి దేశాల నుంచి ప్రభుత్వం ఇచ్చిన వీసాతో చదువు, ఉద్యోగం కోసం, కుటుంబ తరఫున యూరోపియన్ యూనియన్‌కు వచ్చినవారు కూడా ఉన్నారు. అలాగే యుద్ధ పీడిత ఉక్రెయిన్‌తో పాటు హాంకాంగ్ దేశీయులూ ఉన్నారు. వీరు మాత్రం ఒక ప్రత్యేక పథకం మేరకు ఇంగ్లండ్ వచ్చారు. ఈ లెక్కను పరిశీలిద్దాం. ఒక సంవత్సరం ఆవాసం కోసం వచ్చినవారు సహా మొత్తం ఇంగ్లండ్ వచ్చిన వారి సంఖ్య 1,16,3000. వీరిలో 5,57,000 మందిని తిప్పి పంపేశారు. మిగిలిన వారు 60,6000. ఈ సంఖ్య ఒక రికార్డు. 2021లో వలస వచ్చిన వారి సంఖ్య 1,18,000. అందుకే 2022 అక్టోబర్‌లో దేశ హోంమంత్రి బ్రవెర్మన్ లక్షలలో ఉన్న ఈ వలసదారుల సంఖ్యను వేలకు లేదా వందలకు తగ్గించడమే తన అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు.కరోనా తరువాతి పరిణామాలు సహా, రెండు మూడు దశాబ్దాల కాలం నాటి వలసలను పరిశీలిస్తే ఆమె ప్రకటన వెనుక ఉన్న వాస్తవికత అర్థమవుతుంది. 21వ శతాబ్దం ఇంగ్లండ్ ఎప్పుడూ చూడనన్ని వలసలను చూసింది. మార్చి 2011 నుంచి తొమ్మిదేళ్ల సగటు వలసలను చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ కాలంలో ఏటా 3,36,000 మంది ఇంగ్లండ్‌కు చేరుకున్నారు. 2020 గణాంకాల ప్రకారం విదేశాలలో పుట్టి ఇంగ్లండ్‌లో నివాసం ఉంటున్న వారి సంఖ్య 92 లక్షలు. అంటే ఆ దేశ జనాభాలో 14 శాతం. పౌరసత్వం లేకుండా ఉన్నవారు 60 లక్షలు. అంటే 9 శాతం. 1980 నాటి లెక్కలతో పోలిస్తే ఈ బాపతు జనాభా మూడు రెట్లు పెరిగింది. ఇంతకీ 2022లో ఇంగ్లండ్‌కి చిన్న చిన్న పడవలలో వచ్చిన వారు అల్బేనియా, అఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్, సిరియా, ఎరిత్రియా, సూడాన్ దేశాలు వారే.

శరణార్థుల పట్ల సానుభూతి తప్పు కాదు. అవసరమే. కానీ దేశ జనాభాలో అసమతౌల్యం, ఖజానా మీద పెను భారం పడుతున్నా, అంతర్జాతీయ ఒప్పందాలు, చట్టాల మేరకు ప్రతి శరణార్థిని దేశంలోకి రానివ్వాలని చెప్పడంలో హేతుబద్ధత కనిపించదు. మీ బాధలు ఎలా ఉన్నా వారందరినీ దేశంలోకి అనుమతించాల్సిందేనని ఐక్య రాజ్యసమితి చెబుతుంది. కానీ అసలు సంక్షోభాలను పెంచి పోషిస్తూ దశాబ్దాల పాటు మత ఘర్షణలతో, జాతుల వైరంతో కొట్టుకుంటూ సాధారణ ప్రజలను చెల్లాచెదురు చేస్తున్న దేశాలకు ఆ ధోరణి నుంచి బయటపడమని ఐక్యరాజ్యసమితి ఎప్పుడూ ఎక్కడా గట్టిగా చెప్పిన దాఖలాలు కనిపించవు. కశ్మీర్ సమస్యనే చూద్దాం. ఏడున్నర దశాబ్దాల పాటు ఐక్య రాజ్యసమితి ఏమీ చేయలేదు. కశ్మీరీ పండితులను రాత్రికి రాత్రి లోయ నుంచి తరిమేసినా పట్టించుకోలేదు.

దేశంలో మైనారిటీల హక్కులు కాపాడాలని మాత్రం భారత ప్రభుత్వానికి క్రమం తప్పకుండా సుద్దులు చెబుతూ ఉంటుంది. శరణార్థులు కూడా చిన్న చిన్న పడవలలో సముద్రాల మీద, నదుల మీద ప్రయాణించి నీడ కోసం వారు బయటి దేశాలకు వెళతారు. అలా బయలుదేరిన వారంతా ప్రాణాలతో మిగలడం లేదన్నదీ వాస్తవమే. ఈ అమానవీయ వాతావరణానికీ, ఆ మరణాలకూ ఆశ్రయం ఇవ్వని దేశాన్ని బాధ్యుని చేయడం ఎంతవరకు సబబు? వీరు ఇంతటి ప్రమాదకర మార్గాలలో ప్రయాణించక తప్పని పరిస్థితి కల్పించిన వారి వారి స్వదేశాలను కూడా తప్పుపట్టాలి. శరణార్థులదీ తమదీ ఒకే విశ్వాసం అయినా ఆ దేశాలు అనుమతించక పోవడం, వీరు కూడా ఆ దేశాలకి వెళ్లకుండా, వేరే విశ్వాసాలు ఉన్న దేశాలకే బారులు తీరడం కూడా ఆలోచించదగినదే.

– జాగృతి డెస్క్

జవాబు లేకే

వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో తీవ్ర వైఫల్యం చెందింది. ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. ధరలను అదుపు చేయలేదు. అభివృద్ధి జరగలేదు. సమస్యలను పరిష్కరించలేదు. పన్నుల భారాలు మోపింది. శాంతిభద్రతలు క్షీణించాయి. ఆయా అంశాలను విపక్షాలు ప్రశ్నించడాన్ని, విమర్శలను భరించలేకపోతోంది. వారిపై వ్యక్తిగత దాడులకు దిగుతూ చౌకబారుగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న అప్పులు, ఆర్థిక అవకతవకలు, అన్యాయాల గురించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేస్తున్న విమర్శలను తట్టుకోలేని మంత్రులు, వైసీపీ నాయకులు ఆమెను కుటుంబపరంగా, వ్యక్తిగతంగా విమర్శించారు.

ఇటీవల ప్రొద్దుటూరు, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖల్లో పర్యటించిన పురందేశ్వరి ప్రభుత్వ వైఫల్యాలను నిశితంగా వివరించారు. రూ. లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పులు చేయడంలో నిబంధనలు తుంగలో తొక్కారని, ఎఫ్ఆర్బీఎం పరిమితికి తూట్లు పొడిచారని, భవిష్యత్‌లో మద్యంపై వచ్చే ఆదాయాన్ని అడ్డం పెట్టుకుని కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందారని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అమలు చేయలేకపోతున్నారని, కేంద్రం నిధులను కొల్లగొడుతున్నారని, కనీసం పంచాయతీలకు నిధులు చేరకుండా దారి మళ్లిస్తున్నారని పురందేశ్వరి ఆధారాలు చూపుతూ ఎండగట్టారు. దీనిపై మంత్రులు రోజా, విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, బొత్స సత్యనారాయణ, ఎంపీ విజయసాయిరెడ్డి... పురందేశ్వరిపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. అధికారంలో ఉన్నది వైసీపీ. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సింది, అభివృద్ధి చేయాల్సింది, శాంతిభద్రతలు అదుపులో ఉంచాల్సింది, పేదరికం తగ్గించాల్సింది, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సింది, కేంద్రం నుంచి నిధులు తీసుకురావాల్సింది, వాటిని సక్రమంగా ఖర్చు పెట్టాల్సింది వైసీపీ ప్రభుత్వమే. కాని అదేదో పురందేశ్వరి బాధ్యత అయినట్లు, రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉన్నట్లు వైసీపీ ఎదురు ప్రశ్నవేస్తోంది. ఈ ధోరణిని బట్టి ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిలో ఉందనే అనుమానం కలుగక మానదు. తాము ఈ ప్రశ్నలపై 24 గంటల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామని తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటించినా నిర్ణీత సమయంలో ఆ పని చేయలేకపోయారు. పాలనా వైఫల్యాలపై సమాధానం చెప్పలేకపోవడం అంటే తమకు పాలన చేతకావడం లేదని, ప్రజలను ఇబ్బందులు పెడుతూ తప్పు చేశామని ఒప్పుకున్నట్లే. ఈ నేపథ్యంలో బీజేపీ తీవ్రంగా స్పందించి, నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలను సంధించింది. ఎక్కడైనా, ఎప్పుడైనా ఈ అంశాలను ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నామని, వీటికి సమాధానం చెప్పాలని సవాల్ విసిరింది.

1). మద్య నిషేధం హామీ ఏమైందని బీజేపీ ప్రశ్నిస్తోంది. మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతూ, పేదల రక్తం దోచేస్తున్నారని, మహిళలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించింది. మద్యాన్ని అయిదేళ్లలో దశలవారీగా నిషేధిస్తామన్న వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ హామీని మరచిపోవడం అటుంచి భవిష్యత్‌లో రాబోయే ఆదాయాన్ని తనఖాగా పెట్టి ఇప్పటివరకు రూ.38 వేల కోట్లు అప్పులు తెచ్చింది. నాసిరకం మద్యం రెట్టింపు ధరలకు అమ్ముతూ పేదల ఆరోగ్యాన్ని హరిస్తూ, మహిళల పుస్తెలు తెంచుతోందని బీజేపీ ఆరోపిస్తోంది.

2). రాష్ట్రంలో ఛిద్రమైన రహదారులను ఎందుకు పునర్నిర్మించడం లేదని బీజేపీ ప్రశ్నించింది. న్యూ డెవలెప్‌మెంట్ బ్యాంకు రుణ సహాయంతో రెండుదశలలో చేపట్టిన రహదారుల నిర్మాణం, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు వెళ్లే రహదారులు, మండల కేంద్రాల మధ్య అనుసంధాన రహదారుల రెండు వరుసలుగా విస్తరణ, మధ్యలో వంతెనల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. 2021లో చేపట్టిన మొదటి దశ పనులు 20శాతం కూడా పూర్తికాలేదు. రెండో దశ కింద ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో 1267.56 కి.మీ. రహదారుల విస్తరణ, వంతెనల నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనలు ఇంకా కార్యరూపం దాల్చలేదు. రెండు దశల్లోనూ ప్రభుత్వం తన వాటాను సమకూర్చక పోవడం వల్లే ఈ పనులు జరగడం లేదన్నది వాస్తవమని విపక్షాలు కూడా చెబుతున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాల్లో అయితే రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

3) తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ఎందుకు వెనుకబడిందన్నది బీజేపీ ప్రశ్న. వ్యవసాయం, ఆక్వా, ఉద్యానరంగం ఉత్పత్తుల ఎగుమతులు జరుగుతున్నాయని, అయినా తలసరి ఆదాయం పెరగలేదని, అప్పులు మాత్రం పెరిగాయని పేర్కొంది. ఆయా రంగాలకు ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. గిట్టుబాటు ధరలకు ధాన్యాన్ని సేకరించడం లేదు. రైతుల నుంచి సేకరించిన బియ్యానికి సకాలంలో డబ్బు చెల్లించకపోవడంతో వడ్డీలు భరించాల్సివస్తోంది. వడ్డీల భారంతో రైతులు తక్కువ ధరకే మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. రాయితీపై యంత్రపరికరాలు ఇవ్వడం లేదు.

4). జలజీవన్ మిషన్‌ను రాష్ట్రంలో ఎందుకు వినియోగించుకోలేదు? ఈ పథకానికి అయ్యే ఖర్చులో కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఎందుకు

వేల్లూరు జయప్రకాష్ నారాయణ

వ్యాసకర్త: ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

వ్యక్తిగత విమర్శలు

ఉపయోగించుకోలేదు? దేశంలో ఈపథకాన్ని ఉపయోగించుకోని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. గ్రామీణంలో ఇంటింటికీ కుళాయి నీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ పథకం పనితీరు రాష్ట్రంలో సరిగా లేదని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఇటీవల రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు. 2021 తర్వాత కేంద్రం ఈ పథకానికి కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు పైసా కూడా ఉపయోగించుకోని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.

5). కేంద్ర ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన 25 లక్షల ఇళ్లను ఎందుకు నిర్మించి ఇవ్వలేకపోయారు? ఇళ్ల స్థలాల్లో వచ్చే కమీషన్ కోసం 30 లక్షల ఇళ్ల స్థలాలను సేకరించారు. ఇళ్లు నిర్మిస్తే కమీషన్ రాదు కాబట్టి ఆ పని చేయలేదా అని బీజేపీ ప్రశ్నించింది. పేదల ఇళ్ల స్థలాలకోసం సేకరించిన భూముల కొనుగోలు వ్యవహారం అవినీతిమయంగా మారింది. తక్కువ విలువైన భూములకు మూడు నుంచి నాలుగురెట్ల ధరలకు ప్రభుత్వంతో కొనుగోలు చేయించి భూయజమానులతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నాయకులు పంచుకున్నట్లు తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారాన్ని ప్రశ్నించినందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేశారని ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోమువీర్రాజు పలుమార్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి నేటివరకు కేటాయించిన 25 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ఉద్దేశ పూర్వకంగా పూర్తిచేయలేదు. గత ప్రభుత్వం చేపట్టి వివిధదశల్లో ఉన్న 3లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. 2020-21, 2022-23లలో 1,80,715 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో పూర్తయినవి 167 మాత్రమే. 2020-21లో 1,816 ఇళ్లు మంజూరు కాగా ఒక్క ఇంటి నిర్మాణాన్నీ పూర్తి చేయలేదు. 2021-22లో గృహాలు మంజూరు చేయలేదు. 2022-2023లో 1,78,899 ఇళ్లు మంజూరు కాగా, 2,167 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారు. మొత్తంగా రాష్ట్రానికి మంజూరు చేసిన ఇళ్లలో 1.19 శాతం నిర్మాణాలే పూర్తైయ్యాయి.

6). బాలల అక్రమ రవాణా విషయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉంది. కొవిడ్ ముందుతో పోలిస్తే ఈ అక్రమ రవాణాలు చాలా ఎక్కువయ్యాయి. 2016-20 మధ్య రాష్ట్రంలో బాలల అక్రమ రవాణాకు సంబంధించి 50 ఘటనలు చోటు చేసుకోగా, 2021-22లో ఆ సంఖ్య 210కు పెరిగింది. దేశంలో బాలల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న తొలి మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో అత్యధికంగా ఇలాంటి కేసులు నమోదవుతున్నాయి. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేకదినోత్సవాన్ని పురస్కరించుకుని కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ (కేఎసీసీఎఫ్), గేమ్స్ 24 సెవన్ సంస్థలు "భారత్‌లో బాలల అక్రమ రవాణా సమాచార విశ్లేషణ" పేరిట ఓ నివేదిక విడుదలచేశాయి. 21రాష్ట్రాల పరిధిలోని 262 జిల్లాల్లో కేసీసీఎఫ్ , దాని భాగస్వామ్య సంస్థలు కలిసి బాలల అక్రమ రవాణా కేసుల సమాచారాన్ని విశ్లేషించి ఈ నివేదికలో పొందు పరిచాయి. దానిప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ తర్వాత అక్రమ రవాణా బారినపడుతున్న బాలల సంఖ్య సగటున 68 శాతం పెరిగింది.

7). రాష్ట్రంలో పేదలకు అందించే వైద్య సదుపాయాల విషయంలో ఎందుకు విఫలమయ్యారు? పట్టణ, గ్రామీణ వైద్య, ఆరోగ్యకేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు ఎందుకు అందుబాటులో లేవు? మందులు ఎందుకు ఇవ్వడంలేదు? వైద్యులు, వైద్య సిబ్బంది ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదు? బోధనాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చలేదని విద్యార్థులు, నిపుణులు ఆరోపిస్తున్నారు. ప్యానల్‌లో ఉన్న 80 శాతం కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అందడంలేదు. వారికి గల బకాయిలే అందుకు కారణం. అధికారంలోకి వస్తే ఆసుపత్రుల్లో రూ.వెయ్యికి మించి అయ్యే ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సదుపాయం లభించకపోవడంపై సమాధానం చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

వీటితో పాటు 'ఉన్నత విద్యను ఎందుకు నిర్లక్ష్యం చేశారు? వీజీ విద్యార్థులకు ఎందుకు ఉపకార వేతనాలు దూరం చేశారు? డిగ్రీలో తెలుగును రద్దు చేసి, ఆంగ్లభాషకే ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు?' అని బీజేపీ ప్రశ్నించింది. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీని నెరవేర్చడంలేదని, 2.50 లక్షల బాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకపోవడాన్ని బీజేపీ నిరసించింది. ★



లంకారాజ్య వినాశిని వేదవతి

రామాయణంలో సీత పాత్రతో పాటు వేదవతి పాత్ర ఉదాత్తమైనది. ఆమె తర్వాతి జన్మలో సీతగా జన్మించింది. ఆమె గురించి తెలుసుకుందాము.

అత్యంత సౌందర్యవతి అయిన వేదవతిని వివాహం చేసుకోవాలని ఎందరో రాజులు విఫలయత్నం చేశారు. ఆమె మాత్రం శ్రీహరిని తప్ప అన్యులను వివాహం చేసుకోనని భీష్మించుకు కూర్చొంది. తన సంకల్ప సాధనకోసం తపస్సు ప్రారంభించింది.

ఒకనాడు అటుగా వెళుతున్న రావణుడు తపస్సులో ఉన్న వేదవతిని చూసి ఆమె అందానికి ఆశ్చర్యపోయాడు. 'సుందరాంగీ నేను రావణుడను. పదునాలుగు లోకాలను అవలీలగా జయించినవాడను. నేను కళ్లెరజేస్తే సూర్యుడు వేడిమిని తగ్గించుకుని చల్లగా ప్రకాశిస్తాడు. నా ఆజ్ఞ మేరకే చంద్రుడు వెన్నెలను ప్రసరిస్తాడు. ఇంద్రుడయినా సరే నా ముందు తలవంచవలసినదే. దేవతలంతా నా సేవకులే. మూడు లోకాలకీ సర్వాధిపతినైన నేనే నిన్ను ప్రేమిస్తున్నానంటే నీకు గర్వ కారణం కాదా! నీవునూ నన్ను ప్రేమించు. అందాలరాశివి. నీకు ఈ కష్టతరమయిన తపస్సు అవసరమా! నీ యవ్వనం ఇలా వ్యర్థం చేసుకోవడం తగదు. చూస్తూ ఊరుకోవడము నాకునూ తగదు. నా లంకారాజ్యానికి రాణివి కమ్ము" అని పలికాడు.

రావణుని మాటలకు భయపడినది వేదవతి, ధైర్యం చిక్కబట్టుకొని 'దశాననా రావణా! ఒక్క శ్రీహరిని తప్ప ఎప్పటికినీ,ఎవరినీ వివాహము చేసుకోనని లోగడనే శపథం చేసి ఉన్నాను. ఈ తపస్సు ఆ శ్రీహరి కోసమే. ఆయన గనుక నా కోరిక కాదంటే ప్రాణాలయినా పోగొట్టుకుంటాను' అని తన దృఢ నిశ్చయాన్ని వెల్లడించింది.

ఆమె మాటలకు హేళనగా నవ్విన రావణుడు, 'ఓ అమాయకురాలా! ఎవరినీ? విష్ణువునా నీవు ప్రేమించడము!బాగుంది! ఆతడు నా పేరు వింటేనే భయంతో గజగజలాడిపోతాడు.

చూసే కళ్లు... వినే చెవులు!

❋ తాత్వి'కత' ❋

ఒక సాధువు ఒక ఊరి బయట నివసించే వాడు. నదిలో స్నానంచేసి ఒడ్డున ధ్యానం చేసుకునేవాడు. ఒక రోజు ఆయన తన దిన చర్యలో భాగంగా నది వద్దకు వెళ్లగా, అక్కడ ఒక మత్స్యకారుడు ఒక మహిళ ఒడిలో తల పెట్టుకుని నిద్రిస్తున్నాడు. అతని పక్కనే ఖాళీ మద్యం సీసా పడి ఉండటం గమనించిన సాధువుకి కోపం కలిగాయి. ఒక రోజును మంచి పనులతో మంచిగా మొదలు పెట్టాలి. అంతే కానీ..ఈ మనిషి ఇంత పొద్దున్నే పద్ధతి లేకుండా పడి ఉన్నాడు.బహుశా నాస్తికుడు కూడా అయి ఉండవచ్చు అనుకుని, సరే! నాకెందుకులే అనుకుని స్నానధ్యానాదులను చూసుకుంటున్నాడు.

సాధువు కళ్లు మూసుకుని భగవన్నామస్మరణ చేసుకుంటుండగా 'కాపాడండి, కాపాడండి' అని ఎవరో అరవడం వినిపించింది. ఆ అరుపులు అని సాధువు కళ్లు తెరిచి చూడగా, నదిలో మునిగిపోతున్న ఒక మనిషి ఆ ఆర్తనాదాలు చేస్తున్నాడు. సాధువు ఏమి చెయ్యాలో ఆలోచించేలోపే మహిళ ఒడిలో తలపెట్టుకుని నిద్రిస్తున్న మనిషి లేచి, పరుగున వెళ్లి నదిలో మునిగిపోతున్న మనిషిని కాపాడి ఒడ్డుకి తెచ్చాడు. అతని చర్యకు సాధువు సంతోష పడ్డాడు.

అయితే ఆ మనిషి మంచివాడా? చెడ్డవాడా? అని అర్థం కాక అతని వద్దకే వెళ్లి 'నువ్వు ఒకరిని కాపాడి చాలా మంచిపని చేశావు. కానీ ఇందాకా

అటువంటి అల్పుడిని పెళ్లాడుతానంటావేమిటీ? నీకేమయినా మతిపోయిందా?" అన్నాడు.

'మీరు ఎన్ని చెప్పినా, మరొకరు ఎంతటివారైనా సరే... విష్ణువును తప్ప మరొకరిని వివాహమాడను. దయచేసి మీదారిన మీరు వెళ్లండి' అని గద్గద స్వరంతో చెప్పింది వేదవతి.

ఆగ్రహించిన రావణుడు, 'నన్నే నిరాకరిస్తావా?' అంటూ ఆమెను సమీపించి పట్టుకోబోయాడు. అంతే ఆగ్రహంతో వేదవతి, 'అన్యకాంతాభిమానీ! కామాంధ కారంలో నీకు కళ్లు కనబడడం లేదు. ఇష్టం లేని నన్ను కష్టపెట్టి బలత్కారం చేయబోతున్నందుకు నా శాపాగ్నికి గురవుతావు! నేనిదే అగ్నిలో ఆహుతై పోతాను. నీవల్ల నేనిప్పుడు ఈ దేహంతో నాశనమయిపోతున్నాను గనుక నీవూ, నీ వంశమూ, ఒక స్త్రీ కారణంగా సర్వనాశనమై పోదురుగాక!' అని శపించింది. తనలో యోగాగ్నిని సృష్టించుకొని అందులో దగ్ధమై బూదిగా మారిపోయింది. చాలా సంవత్సరాల తర్వాత రావణుడు సీతను అపహరించడం చూసి అగ్ని ఆమెను రక్షించాలనుకున్నాడు. అగ్ని అడ్డు వెళ్లి 'రావణా! శ్రీరాముడు నిజమయిన సీతను నాచెంత దాచి, మాయ సీతను ఆశ్రమంలో ఉంచాడు. నీవు తీసుకొనివెళుతున్నది మాయసీతనే' అన్నాడు. అగ్నిదేవుని మాటలు నమ్మిన రావణుడు 'అయితే వెంటనే అసలు సీతను ఇచ్చి మాయసీతను నీ చెంత అట్టే పెట్టుకో' అనడంతో అగ్ని ఎప్పుడో దగ్ధమైన వేదవతిని రావణునికిచ్చి, అతని నుండి నిజమైన సీతను గ్రహించి తనలో దాచుకున్నాడు.

ఆ తరువాత రామరావణ యుద్ధం, రావణ సంహారము జరిగాయి. శ్రీరామచంద్రుడు సీతను అగ్నిప్రవేశం చేయించాడు. మాయసీతగా ఉన్న వేదవతి అగ్నిలో దూకినది. అగ్నిదేవుడు సీతనూ, వేదవతి..ఇద్దరినీ తీసుకొనివచ్చి జరిగిన విషయం అంతా విశదీకరించి సీతాదేవితో పాటు, శీలవతి అయిన వేదవతిని కూడా ఏలుకోవలసినదిగా రామచంద్రుడిని కోరాడు. 'అగ్నిదేవా! నేను ప్రస్తుత అవతారంలో ఏకపత్నీవ్రతుడను. కలి యుగంలో ఈ వేదవతిని వివాహమాడతాను' అన్నాడు శ్రీరాముడు. ఆ తర్వాత ఆ వేదవతి ఆకాశరాజుకు లభించడం, పద్మావతి అని పేరు పెట్టి ఆమెను అల్లారుముద్దుగా పెంచుకోవడం, ఆమె కోరిక మేరకు శ్రీనివాసునికి ఇచ్చి పరిణయం చేయడం తెలిసిన కథే. వేదవతి కథలో మార్పులు ఉండవచ్చు కానీ ఆమే సీత అనడంలో ఆవంత అయినా విభేదం ఉండదు ఎవరికీ. ★

నువ్వున్న పరిస్థితిలో నిన్ను చూసిన నాకు నీమీద చెడు అభిప్రాయం కలిగింది' అని తన మనసులోమాట బయటపెట్టాడు. అప్పుడు ఆ మనిషి 'స్వామీ! నేను చాలారోజులు ప్రయాణించి పొద్దున్నే మా ఊరు చేరాను. నేనొచ్చే సమయానికి మా అమ్మ నాకోసం భోజనం, నీరు తీసుకొచ్చింది. అమ్మచేతి కమ్మటి భోజనం కడుపునిండా తినేసి, మంచినీళ్లు తాగాను. చల్లటి ఉదయం వేళ హాయైన గాలి..కడుపునిండా తిన్న భోజనం.. నాకున్న అలసటకి నిద్ర వచ్చేసింది. మా అమ్మఒడిలో తలవాల్చి కంటినిండా నిద్ర పోయాను.హాయిగా మంచినిద్ర పోయి లేచాక ఇప్పుడు అలసట కూడా లేదు' అని చెప్పాడు.

"మరి ఆ ఖాళీ మద్యం సీసా సంగతి ఏమిటి?" అనడిగాడు సాధువు.

'ఓ అదా! నాకు మంచినీరు తేవటానికి ఏదీ దొరక్క మా అమ్మ ఆ సీసాలో తెచ్చింది అంతే...'అని ఆ మనిషి నవ్వుతూ చెప్పాడు. అది విన్న సాధువుకి తన తొందరపాటు ఆలోచనకు కొంచెం బాధనిపించి కళ్లు తడి అయ్యాయి.. మనసులోనే అతనికి క్షమాపణ చెప్పుకుని, 'ఇంకెప్పుడూ తొందరపడి ఎవరి గురించీ ఏ అభిప్రాయమూ ఏర్పరచుకోకూడదు'అని ఒక కొత్తపాఠం నేర్చుకున్నాడు.. చూసే కళ్లను, వినే చెవులను కూడా ఒక్కోసారి పూర్తిగా నమ్మకూడదు... ఒక అభిప్రాయానికి వచ్చే ముందు కొంచెం మంచీచెడు ఆలోచిస్తే బావుంటుంది. ★

సకల శుభదాయిని తమలపాకు

పెరట్లో ఉన్న మొక్కలతో మనం పలు రోగాలను ఇట్టే నయం చేసుకోవచ్చు. అలాంటి ఔషధాల్లో తమలపాకులు ఒకటి. వీటిలో కాల్షియం, ఇనుము, విటమిన్ -సి, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఆకలి నుంచి అరుగుదల వరకు, అనారోగ్య సమస్యలకు తమలపాకులు సంజీవనిలా ఉపయోగపడతాయి.

క్షీర సాగర మథనంలో వెలువడిన అనేక అపురూప వస్తువులలో తమలపాకు ఒకటని స్కాందపురాణం చెబుతోంది. శివపార్వతులే హిమాలయాలలో స్వయంగా ఈ మొక్కను నాటారని జానపద కథలు చెబుతున్నాయి. ఈ మొక్క మొదటి భాగంలో కీర్తి, చివరిభాగంలో ఆయువు, మధ్య భాగంలో లక్ష్మీదేవీ నిలిచి ఉంటారని పెద్దలు చెబుతారు.ఆకు పైభాగం లో ఇంద్రుడు, శుక్రుడు, మధ్యభాగంలో సరస్వతీదేవి, ఆకు చివరిలో మహాలక్ష్మీ దేవి ఉంటుంది. జ్యేష్ట దేవి తమలపాకు కాడకీ కొమ్మకీ మధ్యన ఉంటుంది. విష్ణుమూర్తి తమలపాకులో ఉంటాడు. శివుడు, కామదేవుడు తమలపాకు పైభాగం లో ఉంటారు. తమల పాకులోని ఎడమవైపున పార్వతీదేవి,మాంగల్యదేవి ఉంటారు. భూమాత తమలపాకుకి కుడిభాగంలో ఉంటుంది. సుబ్రహ్మణ్యస్వామి ఆకు అంతటా వ్యాపించి ఉంటాడని అని శాస్త్రం చెబుతోంది. ఇంతటి విశిష్టమైనది కనుకనే శుభకార్యాలన్నింటిలోనూ తమలపాకును వాడటం విధిగా పేర్కొన్నారు పెద్దలు.

ఆకలి అనిపించనప్పుడు, నోటికి రుచి లేనప్పుడు రెండు తమలపాకులు నమిలితే గుణం కనిపిస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కడుపు ఉబ్బరంగా ఉంటే, రెండు తమలపాకును చేతితో నలిపి పాలలో కలుపుకుని తాగితే బ్లోటింగ్ సమస్య చిటికలో తగ్గిపోతుందని, వెంటనే ఉపశమనం కలుగుతుందని సూచిస్తున్నారు. తలనొప్పికి కానీ మైగ్రైన్‌కి కానీ ఇవి దివ్య ఔషధంలా పని చేస్తాయి. తరచూ తలనొప్పి సమస్య వేధిస్తుంటే, నుదుటి మీద తమలపాకులతో రాయడం కానీ, ఈ ఆకుల రసంతో కాసేపు మసాజ్ గానిచేయాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ తమలపాకులు తీసుకుంటూ ఉంటే మానసిక ఆరోగ్యం చాలా బాగుంటుదని, స్తబ్దత సమస్య నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు ఆహారం అరుగు దలకు తమలపాకు మేలు చేస్తుంది. జీర్ణప్రక్రియకు సహకరించే యాసిడ్స్ ఉత్పత్తికి తములపాకు సహకరిస్తుంది. చిన్న గాయాలు కానీ వాపు, నొప్పి కలిగితే ఆ ప్రదేశంలో తమలపాకుల రసంతో మసాజ్ చేస్తే ఫలితం ఉంటుంది. తమల పాకులు తినడం వల్ల దగ్గు, జలుబు, కఫం లాంటి సమస్యలు నివారణ మవు తాయి. తమలపాకును కుండీలలో కూడా పెంచుకోవచ్చు. అయితే తీగ అల్లు కోవడానికి ఆసరాగా అవిసెచెట్టు లేదా మరేదైనా ఇతర చెట్లను నాటుకోవాల్సి ఉంటుంది. కుదరని పక్షంలో తీగలతో కూడా అల్లించవచ్చు. అశుచిగా ఉన్న ప్రదేశంలో తమలపాకు మొక్క అంతగా పెరగదని గుర్తు పెట్టుకోవాలి. ★

"నీకు చూడాలని ఉందా?"

"పిలిస్తే వెళ్లాలి కదా".

"రసజ్ఞ ఇప్పుడు ఆక్స్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుతోంది. భువనకి అదో గర్వం. దాని చదువు ఎప్పుడు పూర్తి అవుతుందో, అసలు భువనకి ఆ అదృష్టం ఇస్తుందో లేదో తెలియదు".

"అంటే...."

"రస ఏ బ్రిటన్ కుర్రాడ్నో, ఆస్ట్రేలియన్నో చేసుకోదని గ్యారంటీ ఉందా అమ్మా...? అసలు ఇండియాలోనే పెళ్లి చేసుకోదు. లండన్‌లో ఓ రిసెప్షన్ ఇస్తారు. అప్పుడు పిలిస్తే నిన్ను పంపిస్తాను".

తులసి అప్పుడు వసుంధర ముఖంలోకి చూసింది. ఏదో అనబోతుంటే... అప్పుడే సుడిగాలిలా సరయూ వచ్చింది.

తులసి చెంపలకి తన చెంపను తాకించింది.

"గ్రాండ్ మా... నేనూ రాహుల్ ఇండియా వెళ్తున్నాం".

"ఇప్పుడే అమ్మ చెప్పింది"

"మేం అమరావతి వెళ్తున్నాం. ఇప్పుడు నీకు చిన్ననాటి మెమరీస్ గుర్తు వస్తున్నాయా?"

"వస్తుంటాయి. కనక దుర్గమ్మ గుడి-పక్కన కృష్ణ-గుర్తుకు రాకుండా ఎలా ఉంటాయి?"

" తిరిగి వచ్చేటప్పుడు అక్కడ నుంచి నీకు ఏం తీసుకుని రమ్మంటావు?"

"నువ్వు తిరుమల వెళ్తావు కదా".

"ఆ...."

"ప్రసాదం తీసుకురా సరయూ" అంది

* * *

డోర్ బెల్ మోగింది.

హారిక వచ్చి తలుపు తెరిచి ఆశ్చర్యంగా చూసింది.

ఎదురుగా రిత్విక్ నిలబడి వున్నాడు.

"ఇదేంటి... ఎలాంటి కబురూ లేకుండా వచ్చారు!"

చిన్నగా తలూపాడు.

"సాంతం వచ్చేసారా?"

"లోపలకు రానిస్తావా?"

అన్నాడు.

"మిమ్మల్ని చూసిన సంతోషంలో ఏదేదో మాట్లాడేస్తున్నాను" అంటూ అడ్డం తప్పుకుంది. ఓ పక్కన ఏం జరిగి వుంటుంది? అన్న ఆలోచన పరుగులు తీస్తూనే వుంది.

"కాఫీ ఇస్తావా?"

"అంతకంటేనా?" అంది ఆనందంగా. అప్పటి కప్పుడు తయారుచేసి తీసుకొచ్చింది."ఎన్ని రోజులయింది నీ చేతి కాఫీ తాగి" అన్నాడు. తననే చూస్తుంటే....

"రాజన్ అనే ఆయన ఉన్నారు. ఆయన టీ ఇస్తున్నప్పుడల్లా నువ్వు గుర్తొస్తావు. ఈ టీ హారిక కూడా రుచి చూస్తే బాగుంటుంది కదా అని" అన్నాడు.

హారికకి తన ఎదురుగా ఉన్నది రిత్విక్ అని నమ్మాలనిపించటం లేదు. కొన్ని దశాబ్దాల తర్వాత ఇంటికి వచ్చిన స్నేహితుడిలా వున్నాడు. తన గదికి వెళ్లాడు.

"ఉత్తరాలు వచ్చాయా..." అంటూ మూడు ఉత్తరాలు అందుకున్నాడు.

కళ్లల్లో వెలుగు కనిపిస్తోంది.

రిత్విక్ మాట్లాడితే బాగుండుననిపిస్తోంది.

"ఇల్లు కొత్తగా ఉంది హారికా!"

"పది రోజులు బయటకి వెళ్లి వచ్చినప్పుడు అలానే ఉంటుంది. ఇల్లు పాతదే... హారికా పాతదే..."

"నువ్వు కొత్తగా కనిపిస్తున్నావు. ఇప్పుడు పిల్లల్ని చూడాలనిపిస్తోంది. మనవళ్లను చూడాలనుంది".

"బ్యాగ్ సర్దుకుంటాను. పదండి. ఏది దొరికితే దానిలో వెళ్దాం" అంది హారిక...

"గోవింద్‌గారు నన్ను ఇంటికి వెళ్లమన్నారు".

"మంచిదే కదా... అయినా ఎందుకు రమ్మన్నారు? ఇప్పుడు ఎందుకు వెళ్లమన్నారు?" అంది.

"నిన్ను చూసి రమ్మని".

"బాగానే ఉంది".

"నిజం హారికా... ఇంతకు ముందు బయటకు వెళ్లటం అంటే నాకు ఇష్టం. ఇప్పుడు అలా అనిపించటం లేదు. నిన్ను చూసి చాలా రోజులు అయిపోయినట్లు అనిపించింది. గోవింద్‌గారు అది

పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

12

గమనించినట్లున్నారు. దిగులు పడుతున్నావా అన్నారు. అదేం లేదు అన్నాను. అలాకాదు ఓ సారి ఇంటికి వెళ్లి రెండు రోజులు ఉండిరా. ఈ లోగా నువ్వు చేయవలసిన పనులుంటే పూర్తి చేసుకో. తర్వాత మళ్లీ కుదరకపోవచ్చు అన్నారు".

"రెండు రోజులు ఉంటున్నారన్నమాట".

"అవును. మిత్రుల్ని కూడా కలవాలి. ఆయన వచ్చేటప్పుడు నాకు లక్ష రూపాయలు ఇచ్చారు".

"నిజంగానా!" అంది.

"ఇందులో అబద్ధం చెప్పటానికి ఏముంది? బ్యాంక్ ఎకౌంట్ డిటైల్స్ అడిగారు. నేను చెప్పలేదు. వచ్చే ముందు కవర్ చేతిలో పెట్టారు".

"ఇంతకూ మిమ్మల్ని ఎందుకు పిలిచినట్లు?"

"నాకింకా పూర్తిగా క్లారిటీ రాలేదు హారికా... కొంత అర్థం అయింది. ఇంకా అర్థం కావలసి ఉంది. ముందు నేను విశ్వం గారిని కలవాలి" అని....

"ఆయన సినిమా రచయిత".

"గుర్తొచ్చింది".

"మనం రాత్రికి మాట్లాడుకుందాం. అందులో నువ్వు ఏభై వేలు తీసుకో... నువ్వు పిల్లల దగ్గరకు వెళ్తానన్నావు కదా. అది ప్లాన్ చేసుకో.... ఈసారి ఖాళీ దొరికితే నేను నువ్వు ఎక్కడుంటే అక్కడికి వస్తాను" అన్నాడు.

తలూపింది. అతను స్నానం చేసి బయటకు వెళ్లిపోయాడు.

* * *

విశ్వం ఓ గెస్ట్ హౌస్‌లో కథా చర్చలో వున్నాడు.

అప్పుడు ఆయన అసిస్టెంట్ వచ్చి, "మీ కోసం రిత్విక్ అని ఒకాయన వచ్చారు. పంపించమంటారా" అన్నాడు.

"నేనే వస్తున్నా" అన్నాడు.

అక్కడున్న వారితో "మీరు ఆ సీన్‌ని ఎలా ఆరంభించాలి.... మిడిల్ ఏమిటి... ముగింపు ఏంటి అనేది మాట్లాడుతుండండి" అనగానే వాళ్లు అదోలా చూసారు.

"కథకే కాదు. ప్రతి దృశ్యానికి ఈ మూడు లక్షణాలు ఉండాలి. ప్రారంభిం చటం కష్టం. మిడిల్ ఇంకా కష్టం. ముగింపు తర్వాత దృశ్యానికి కొన సాగింపుగా వుండాలి. చిన్న సీన్ అని అనుకోవద్దు. ఒక్కోసారి అవే సినిమాని, మనందరి ఫేట్‌ని మలుపు తిప్పుతాయి" అని వచ్చాడు.

హాల్లో రిత్విక్ కూర్చునున్నాడు.

ఆయన్ని చూడగానే లేచాడు...

"నిన్ను ఇంతకు ముందు చూసినట్లుంది. నన్ను కలిసావా?"

"దూరం నుండి చూసాను. మీతో ఓసారి మాట్లాడాలనుకున్నా కుదరలేదు. ఇదే మొదటిసారి కలవటం"

"కూర్చో" అన్నాడు విశ్వం.

"ఇప్పుడు గుర్తొచ్చింది. గోవింద్ నీ నవలకు బహుమతి ఇచ్చాడు. ఆ నవల నేను చదివాను. అదే కాదు నీ పేరూ నాకు గుర్తుంది. ఇతర పత్రికల్లో నీ రచనలు చదివాను. ముందు ఈ రిత్విక్ ఎవరు- బెంగాలీ పేరు పెట్టుకున్నాడు అనుకున్నాను. సినిమాలకు వర్క్ చేసావా?"

"అవంత చెప్పుకోదగినవి కాదండి. టీ.వీ.కి చేసాను".

"బాగుంది. ఇప్పుడు అది కూడా తక్కువ కాదు. నీ గురించి గోవింద్ చెప్పాడు. ఇప్పుడు నేను నా కథ రాసుకున్నా... అందులో సినిమా ప్రభావం ఉంటుంది రిత్విక్... నాకు మట్టివాసన కావాలి. నేను రైతు కుటుంబం నుండి వచ్చాను".

"అంతేకాదు. చాలా మైన్యూట్ డిటైయిల్స్ ఉన్నాయి. అవన్నీ బయటకు రావాలంటే నీలాంటి రచయిత నాకు కావాలి. అసలు ఈ జీవితం అంటే ఏమిటి అనే ఆలోచన అందరికీ రావాలి. కనీసం కొంత మందికి. ఇక్కడ నో డ్రామా... అదంతా మా జీవితాల్లో ఉంది. దానికి ఎలాంటి రంగులూ అద్దకుండా ఓ తండ్రి కథ చెబుదాం. ఓ దురదృష్ట వంతుడయిన తండ్రి కథ" అంటున్నప్పుడు ఆయన కళ్లల్లో నీటిపొర కదిలింది.

"నాకు డెత్ గురించి బాగా తెలుసు సర్. చిన్నప్పుడు నా తండ్రిని పోగొట్టుకున్నాను. ఆ పెయిన్, ఆ ఎడబాటు నాకు తెలుసు".

"విషాదం నుండే మహాకవులు పుడతారు రిత్విక్. రామాయణం అలానే పుట్టిందంటారు. ఇప్పుడు మనం ఏడవటం మరిచిపోయాం. నవ్వూ, ఏడుపు కూడా వ్యాపారంలో భాగం అయిపోయాయి. ఇక్కడ నేను చాలా తప్పులు చేసాను. ప్రేక్షకులకి ఏది అందించాలో అది ఇవ్వలేదు. ఈ రోజు సమాజంలో ఇన్ని రకాల దుష్ట పరిణామాలకు మేం కూడా ఓ చెయ్యి వేసాం. అందుకే పాపపరిహారంగా నా పుస్తకం ఉండాలనుకున్నాను. నీ ఎవైలబిలిటీ ఏంటి?"



"నేను మీకు ఎప్పుడయినా అందుబాటులో ఉంటాను".

"ఇక్కడ సమయం దొరకదు. ఎవరో ఒకరు డిస్టర్బ్ చేస్తుంటారు. అందుకని మనం అజ్ఞాతవాసం వెళ్లాలి".

"గోవింద్‌గారు చెప్పారు".

"నేను ముందుగా చెబుతాను. ప్రాథమికంగా మనం మాట్లాడుకున్నాక అప్పుడప్పుడు మనం కలవొచ్చు... మనం లంచ్ కలిసి చేద్దాం".

"లేదు విశ్వంగారూ..! మిమ్మల్ని కలిసి ఓసారి మాట్లాడమన్నారు. మళ్లీ నేను వెళ్లిపోవాలి. ఇంటి దగ్గర పనులున్నాయి".

"ప్రస్తుతం ఏ వర్క్ చేస్తున్నావు?"

"అన్నీ మానుకున్నాను. ఇప్పుడు గోవింద్ గారు ఏది చెబితే అది చెయ్యటం. వారితో కలిసి జర్నీ చేస్తున్నాను".

"బాగుంది" అని షేక్ హాండ్ యిచ్చాడు.

* * *

"అమ్మా... నేను జైపూర్ వెళ్తున్నాను" అంది ఆద్య.

"ఈ విషయం నాకు ఎందుకు చెబుతున్నావు?"

"నీకు ఇంకా నా మీద కోపం పోలేదన్నమాట".

"నేను ఎవర్ని నీమీద కోపం తెచ్చుకోవటానికి!"

"అంత వేదాంతం అవసరం లేదు. ఇంతకు ముందు నాన్నకి చెప్పాను. ఇప్పుడు నీకు చెబుతున్నాను. నీలో నాకు నచ్చని లక్షణం ఇదేనమ్మా... అన్నీ నీ దృష్టి నుండి చూస్తావు. బంధాలు తెంచుకోవటం గొప్ప విషయం కాదు".

"ఆద్యా..." అంది కోపంగా.

"అసలు ఇప్పుడున్న సమాజాన్ని చూస్తున్నప్పుడు ధింకర్స్‌కి జుగుప్స కలుగు తోందమ్మా.. ఈ మనుషులు ఇంత దారుణంగా ఎలా ప్రవర్తిస్తున్నారు

"అవునవును. మీరు చెప్పినదాన్ని బట్టి చూస్తుంటే నా చిన్నతనం గుర్తు వస్తోంది. దేశం సంగతి నాకు తెలియదు. ఇలాంటి పెద్ద కుటుంబాలు అప్పట్లో జిల్లాకి ఒకటో రెండో ఉండేవి. వారి గురించి కథలు కథలుగా చెప్పుకునేవారు. వారి కోటల్లోపల ఏం జరిగేదో మాత్రం తెలిసేది కాదు".

అని. అన్ని బంధాలు తెంచుకుందాం అనే నిర్ణయానికి వస్తున్నారు. అయినా నీకు అంత భయానకమైన అనుభవం ఏముందో చెప్పు.... అర్థం చేసుకుంటాను".

"అవన్నీ నీకు చెప్పాల్సిన అవసరం లేదు".

"మంచిది. అందుకే నాన్నకి చెప్పాను... ఇప్పుడు అడుగుతున్నాను. జైపూర్ నుండి నన్ను ఇంటికి రమ్మంటావా? వద్దా?"

అప్పుడు అఖిల షాక్‌ని కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేసింది.

"ప్రతి విజయం వెనకా, ప్రతి అనుభూతి వెనకా ఓ లెసన్ ఉంటుంది. నీ శత్రువుగా ఈ ఇంట్లో నేను ఉండలేను. నేను వచ్చేలోగా మన మధ్య ఎలాంటి బంధం ఉందో నువ్వు ఆలోచించుకో... తెగేదాకా లాగటం నీకు ఎందుకు అలవాటయిందో పరిశీలించుకో... నావంతు కూడా అయితే, ఇంక నాన్న మాత్రం మిగులుతాడు. అప్పుడు నువ్వు ఏకాంతంగా బతకాలనుకుంటావో, తోడు కావాలో తేల్చుకో" అని వెళ్లిపోయింది.

* * *

రిత్విక్ మళ్లీ విజయవాడ బయలుదేరుతున్నాడు. అప్పటికి హారిక కార్యక్రమం కూడా నిర్ణయం అయిపోయింది. ముందు తను బెంగళూరు వెళ్తోంది. రేపు ప్రయాణం.

"ఇంక మీకు ఉత్తరాల గురించి చెప్పేవారు ఉండరు" అంది హారిక.

"అది నా తాపత్రయం. ఇప్పుడన్నీ ఫోన్ల మీద జరుగుతున్నాయి. ఉత్తరాలు రాస్తున్నవారు తక్కువ. అయినా ఇలాంటివి కూడా నేను తగ్గించుకోవాలి. ఇప్పుడు నా ముందు అనుభవాల్తో నిండిపోయిన గొప్ప వ్యక్తులు ఉన్నారు. ఇప్పటి దాకా నా పరిచయాలు, స్నేహితులు, అనుభవాలు మధ్య తరగతికి చెందినవి. ఇప్పుడు నేను ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టాను. ఇలాంటి అనుభవం నాలాంటి రచయితలకు అరుదుగా దొరుకుతుంది హారికా..."

"అవునవును. మీరు చెప్పినదాన్ని బట్టి చూస్తుంటే నా చిన్నతనం గుర్తు వస్తోంది. దేశం సంగతి నాకు తెలియదు. ఇలాంటి పెద్ద కుటుంబాలు అప్పట్లో జిల్లాకి ఒకటో రెండో ఉండేవి. వారి గురించి కథలు కథలుగా చెప్పుకునేవారు. వారి కోటల్లోపల ఏం జరిగేదో మాత్రం తెలిసేది కాదు".

"కోటలంటావా?"

"ఇందులో మాజీ జమీందార్లు కూడా ఉన్నారు. రోజులు, రాజ్యాలు, యుద్ధాల గురించి మనం వినటం, చదువుకోవటం తప్ప చూడలేదు. ఇప్పుడు మిగిలింది కూడా ఆనాటి కోటలే కదా!"

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఇప్పుడు చాలామంది కొత్త రాజులు వచ్చారు. కొత్త వైభవాలు వచ్చాయి" అన్నాడు రిత్విక్.

అప్పుడు హారిక రిత్విక్‌ని చూసింది. ఇంతకు ముందు బట్టల గురించి ఏ మాత్రం పట్టించుకునే వాడు కాదు. పిల్లలు అప్పుడప్పుడు తీసుకు వచ్చేవారు. నిన్న నాలుగు డ్రెస్‌లు తనే తెచ్చుకున్నాడు.

వాటి ధర చూసేసరికి ఆశ్చర్యం కలిగింది. ముఫై వేలరూపాయలు! మిగిలిన డబ్బులు హారికకి యిచ్చాడు. ఏభై వేలు ఉన్నాయి కదా అంది. వీటితో రెండు చీరలు తీసుకో అన్నాడు. "మీరు కొత్తగా మాట్లాడుతున్నారు" అంది.

"మనకి కూడా చిన్నవో, పెద్దవో కోరికలుంటాయి. అవన్నీ రానున్న తరాల కోసం అణుచుకోవలసిన అవసరం లేదు! ఇప్పటి దాకా మనం కుటుంబం కోసం బతికాం. కొంతకాలం మనకోసం మనం బతుకుదాం".

"ఇదంతా కొత్త ప్రయాణం నేర్పిందా?"

"ఇప్పుడేగా తొలి అడుగులు మొదలయింది. నిజంగానే ఈ ప్రయాణం నాకు మాత్రమే కాదు. మన కుటుంబానికి కూడా గొప్ప పాఠాలను నేర్పిస్తుంది" అన్నాడు రిత్విక్.

"ఏంటి ఆలోచిస్తున్నావు" హారికని కదిలించాడు.

"కొత్తగా ఏమీ లేదు"

"వస్తాను" అని బయలుదేరాడు. **(సశేషం)**

డి. అరుణ

జేబులో డబ్బులు పెట్టుకుంటే ఎవడు కొట్టేస్తాడో అనే బాధ ఇప్పుడు లేదు. బ్యాంకు క్యూలలో నిలబడి డబ్బులు డ్రా చేసుకొని చెల్లించాల్సిన పరిస్థితి లేదు. దుకాణంలో ఏదైనా కొంటే, చిల్లర లేదనే వంకతో షాపు వాళ్లు మనకు అనవసరమైన వస్తువులను అంటగట్టే స్థితీ లేదు. కూరగాయల నుంచి క్రెడిట్ కార్డుల చెల్లింపుల వరకూ బ్యాంకు ఎకౌంట్లో డబ్బులుంటే భౌతికంగా వాటిని తీసి వాడే పని లేదు. ఎందుకంటే, ఇప్పుడు కాయగూరలు అమ్మే వారి నుంచి బంగారం దుకాణాల వరకూ యూపీఐ ద్వారా చెల్లింపులను అంగీకరిస్తున్నాయి. కోవిడ్ అనంతర ప్రపంచంలో క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ (నగదురహిత లావాదేవీలు) పెరిగిపోయాయి. భారత్ ఈ రకమైన మార్పును అంగీకరించడంలో మొదటి వరుసలో నిలిచిందనడం అతిశయోక్తి కాదు. నల్లధనాన్ని అంతం చేసేందుకు చేపట్టిన డీమానిటైజేషన్ డ్రైవ్‌తో పాటుగా కోవిడ్ మహమ్మారి సమయంలో సామాజిక దూరపు ఆంక్షలు కూడా డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాల దిశగా పౌరులను నడిపాయన్న వాస్తవం మనందరికీ తెలిసిందే. నిజానికి ఈ భారతీయ డిజిటల్ అద్భుతం అన్నది నేడు ఆర్థిక వ్యవస్థలో అత్యంత ఎక్కువగా వ్యాఖ్యానిస్తున్న, పరిశీలిస్తున్న అంశం. 'చైతన్యపరచడం' ద్వారా ఎంత భారీ ప్రవర్తనాపరమైన మార్పులు తీసుకురావచ్చో నేడు ఇది ప్రపంచానికి చూపుతోంది.

మనందరికీ యూపీఐ

అత్యంత సంప్రదాయబద్ధమైన, యథాతథ స్థితికి అలవాటుపడిన మన దేశంలో చాపకింద నీరులా ఈ విప్లవం చోటు చేసుకోవడం విశేషం. పెద్దగా ప్రచారం లేకుండా నిశ్శబ్దంగా చేతిలో ఫోన్ ఉన్న ప్రతిఒక్కరూ ఈ పద్ధతి అనుసరించేలా చేయడం ఆశ్చర్యపరిచే విషయం. ఇది కేవలం మన జీవితాలను సులభతరం చేయడమే కాదు భారత ఆర్థిక వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేసిందనడం అబద్ధం కాదు. ఈ ఏడాది జనవరి నాటికి దాదాపు 200 డాలర్ల (సుమారు రూ. 2లక్షల కోట్లు) విలువైన ఎనిమిది బిలియన్ల (800 కోట్ల) లావాదేవీలు ఈ యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చోటు చేసుకోవడం ప్రపంచాన్ని కూడా ఆశ్చర్యపరుస్తున్న విషయం. నేడు భారత దేశంలో అన్ని చెల్లింపులు 40శాతం డిజిటల్ పద్ధతిలోనే చేస్తున్నారని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ అస్బే వెల్లడించారు. అత్యంత వేగంగా విస్తరించిన ఈ వ్యవస్థను దాదాపు 300 మిలియన్ల పౌరులు, 50 మిలియన్ వర్తకులు ఉపయోగిస్తున్న విషయాన్ని అస్బే చెప్పారు. చిన్న చిన్న లావాదేవీలకు అంటే కప్పు చాయికి రూ. 10, కాయగూరలవారికి చెల్లించే చిన్నమొత్తం కూడా యూపీఐ ద్వారా చెల్లిస్తుండడంతో, మొత్తం లావాదేవీలలో 50శాతం చిన్న, సూక్ష్మ లావాదేవీలేనని వర్గీకరించారు. అత్యంత వేగంగా యూపీఐ విస్తరించడానికి ప్రధాన కారణం ఇలా చిన్న మొత్తాలు చెల్లించే అవకాశం ఉండడమే అని చెప్పవచ్చు. నిన్నటివరకూ, నగదు ఆధారంగా నడిచిన ఆర్థిక వ్యవస్థలో దీనిని ఒక ముఖ్యమైన ప్రవర్తనా మార్పుగా అభివర్ణించక తప్పదు.

కాగా, భారత్‌లో అందుబాటులో ఉన్న తక్కువ డాటా ధరల వల్ల, స్మార్ట్ ఫోన్ మారుమూల గ్రామాల వరకూ విస్తరించడం వల్ల మాత్రమే ఇది సాధ్యమైందని అంతర్జాతీయ విత్తనిధి (ఐఎంఎఫ్) ఒక పత్రంలో పేర్కొనడం విశేషం. అంతేకాదు, భారత దేశంలో కొత్త వినియోగదారులను సులువుగా నమోదు చేసుకు నేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సౌలభ్యతను టెలికాం కంపెనీలకు ప్రభుత్వం కల్పించడం కూడా యూపీఐ విస్తరించడానికి దారి తీసిందని ఆ పత్రం పేర్కొంది. అంటే, యూపీఐకి, మొబైల్ ఫోన్లు, డాటాకు గల సహజీవన సంబంధాన్ని కూడా ఆ పత్రం పట్టి చూపింది. అయితే, యూపీఐ లావాదేవీలు సాగించడానికి ఆ వ్యక్తికి బ్యాంకు అకౌంట్ కూడా అవసరం. ఎందుకంటే, యూపీఐ రెండు బ్యాంకు ఖాతాల నడుమ నగదు బదిలీకి సౌలభ్యతను కల్పిస్తుంది. భారత ప్రభుత్వ చేపట్టిన విధానాల కారణంగా, బడుగు, బలహీనవర్గ జనాభాకు 'జన్ ధన్ యోజన' పేరుతో 'జీరో బ్యాలెన్స్' అకౌంట్లకు ప్రభుత్వం స్వీకారం చుట్టడంతో ఇది విజయవంతం అయిందన్నది వాస్తవం. అంతర్జాతీయ విత్తనిధి లెక్కల ప్రకారం దేశంలో 77.5 శాతం ప్రజలు 2021 నాటికి బ్యాంకు అకౌంట్‌ను కలిగి ఉన్నారు.

భారతదేశం తక్షణ చెల్లింపుల వ్యవస్థను దేశీయంగా రూపొందించడంతో అది వాణిజ్యాన్ని పునర్నిర్మించడమే కాకుండా, మిలియన్లమంది పౌరులను అధికారిక ఆర్థికవ్యవస్థలోకి లాక్కొని వచ్చింది. సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు పునాదిని వేసి, ఆరోగ్యవంతమైన, బలమైన పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వం దానిని నిర్మించింది. గత ఏడాది భారత్‌లో జరిగిన ఇన్‌స్టాంట్ డిజిటల్ ట్రాన్సాక్షన్స్ (తక్షణ డిజిటల్ లావాదేవీలు) అభివృద్ధి చెందిన దేశాలైన యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్‌కన్నా ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. "ఈ నాలుగింటినీ కలిపి, తిరిగి నాలుగుతో హెచ్చ

వేయండి–ఆ వచ్చే మొత్తానికన్నా ఇవి ఎక్కువ" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ జనవరిలో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సందర్భంగా వెల్లడించడం, దేశ ప్రగతికి అద్దం పడుతుంది. ఇది జీవితాన్ని మరింత సౌకర్యవంతం చేయడమే కాక, కోట్లాది మంది భారతీయులకు రుణం, పొదుపు వంటి బ్యాంకింగ్ సేవల విస్తరణకు, ప్రభుత్వ కార్యక్రమాలు విస్తారంగా లబ్ధిదారులకు చేరుకోవడానికి, పన్నుల వసూలుకు తోడ్పడింది. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, సౌలభ్యంతో జీవించడానికి మార్గాన్ని సుగమం చేసిన ఉచిత ప్రజా ప్రయోజనం భారత్‌లోని ఈ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థ అని అభివర్ణించారు. తక్కువ ఖర్చుతో ఆవిష్కరణలు జరిగేందుకు ప్రభుత్వం వేసిన రైలు పట్టాల వంటిది ఈ డిజిటల్ మౌలిక సదుపాయాలు అని కూడా ఆయన అన్నారు.

గతంలో ఎన్నడూ లేని స్థాయిలో వేగవంతమైన సాంకేతిక ఆవిష్కరణ అన్నది అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్రసానుకూల ప్రభావాన్ని కలిగి ఉండటమే కాక ఆర్థికవృద్ధిని ఎలా పరుగులు తీయించగలదో భారత్ చేసి చూపించింది. ప్రపంచంలోని నిరుపేద దేశాల పరిస్థితిని మెరుగు పరచగల నూతన భావనలు కలిగిన ఇన్‌క్యుబేటర్‌గా తనను తాను ప్రదర్శించుకుంటున్న భారతదేశం ఈ పబ్లిక్–ప్రైవేటు నమూనాను ఎగుమతి చేయాలనుకుంటోంది, చేయడం ప్రారంభించింది కూడా. ఈ చొరవలకు కేంద్రంగా ఉన్నది జెఎఎం త్రయం–జన్ ధన్ ఖాతాలు, ఆధార్, మొబైల్. భారతదేశ ఆర్థిక పర్యావరణ వ్యవస్థ మొత్తాన్నీ విప్లవీకరించేందుకు మూలస్తంభాలుగా నిలిచినవి ఈ మూడే.

మొదటి స్తంభం, పిఎం జన్‌ధన్ యోజన– ప్రతి వయోజనుడైన భారతీయుడికి బ్యాంక్ ఖాతాను అందుబాటులోకి తేవడం ద్వారా ఆర్థిక వృద్ధిలో సమ్మిళితం చేయాలన్న లక్ష్యంతో దీనిని ప్రారంభించారు. 2022 ఆర్థిక సంవత్సరం నాటికి 46.25 కోట్ల బ్యాంకు ఖాతాలను తెరవగా, అందులో 56 శాతం మహిళల పేరిట ఉన్నాయి. తిరిగి ఇందులో 67 శాతం గ్రామీణ, సెమీ–అర్బన్ ప్రాంతాలలో తెరిచారు. వీటి మొత్తం విలువ రూ. 1,73,954 కోట్లు.

రెండవ స్తంభం ఆధార్. దేశంలోని గుర్తింపు సేవలను పూర్తిగా పరివర్తనకు లోను చేసిన వ్యవస్థ ఇది. ఆధార్ ఐడీని రెండు కారకాల (టూ ఫ్యాక్టర్) ప్రమాణీకరణ లేదా బయోమెట్రిక్ ఐడీలద్వారా డిజిటల్ ప్రమాణీకరణ కోసం ఉపయోగించవచ్చు. బ్యాంకులు, టెలికాం కంపెనీలవంటి సంస్థలకు ఆధార్ ఆధారిత ప్రమాణీకరణ అనేది శక్తిని ఇస్తోంది. నేడు 99 శాతం మంది వయోజనులకు బయోమెట్రిక్ గుర్తింపు సంఖ్య ఉంది. ఇప్పటివరకూ 1.3 బిలియన్లకు పైగా ఐడీలను జారీ చేశారు. ఈ గుర్తింపు కార్డులు బ్యాంకుల ఖాతాలను తెరవడాన్ని సులభతరం చేయడమే కాక ఇన్‌స్టాంట్ పేమెంట్ సిస్టం (తక్షణ చెల్లింపు వ్యవస్థ)కు పునాది అయ్యాయి.

ఇక మూడవ స్తంభం మొబైల్ ఫోన్. భారతదేశ టెలికాం రంగపు మూల డిజిటల్ ఆవిష్కరణను ప్రదర్శిస్తున్న పరికరమిది. ఒక ప్రైవేటు కంపెనీ ధడాలున రంగంలోకి ప్రవేశించిన తర్వాత, డాటా ధరలు 95శాతం మేరకు పడిపోయాయి. ప్రతి భారతీయుడికీ తక్కువ ధరలో, సులువుగా ఇంటర్నెట్ అందుబాటులోకి రావడానికి ఇది మార్గాన్ని సుగమం చేసింది. ఇది తిరిగి ఇ–కామర్స్, ఆహార బట్వాడా, ఓటీటీ వేదికలు భారత దేశంలో ప్రారంభమై వేగంగా దూసుకు పోవడానికి కారణమైంది. అన్నింటికన్నా ప్రధానంగా భారతదేశంలోని అత్యంత మారుమూల ప్రదేశాల వరకూ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. స్మార్ట్‌ఫోన్లు ప్రజల్లోకి

ప్రపంచాన్ని చుట్టేస్తున్న యూపీఐ

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వంటి భారతీయ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలు సజావుగా సరిహద్దు ఆవల లావాదేవీలు చేసేందుకు ఆకర్షణీయమైన ఉపకరణంగా నేడు ప్రపంచం భావిస్తోంది. ప్రస్తుతం యూపీఐ చెల్లింపులను అంగీకరిస్తున్న దేశాలలో సింగపూర్, మలేసియా, యూఏఈ, ఫ్రాన్స్, నేపాల్, యూకె, బెల్జియం, నెదర్‌ల్యాండ్స్, లగ్జంబర్గ్ వంటి పశ్చిమ ఐరోపా దేశాలు ఉన్నాయి. భీమ్ ఆప్ ద్వారా యూపీఐ లావాదేవీలను అనుమతించిన తొలి దేశం భూటాన్. జులై 2021లోనే భూటాన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలోకి ప్రవేశించింది. ఎన్ఆర్ఐలు భారీ ఫీజును చెల్లించకుండా లేదా అతి స్వల్ప మూల్యంతో స్వదేశానికి ఈ వ్యవస్థ ద్వారా నగదును పంపవచ్చు. దీని కారణంగా, భారత్‌లో విదేశీ మారకం ఎక్కువగా జమ అవుతుంది.

రూపే, యూఏఈ వంటి తన డిజిటల్ చెల్లింపుల నెట్‌వర్క్‌ల వంటి భారతీయ చెల్లింపుల వ్యవస్థకు సంబంధించిన భిన్న రూపాలను అంగీకరించిన దేశాలలో ఫ్రాన్స్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రయిన్, సింగపూర్, మాల్దీవ్స్, భూటాన్, ఒమన్‌లు ఉన్నాయి. సింగపూర్ యూపీఐ విలీనీకరణను పూర్తి చేసుకుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ జి–20 డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో వెల్లడించారు.

అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎన్ఐపిఎల్ (ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్) రూపే, యూపీఐలకు భారీ ఆమోదిత నెట్‌వర్క్‌ను నిర్మించేందు కు భిన్న దేశాలతో భాగస్వామ్యానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఐపిఎల్‌ను 2020లో ఏర్పాటు చేశారు. ఇది నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అనుబంధ సంస్థ. భారతదేశం ఆవల రూపేను, యూపీఐను ఉపలభ్యం చేసేందుకు కట్టుబడి ఉన్న సంస్థ ఇది. యూపీఐని అంతర్జాతీయం చేయడం అన్నది అటు వ్యాపారులకు, ఇటు యూజర్లకు అనేక రకాలుగా తోడ్పడుతుంది. వ్యాపారులు విస్తృత కస్టమర్ బేస్‌ను చేరుకోవడానికి, భారతీయ కస్టమర్ల నుంచి చెల్లింపులను అందుకోవడానికి తోడ్పడుతుంది. ఆన్‌లైన్ లావాదేవీలు మొదలైన తర్వాత పెరిగిన సైబర్ నేరాల నేపథ్యంలో వినియోగదారుల ఖాతాలను పరిరక్షించేందుకు రెండు కారకాల ధృవీకరణను ఉపయోగిస్తుంది. అందుకే, ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్నప్పటికీ మోసాలు తక్కువ స్థాయిలోనే ఉంటున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో దీనిని ఉపయోగించడ మన్నది భారతీయ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థలో చెప్పుకోదగిన మైలురాయి. భారత్‌లో తన విజయం తర్వాత అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థలో కూడా

విస్తృతంగా చొచ్చుకొని పోవడం, టెలిఫోన్ కంపెనీలు ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తీసుకురావడం, ఆధార్ ధ్రువీకరణ ఆధారంగా జన్‌ధన్ ద్వారా ఆర్థికంగా కలుపుకు పోవడంతో భారతీయ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థ నమూనా మార్పు (పారడైమ్ షిఫ్ట్)కు లోనైంది. ఈ పరివర్తనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ను సంభావితం చేసింది. ఇదే, ఒక బ్యాంకుకు అనుసంధానమైన ఖాతాకు నగదు రహిత చెల్లింపుల పద్ధతిలో సులభంగా చెల్లించే పద్ధతిలోకి భారతదేశం మారడాన్ని అత్యంత వేగవంతం చేసింది.

పీపీపీ నమూనాలో యూపీఐ

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) నాయకత్వంలోని పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్య వ్యవస్థ యూపీఐ. ఇది అంతర్‌నిర్వహణ వేదిక (ఇంటర్ ఆపరబుల్). ఈ వేదిక వందలాది బ్యాంకులు, డజన్లకొద్దీ మొబైల్ పేమెంట్ ఆప్‌లను ఎటువంటి ట్రాన్సాక్షన్ చార్జీలు లేకుండా అందిస్తుంది. ఫిన్‌టెక్, బ్యాంకులు, టెలికాం కంపెనీలు ఈ వేదికను అనుసరిస్తూ, వ్యాపారి అమ్మక కేంద్రం (పీఓఎస్)వద్ద క్యూర్ కోడ్‌ను ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా యూపీఐ వృద్ధికి తోడ్పడ్డాయి. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పటిష్టత గురించి మాట్లాడుతూ, గోప్యత, ఆవిష్కరణల నడుమ ప్రభుత్వం సరైన సమతుల్యతను సాధించిందని జి-20 షెర్పా అమితాబ్ కాంత్ పేర్కొనడం గమనార్హం. డాటా వ్యక్తికి చెందినది కావడం, తాను చేపట్టిన ప్రతి లావాదేవీకి సమ్మతిని తెలిపే హక్కు అతడు/ ఆమెకు ఉంటుందని ఆయన అన్నారు.

డిజిటల్ పేమెంట్ వ్యవస్థ విజయవంతం కావడానికి కారణం కేవలం డిజిటల్ చెల్లింపు మౌలికసదుపాయాల పటిష్టతపై ఆధారపడడం కాదని, ప్రజలు నగదు నుంచి డిజిటల్ వ్యవస్థ వైపుగా మొగ్గేలా వారి ప్రవర్తనను ప్రోత్సహించడమేనని ఆయన అన్నారు. ఏ రకమైన మార్పు అయినా తన కీలక సమూహపు ఔచిత్యాన్ని నిర్ధారించే అంతర్ దృష్టితో కూడిన ఆవిష్కరణల ద్వారా వ్యవస్థ పట్ల విశ్వాసం, అందుబాటు ఆధారంగా ఉండాలి. ఇందులో, నిరంతరం బిజీగా ఉండే టీస్టాళ్లు, మిర్చిబజ్జీ, టిఫిన్ బళ్లు, కాయగూరలు అమ్మే బళ్లలో, చిన్న స్టాళ్లలో వ్యాపారి ఖాతాలోకి డబ్బు జమ కాగానే, ఎంత అయిందో చెప్పే 'సిరి' వంటి గొంతుకతో ప్రకటించే వాయిస్ బాక్సుల వంటి చిన్న ఆవిష్కరణలు ఉన్నాయి. ఇది వ్యాపారులలో నమ్మకాన్ని పెంచేందుకు తోడ్పడింది.

రూపే కార్డును, యూపీఐ ప్రభుత్వం ప్రవేశ పెట్టకముందు వీసా, మాస్టర్ కార్డులదే హవా. చేతిలో డబ్బు లేకుండా షాపింగ్ చేయడానికి, ఆన్‌లైన్ లావాదేవీలకు ప్రజలు వీటినే విస్తృతంగా వినియోగించేవారు. అయితే, దెబ్బకు ఠా అన్నట్టుగా వచ్చిన యూపీఐతో ఇవి వెనుకబడిపోయాయి. ముఖ్యంగా ప్రజలు ఈ క్రెడిట్ కార్డులను ఉపయోగించి లావాదేవీలు చేసినప్పుడు అందుకు దాదాపు 2.5 శాతం ఫీజును చెల్లించవలసి వచ్చేది. యూపీఐ రంగంలోకి రాక ముందు వరకు మార్కెట్లను ఏలిన ఈ సంస్థలు 2014లో ఫీజుల రూపంలో వచ్చిన 1 బిలియన్ యూఎస్ డాలర్ల లాభాన్ని తమ దేశానికి చేరవేశాయి. కానీ, యూపీఐ స్వల్ప ఫీజులతో ఆ సౌకర్యాన్ని కల్పించడంతో ప్రజలు అటే మొగ్గడం మొదలైంది. ప్రస్తుతం కార్డుల ద్వారా జరుగుతున్న లావాదేవీలలో 60 శాతం రూపే కార్డువి కాగా, వీసా, మాస్టర్ కార్డులు 40శాతంతో సరిపుచ్చు కోవలసి వస్తోంది. అయితే, క్యూఆర్ కోడ్‌లు, ఫోన్ నెంబర్లకు డబ్బును పంపే అవకాశం కలగడంతో మొత్తం ఆన్‌లైన్ చెల్లింపులలో కార్డుల ప్రాముఖ్యం తగ్గిపోతోందన్న మాట కూడా వాస్తవమే. నేడు భారతీయ మార్కెట్‌లో వినిమయ సరళి, వారి దృక్పథంలో వచ్చిన భారీ ప్రవర్తనా మార్పు గమనించదగినది. పెరుగుతున్న ఆదాయాల కారణంగా మారుతున్న వినియోగదారుల ఎంపికలను వేగంగా వృద్ధి చెందుతున్న భారత్ ఆర్థిక వ్యవస్థ వీక్షిస్తోంది. భారతీయ మార్కెట్లు ప్రీమియమైజేషన్ (అధికలాభాల) సరళికి సాక్షిగా ఉన్నాయి. ఇది భారత్‌లో వ్యాపారాన్ని, వ్యవస్థాపకతను, వినియోగ సరళులను విప్లవీకరించి, భారతీయ డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను ఒక గేమ్ ఛేంజర్‌గా, ప్రపంచానికి స్ఫూర్తిగా మారడానికి దారి తీసింది. ★

అంతరాయం కల్పించగల సంభావ్యత యూపీఐకి ఉండడం విశేషం. ప్రస్తుతం అంతర్జాతీయ లావాదేవీల ఖరీదు చాలా ఎక్కువగా ఉంది. యూపీఐని అంతర్జాతీయం చేయడం అన్నది సరిహద్దు ఆవల చెల్లింపుల ఖరీదును తగ్గించేందుకు తోడ్పడుతుంది.

అంతర్జాతీయంగా యూపీఐ వినియోగంలోకి వస్తే డాలరు ప్రాముఖ్యం తగ్గి, రూపాయికి విలువ పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత, రష్యా బ్యాంకులు స్విఫ్ట్ (SWIFT - సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థను ఉపయోగించుకోవడంపై యూరోపియన్ యూనియన్ నిషేధం విధించింది. దీనితో రష్యాతో వాణిజ్యాన్ని నిర్వహించడానికి సంప్రదాయంగా స్విఫ్ట్‌ను ఉపయోగిస్తున్న భారత్ సహా పలు దేశాలలో అంతరాయం ఏర్పడింది. అప్పటి నుంచి భారత్ దీనికి పరిష్కారాన్ని కనుగొనేందుకు, భారతీయ రూపాయలలో వ్యాపార సెటిల్‌మెంట్లను ప్రోత్సహించడం, అందుకు అవసరమైన విధివిధానాలను అమలులోకి తేవడానికి ప్రయత్నించింది. ఈ నేపథ్యంలో 19 దేశాలతో ఒప్పందాలు చేసుకునేందుకు ఏర్పాట్లు జరగడమే కాదు, జులై 2022లో విదేశీ బ్యాంకులు భారతీయ రూపాయలలో చెల్లింపులను జరిపేందుకు భారతీయ బ్యాంకులలో వోస్ట్రో (Vostro) ఖాతాలను తెరిచేందుకు రిజర్వ్ బ్యాంకు అనుమతించింది. దీనితో, ఇతర దేశాలతో మనం రూపాయలలో లావాదేవీలు జరిపేందుకు ద్వారాలు తెరిచినట్టు అయింది.

ఇతర దేశాలు కూడా ఇదే మార్గంలో పయనిస్తూ, తమ తమ దేశాల కరెన్సీలలో వ్యాపార లావాదేవీలను కొనసాగించేందుకు ఈ పద్ధతిని అవలంబిస్తే, నిన్నటి వరకూ ఆర్థిక, సైనిక బలంతో విర్రవీగిన యూఎస్ కోరలు పీకినట్టు అవుతుంది. స్విఫ్ట్ వ్యవస్థలో ఆర్థిక లావాదేవీల ద్వారా ప్రపంచంపై పెత్తనం, ఆంక్షలను చెలాయించిన అమెరికా ఇప్పుడు తగ్గక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ఎప్పుడైతే, దేశాలు తమ తమ కరెన్సీలలో వ్యాపార లావాదేవీలు ప్రారంభిస్తాయో, అప్పుడు ప్రపంచమారకంగా ఉన్న డాలరు విలువ పతనం కావడమే కాక డీడాలరీకరణకు మార్గం సుగమం అవుతుంది. ★

నిరతాన్నదాత

అన్నదానం అన్నింటికన్నా మిన్న. ఆ అన్నమే జీవాధారం., సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం. అన్నపూర్ణమ్మ అనుగ్రహఫలం, బలం. అందుకే ఆ మాత అన్నపూర్ణేశ్వరిని అనుదినమూ తలుస్తాం, కొలుస్తాం. 'నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ/ నిర్ధూతాఖిల ఘోరపాపనీకరీ ప్రత్యక్ష మహేశ్వరీ/ ప్రాలేయాచల వంశ పావనీకరీ కాశీపురాధీశ్వరీ/ భిక్షాందేహి కృపావలంబనకరీ మాతా అన్నపూర్ణేశ్వరీ' అంటాం. ఆమెను సదా మననం చేసుకునే వారికి ఏ లోటూ ఉండదంటుంది మన భారతీయ తత్వ చింతనం. ఆ కారణంగానే అన్నదానాన్ని మహాయజ్ఞంలా నిర్వహిస్తారు కొందరు. అందులో సంతృప్తి, సంతోషం పొంది తమ జీవితాన్ని చరితార్థం చేసుకుంటారు. ఎప్పుడైనా ఎక్కడైనా-అన్నం లోపిస్తే బతుకగలరా ఎవరైనా? మరి అన్నదానం చేయడమే బతుకు అర్థం, పరమార్థం అని భావించి ఆచరించి తరించేవారూ లోకంలో కొందరుంటారు. అదే కొద్దిమందిలో ముందు వరసన నిలిచినవారు బాలాంబ. దశాబ్దాల జీవనకాలం. ఆమె సాధించిన ఘనత మాత్రం అనంతం. ఇంటిపేరు కైవారం. ఆ పదానికి స్తోత్రం అనే అర్థమూ ఉంది. స్తుతించాలి, స్తోత్రం చేయాలి అని మనకు అనిపించేంత మూర్తిమత్వం కైవారం బాలాంబది!

తనదైన ధర్మాన్ని మనసా, వాచా, కర్మణా ఆచరించడమే తప్ప మరి ఏ విధమైన ఆలోచనా లేనంత మహోన్నతురాలు బాలాంబ. స్వస్థలం గుంటూరు ప్రాంతం. చిన్నపాటి పల్లెటూరు అంగలకుదురులో పుట్టారు. అప్పుడు అక్కడ వారికెవరికీ తెలియదు – ఆ బాలికే పెద్దయ్యాక అన్నదాన నాయిక అవుతుందని. తొలి నుంచీ ఆబెకు కావ్యపఠనమంటే మక్కువ ఎక్కువ. పురాణ గ్రంథాల సారాంశాన్ని తెలుసుకోవాలన్న సదాభిలాష మెండు. శ్లోకాలు చదివారు. పద్యగమనాలు తెలుసుకున్నారు. ఏ అంశం ఎంతటి ప్రభావపూరితమో సమగ్ర అధ్యయనం ద్వారా అనుభవానికి తెచ్చుకున్నారు. భావం తెలిసి వస్తున్న కొద్దీ మనోవైశాల్యమూ సుసాధ్యమైంది. అంతటి సమగ్రత నుంచి దానధర్మాల గురించిన నవాలోచన ఇనుమడించింది. గీతాచార్యుడు అన్నట్టు "అన్నాద్భవన్తి భూతాని పర్జన్యాదన్న సంభవః/యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః' అని! ప్రాణప్రదాయని అన్నమే. అది వర్షాధార మేఘంవల్ల పంట అనంతర రూపమవు తుంది. అదే మేఘం ఎలా రూపొందుతుంది? యజ్ఞ నిర్వహణ, అగ్నిక్రతువుల పొగల కారణంగానే. యజ్ఞమన్నది కర్మాచరణ ఫలితం కదా! ఉత్తమ, ఉదాత్త కర్మ అన్నదానమే. ఇదే బాల్యం నుంచీ బాలాంబ మదిలో పదిలంగా స్థిరపడింది. కాలగమనంలో అన్నదాతగా జీవితాన్ని వెలిగించి ధన్యతను పొందారు. వరప్రసాదితగా సంభావనకు పాత్రురాలైన బాలమ్మ జీవితం అంతా మలుపుల మయమే!

అంతరార్థం ఆమెకే తెలుసు

బాలాంబ తండ్రి సుబ్బన్న. చదువుకున్న పురాణ కావ్యాలను ఊళ్లో వారికి నిత్యమూ వివరించేవారు. వారికి కలిగే సందేహాలకు తగు సమాధానాలిచ్చి ధార్మికతను మరింత ప్రాచుర్యానికి తెస్తుండేవారు. దయ, దానం, ధర్మం గురించి నిత్యమూ సోదాహరణ వివరణ. 'అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే / జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి చ పార్వతి' శ్లోకం తరచుగా తండ్రి నోటి నుంచి వెలువడుతుండేది. సామాజిక వాస్తవికతనూ జోడించి విశదీకరించే తీరు కుమార్తెను సహజంగానే ఆకట్టుకుంది. ఒక రోజున అన్నదానపు పుణ్యఫలానికి సంబంధించి సవివరణ విశదీకరణ ఇచ్చారు తండ్రి. తనకు ఉన్నది ఇతరులకు ఇవ్వడమే దానగుణం. ఆ ఇవ్వడంలో పక్షపాతం అస్సలు ఉండకూడదు. అవతలి వ్యక్తి స్థితిని యథావిధిగా గ్రహించి ఆదుకోవాలి. అంతేకానీ 'స్థాయి' ప్రధానపాత్ర వహించడం తగదు. సరైన స్థోమతలేని వారికి, శారీరక శక్తి లోపించిన వారికి, వయోవృద్ధులకు, ఇతరత్రా నిస్సహాయులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్న మాటలు ఆమె యోచనకు క్రియాశక్తిని జతపరిచాయి. పురాణాలూ, ఇతిహాసాలను కేవలం చదవడంతో సరిపెట్టుకోవడం కాకుండా; వాటి అంతరార్థాన్ని, సందేశ సారాన్ని ఆచరించి చూపాలన్నది బాలాంబకు ఎంతగానో అవగతమైంది. ప్రత్యేకించి అన్నదాన ప్రాధాన్యమే మదిని ఆవరించి, భవిష్యత్‌వాణి బాణీగా

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

'బాలాంబ'!

పరిణమించింది. అదెంతో పెద్ద మలుపు.

దాన, జ్ఞాన సంపన్నత

వివాహ జీవితం ఆనందప్రదంగా సాగిపోతూ వచ్చింది. భర్త సుబ్బన్నకీ ఆమె దానధర్మాల ప్రశస్తిని వివరించి చెప్తుండేది. ఇద్దరి మధ్యనా ఆసక్తికర చర్చలు కొనసాగేవి. అవే చర్చోపచర్చలు బాలాంబ పరిణతిని ఇంకెంతో విస్తృతపరచాయి. కాలం గడిచిపోతూ ఉండగా, అతి పెద్ద కుదుపు! పతి ఆకస్మిక మృతి ఆమెను దుఃఖ సాగరంలో ముంచెత్తింది. దిక్కుతోచని పరిస్థితి. రోజులు గడుస్తున్న కొద్దీ, ఆమె జీవితభాగాన్ని ఆధ్యాత్మికత పూర్తిగా ఆవహించింది. మెట్టిన ఊళ్లో స్వామి ఆలయ దర్శనం నిత్యమూ చేసుకునేవారు. భగవానుని సేవలోనే శేషజీవితం గడపాలని నిర్ణయించుకున్నారు. ఎవరికైనా వృద్ధాప్యం తప్పదు కదా! వయోవృద్ధులుగా కాక, జ్ఞాన వృద్ధులుగా ఎన్నెన్నో గ్రహించారు ఆ విద్వాంసురాలు. ఇంకొంత కాలానికి మనసు తపస్సువైపు మళ్లింది. తపో ఫలం అర్థమేమిటన్నదీ అనుభవానికి వచ్చింది. ఏళ్ల తరబడి గుండె గుడిలో గూడుకట్టుకున్న 'దానం' క్రియాత్మక పాత్ర పోషించింది. అంతే, అప్పటి నుంచీ, తన మెట్టినింటి ఊళ్లోనే, ఆ మంగళగిరి గ్రామంలోనే అన్నదాన సేవను ప్రారంభించారామె. సంకల్పబలంతో అది విస్తరించి, సేవానిరతికి సముదాత్త నిదర్శనంగా భాసించింది. అన్నదాతగా ఆమె పేరును సుస్థిరపరచి, వందలాది భక్తజనులకు ఆలంబనగా నిలిచింది. ప్రత్యేకించి మంగళగిరి తిరుణాలలో! లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిసరాల్లో! అక్కడే ధర్మ సంస్థ వ్యవస్థాపన!

అనుదిన సేవాయాత్ర

అన్నపూర్ణ పేరిట భోజనసత్రం స్థాపన. అప్పటికి బాలాంబ వయసు 60 సంవత్సరాల పైమాటే! అన్నదానం విశిష్టతను చెప్పడం కాదు, చేసి చూపించిన ఆదర్శనీయ మహిళ. భోజనం పెట్టడమన్నది కేవలం ఆహార వితరణ ఒక్కటే కాదు. 'నేను సేవచేస్తున్నాను. వారు సేవ పొందుతున్నారు' అనే ఏకపక్ష భావన తగదు. అన్నదానాన్ని ఆహారప్రదానంగా మాత్రమే చూడకూడదు. అది ఒక సేవచేసే అవకాశమని తెలిసి మసలాలి. బియ్యాన్ని ఉడికించి చేసిన పదార్థమే అన్నం అనుకుంటే పొరపాటే! అన్నమే దేహంలోకి ప్రవేశించి, ప్రాణశక్తిగా మారుతుంది కాబట్టి అన్నదానం అంటే ప్రాణదానమే చేసినట్లవుతుంది. ఇటువంటి మాటలతో కూడా భక్తుల జ్ఞాన ఆకలి తీర్చేవారు బాలాంబమాత. ధర్మసంస్థ నిర్వహణలోని అన్నదాన సత్రంలో యాత్రికులందరికీ సేవలు సాగిస్తుండేవారు. ఈ నిరంతర సేవాయాత్రలో మీకు స్ఫూర్తి ఎవరు అని ఎవరైనా అడిగితే – తల్లిదండ్రుల, భర్త గురించి చెప్తుండేవారామె. నిరతాన్నదానం లక్ష్మీ నృసింహుని కరుణాకటాక్ష వీక్షణ ప్రభావమేనని బదులిస్తుండేవారు. యోగినిగా జీవించారు. సేవానిరతురాలుగా జీవితాన్ని చరితార్థం చేసుకున్నారు.సేవనూ, భక్తినీ సమ్మిళితంచేసి, ప్రజల మనోమందిరాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. సువిశాల ప్రపంచాన్నే దానమిచ్చినా ఆకలి పీడితుడి బాధతీరదు. అది తీరాలంటే అన్నదానమే పుణ్యమార్గమని ఆమె జీవితం మనకు ఉద్బోధిస్తుంది.

ఆశ, శ్వాస

శాశ్వత అన్నదానమనేది నారాయణసేవ. కనక రజతాలను, మరెన్నో సంపదలను దానమిచ్చినా తృప్తి కలగకపోవచ్చు. కానీ అన్నంపెట్టి ఆదరిస్తే, ఆ వ్యక్తి కళ్లలోని వెలుగు ఇంతా అంతా కాదు. ఆ వెలుగులను తిలకించేందుకే బాలాంబ తన జీవితమంతటినీ అంకితం చేశారు. అది దైవ ఆశీర్వాదంగా భావించారు. దానం పొందినవారి ఆశీస్సులే అమూల్యమని తలచారు. క్రమం తప్పకుండా నిర్వర్తించే అన్నదాన కార్యక్రమాలు జీవితాన్ని కృతార్థంచేసి తీరతాయని ఆచరణ ద్వారా నిరూపించారు. నిరతాన్నదానానికి ప్రతీకలుగా తెలుగునాట మహనీయ మహిళామణులున్నారు. జిల్లెళ్ళమూడి అమ్మ, డొక్కా సీతమ్మ... వీరి మహనీయత మొత్తం భారతావనికే స్ఫూర్తిదాయకంగా భాసించి అందరి జేజేలూ అందుకుంది, అందుకుంటోంది. అలాగే కైవారం బాలాంబ. ఆమెను తలచుకున్నంతనే మన మనసు మరింత భక్తి తరంగితమవుతుంది. సేవ అనే రెండక్షరాల అసలు అర్థంగా ఆ రూపం, ఆ సేవాభావం అంతటా నిండుతుంది. వనితాలోక మణిపూస, ఆశాజీవన శ్వాస ఆమె. సదా సర్వదా ఆరాధ్యనీయ, ఆదర్శప్రాయురాలు. ★

వారి చరిత్ర సమస్తం

రాజేంద్రసింగ్ హుడా అశోక్ గెహ్లోత్ మంత్రివర్గ సభ్యుడు. ఈ కాంగ్రెసు మంత్రిని కాంగ్రెస్ వారే పిడిగుద్దులతో హింసించారు. మంత్రి పదవి నుండి తొలగించారు. పార్టీ నుండి గెంటేశారు. జూలై 27న రాజస్తాన్ అసెంబ్లీలో ఈ అసాధారణ ఘటన జరిగింది. ఆ దృశ్యాలు ఎలక్ట్రానిక్ మీడియాలో దేశమంతా చూసింది.

ఇంతకూ హుడా చేసిన పాపం ఏమిటి? ఇతడు ముఖ్యమంత్రి గెహ్లోత్‌కు సన్నిహితుడు. అందుకే తన అక్రమ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేటు దాడులు నిర్వహించినప్పుడు, దాచి పెట్టవలసిందిగా గెహ్లోత్ ఒక ఎర్ర అట్ట డైరీని రాజేంద్రసింగ్‌కు ఇచ్చాడని కథనం. ఈ డైరీలో కాంగ్రెసు పార్టీ ఎవరెవరిని కొనుగోలు చేసేందుకు ఎన్నెన్ని కోట్లు ఇచ్చిందో వివరాలూ, పద్దులూ ఉన్నాయి. ఈ డైరీని హుడా అసెంబ్లీలో స్పీకర్ ముందు పెట్టడానికి ప్రయత్నించగా కాంగ్రెసు సభ్యులు లాక్కొని చింపివేశారు. ఐనా డైరీలో కొంత రాజేంద్రసింగ్ చేతిలో మిగిలిపోయింది. అసలు కాంగ్రెస్ చరిత్ర మొత్తం 'ఎర్రడైరీ' సరుకే కదా!

హత్యాచారాలు, అత్యాచారాలలో రాజస్తాన్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్ ప్రథమ స్థానంలో ఉన్నాయి. ఇప్పుడు మణిపూర్ ఆ జాబితాలో చేరింది. ఈ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. దానిని ఇరుకున పెట్టే నిమిత్తం కాంగ్రెసు పార్టీ పార్లమెంటు లోపల, బయటా గడబిడ చేస్తోంది. మణిపూర్‌లో జరుగుతున్నది జాతుల మధ్య, హిందూ, క్రైస్తవ మతాల మధ్య ఘర్షణ. చైనా, మయన్మార్ల నుండి కాందిశీకులు, గూఢచారులు ప్రవేశిస్తుంటారు. మాదక ద్రవ్యాల వ్యాపారం భారీస్థాయిలో ఉంది. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకోకుండా, జాతీయ సమైక్యతపై దృష్టి సారించకుండా ప్రధాని నరేంద్ర మోదీపై కక్ష సాధించేందుకు రాహుల్ బృందం మణిపూర్ సమస్యను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు.

మరి రాజస్తాన్ మాటేమిటి? ఇక్కడ లోగడ భ్రామరీదేవి అనే అమ్మాయిని ఎందుకు సజీవ దహనం చేశారు? ఎందుకంటే అక్కడి కాంగ్రెసు నేతలతో ఆమె లైంగిక సంబంధాలు బయటపడతాయని!

మొన్న కర్ణాటకలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది. వెంటనే నిషేధిత పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యకర్తలపై ఉన్న వందలాది కేసులను ఎత్తివేసింది. మత మార్పిడులకు అభ్యంతరం లేదు అని చట్టం చేసింది. పాఠ్యగ్రంథాల నుండి డాక్టర్ కేశవరావు బలీరాం హెడ్గేవార్, స్వతంత్ర వీర సావర్కర్ పేర్లను తొలగించింది. కర్ణాటకలో బజరంగదళ్‌ను నిషేధిస్తానని ముఖ్య మంత్రి సిద్ధరామయ్య అంటున్నాడు. ఇలా ఎందుకు? అది నైజం!

పాకిస్తాన్ ఉగ్రవాదులు ముంబాయిలో జరిపిన బాంబు పేలుళ్లలో వందలాది మంది ప్రాణాలు కోల్పోతే కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు బహిరంగంగా నిందితులకు మద్దతు ప్రకటించాయి.

ఇప్పుడీ సమస్యను మనం కొంచెం లోతుగా ఆలోచిస్తే కాంగ్రెసు పార్టీ చరిత్రను విశ్లేషించవలసి ఉంటుంది. పనిలో పనిగా ఈ సంస్థను స్థాపించిన వాడు ఏవో హ్యూమ్ అనే పాశ్చాత్యుడన్న సంగతీ గుర్తు చేసుకోవాలి. 'ఇండియాలో హిందువుగా పుట్టడం కన్నా ఒక గాడిదగా పుట్టడం మంచిది' అన్నాడు మోతీలాల్ నెహ్రూ. 'మతవిశ్వాసాల దృష్ట్యా నేను ముస్లిమును. విద్యావిధానం ద్వారా నేను క్రైస్తవుణ్ణి. యాదృచ్ఛికంగా (యాక్సిడెంటల్లీ) హిందువును' అన్నాడు పండిత జవహార్లాల్ నెహ్రూ. 1975లో ఇందిరాగాంధీ భారతదేశం మీద ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని పక్కన పెట్టింది. ఢిల్లీకి సూట్‌కేసులు ఎలా పంపాలో మాకు తెలుసు అన్నది మార్గరెట్ ఆల్వా (కర్ణాటక కాంగ్రెసు నాయకురాలు).

ప్రస్తుతం ఈ సంస్థను నడుపుతున్నది ఆంటో నియో మైనో. ఇటలీ వనిత. ఈమెను మతం మార్పిడుల కోసం పోప్ పంపారంటారు. వీరు రోమన్ కాథలిక్ క్రైస్తవ వర్గానికి చెందినవారు. 1947లో భారతదేశాన్ని మూడు ముక్కలు చేసింది కాంగ్రెసు పార్టీయే. దీనికి కమ్యూనిస్టులు మద్దతునిచ్చారు. నెహ్రూను అడ్డం పెట్టుకొని భారత జాతీయవాదాన్ని ఎదగకుండా చేశారు.

ఆర్ఎస్ఎస్ మీద మూడుసార్లు నిషేధం విధించారు. సావర్కర్‌ను రాహుల్ గాంధీ అవమానించడం ఇటీవలి సంఘటనే. నడిచే దైవం సావర్కర్‌ను ఈ దొంగ బ్రహ్మచారి ఎందుకు తిడుతున్నాడు? తిలక్, మాలవీయా, ప్రకాశం, నేతాజీ వంటి నాటి త్యాగధనుల పార్టీ ఇదేనా?

అమాత్యుడి విలాపం.. చేతిలో ఎర్ర డైరీతో...

ప్రణాళికాబద్ధంగా కాంగ్రెసు పార్టీలో కమ్యూనిస్టులు ప్రవేశించి పార్టీని చేజిక్కించుకున్నారు. టిబెట్టును చైనా అక్రమించుకుంటే ఆమోదముద్ర వేశారు. లద్దాక్ ఇతర ఈశాన్య ప్రాంతాలను మావో సేటుంగ్ ఆక్రమించుకుంటే అది గడ్డిపోచ కూడా మొలవని భూమి అని నెహ్రూ లోక్‌భలో ప్రకటించారు. 1962లో హిందూ చీనీ భాయిభాయి అంటూ నినాదాలిచ్చారు. సరిగ్గా అదే సమయంలో ఇండియాపై చైనా యుద్ధం ప్రకటించింది.

రాజ్యాధికారం కోసం కాంగ్రెసు పార్టీ ప్రధానంగా దేశంలోని ఉగ్రవాద సంస్థల ఓట్ల మీద ఆధారపడి ఉంది. సిమి అనే ఉగ్రవాద సంస్థను

ఎర్ర డైరీయే

ప్రొ. ముదిగొండ శివప్రసాద్

విశ్రాంత ఆచార్యుడు

నిషేధిస్తే అది తప్పు అని కాంగ్రెసు నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ కోర్టుకు వెళ్లాడు. అర్బన్ నక్సలైట్లకు బాహాటంగా కాంగ్రెసు పార్టీ మద్దతునిచ్చింది. కేరళ కాంగ్రెసు పేరుతో ఎ.కె. ఆంటోనీ అక్కడి ఉగ్రవాద ముఠాలకు మద్దతునిచ్చాడు. ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాలంలో తిరుపతి ఏడు కొండలను జోడు కొండలుగా చిత్రీకరించి అక్కడ రిసార్టుల నిర్మాణాన్ని ప్రారంభించారు. 0.5 శాతం ఉన్న క్రైస్తవ జనాభా నేడు (2023) 25 శాతానికి చేరింది. ఛత్తీస్‌గఢ్‌లో వందలాదిమంది భారత వీర జవాన్లు నక్సలైట్ల చేతిలో చనిపోతుంటే అక్కడి కాంగ్రెసు ప్రభుత్వం ఉగ్రవాదులో చేతులు కలిపింది.

'ఇండియాలో మోదీ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం మీ సైనిక సహాయం మాకు అవసరం' అని 2019లో మణిశంకర్ అయ్యర్ కరాచీలోని దునియా టీవీలో ఐ.ఎస్.ఐ. ఉగ్రవాదులతో ఇంటర్వ్యూ ఇచ్చాడు.

'భారతదేశం నుండి కశ్మీరును విడగొట్టండి (ఆజాదీ)' అంటూ జెఎన్‌యులో ఉగ్రవాదులూ, ఏచూరి సీతారాం, కన్హయకుమార్ వంటి టెర్రరిస్టులు ఉద్యమం నడుపుతుంటే రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాలాలు వెళ్లి వారికి మద్దతు ప్రకటించి వచ్చిన సంఘటన మరిచిపోయారా?

మొన్న పాట్నాలో, నిన్న బెంగళూరులో. కొందరు దొంగలు చేరారు. అందులో అర్బన్ టెర్రరిస్టు అరవింద కేజ్రీవాలా, దాణా అవినీతిలో జైలుకు పోయిన లాలూప్రసాద్‌యాదవ్, అవినీతి కుమారుడు, వంకరబుద్ధి శరద్‌పవార్, టింకర బుద్ధి స్టాలిన్లు లెనిన్లు ఉన్నారు.

దేశంలో నిరుద్యోగం ఉంది. ద్రవ్యోల్బణం ఉంది. ఉగ్రవాదం, అవినీతి ఉంది. 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెసుకు బాధ్యత ఏమీ లేదా?

ఖలిస్తాన్ వేర్పాటువాదులకు కాంగ్రెసు మద్దతు నివ్వటమేమిటి? కాంగ్రెసు పార్టీ పనిచేస్తున్నది ఇండియా కోసమా? పాకిస్తాన్ కోసమా?

ఉత్తరప్రదేశ్‌లో వృద్ధిరేటు గణనీయంగా (10%) పెరగడానికి యోగి ఆదిత్యనాథ్ కారణం కాదా? ఏపీ తెలంగాణ, ఢిల్లీ ప్రభుత్వాలు ఎందుకు దివాలా తీశాయి? బెంగాల్ ఎందుకు శవాల దిబ్బగా మారింది?

ఇండియాలో బూటకపు ప్రజాస్వామ్యం ఉంది అంటారు కమ్యూనిష్టులు. మరి చైనా, మయన్మార్ లాగా నియంతృత్వం మంచిదా? ఒక సంవత్సరం పెగాసస్ అన్నారు– మరొక సంవత్సరం ఆదాని అన్నారు, ఎప్పుడూ ఏదో ఒక అల్లరి –పార్లమెంటు నడవదు–ప్రజల ధనంతో విమానాలలో తిరుగుతుంటారు. డెమోక్రసీ – మాబోక్రసీ ఈ రెండింటికీ తేడా ఉంది. మనం బ్రిటీషు వాడిచేత పాలింపబడడానికే పుట్టాము అనుకునేవారు నేటికీ ఉండటం విచిత్రంగా లేదూ?! భారతీయులు స్వాతంత్ర్యాన్ని నిలుపుకోలేరు అన్నది ఎవరు? చర్చిల్ కదూ!

జాతీయ సమైక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం, నిర్మాణాతక దృక్పథం కాకుండా పరస్పర నిందారోపణలు, ఆత్మహత్యా సదృశం అని నాయకులూ, మీడియా గుర్తించాలి.

అండమాన్స్ వెళ్లి స్వతంత్ర వీరసావర్కర్ స్మారక చిహ్నాన్ని బద్దలుకొట్టి తన ఘనకార్యాన్ని సోనియా గాంధీకి విన్నవించి మెప్పు పొందాడు మణిశంకర్ అయ్యర్ అనే తమిళనాడు కాంగ్రెసు నాయకుడు.

మరో కాంగ్రెసు నాయకుడు పి. చిదంబరం, ఆయన కొడుకు కార్తి చిదంబరం దేశాన్ని దోచి మొత్తం ధనం వర్జిన్ ఐలెండ్స్ వంటి చోట్లకు తరలించారు. వీరు క్రైస్తవులు. అందుకని సోనియా గాంధీకి సన్నిహితులు హితులు. తర్వాతి కాలంలో వీరిని అరెస్టు చేసి జైలులో ఉంచారు. నేషనల్ హెరాల్డ్ కుంభకోణంలో మోతీలాల్ ఓరా, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటివారు ప్రధాన ముద్దాయిలు. ఓరా చనిపోగా సోనియా, రాహుల్ గాంధీలు బెయిల్ మీద తిరుగుతున్నారు. ఇదీ నేటి కాంగ్రెస్ పార్టీ కథ!

'సోనియా హయాంలోనూ 20 లక్షల కోట్లు విలువైన ఆర్థిక స్కాంలు జరిగాయి' అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బోఫోర్స్, బొగ్గు, హెలికాప్టర్‌లు, సబ్ మెరీన్ కొనుగోళ్లు... ఇలా ఒకటేమిటి భూమి, పాతాళం, ఆకాశం అన్నీ అవినీతిమయమే. రాహుల్ గాంధీకి లండన్ హౌజ్ ఎవరు బహూకరించారు? ఎందుకు? ఇదొక రక్షణ శాఖలోని కొనుగోళ్ల స్కాం. ఇదిగో ఈ నేరాల నుండి తప్పించుకొనే నిమిత్తం దాణా అవినీతి చేసిన లాలూ ప్రసాద్ యాదవ్, శారదా చిట్‌ఫండ్ 20 లక్షల కోట్లు కుంభకోణంలో నేరస్థురాలు మమతా బెనర్జీ వంటి వారంతా జతకట్టారు. ఎందుకు? తమ పాపాల పుట్టలను అవినీతి చిట్టాలను దాచుకోవడం కోసం.

అశోక్ గెహ్లోత్

చైనాతో రాహుల్ గాంధీ రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాడు (2006). ఫలితంగా రాజీవ్ గాంధీ ఫౌండేషన్ నిధులు సంపాదించుకోవడంతో బాటు టిబెట్టు స్వతంత్ర దేశంగా ప్రకటించాలని ఇండియాలో బౌద్ధులు ఆందోళన చేస్తే వారిని అణచి వేయాలి అని చైనాతో ఒప్పందం చేసుకున్నాడు. ఇదీ ఈ రాహుల్ అనే అమూల్ బేబీ నిజస్వరూపం. ఇతని పేరు రాహుల్ విన్సీ. రోమన్ కాథలిక్ క్రిస్టియన్. నేతాజీ సుభాష్ చంద్రబోస్, దీనదయాళ్ ఉపాధ్యాయ, శ్యామప్రసాద్ ముఖర్జీ, రాజేశ్ పైలట్, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, లాల్ బహదూర్ శాస్త్రివి సహజ మరణాలు కావు. మరి ఆ అదృశ్య హస్తం ఎవరిది?

ఇప్పుడు చెప్పండి!

కాంగ్రెసు పార్టీని ప్రజలు నిషేధించాలా? వద్దా? 1980వ దశకంలో రాంలాల్ అనే గవర్నర్ను అడ్డంపెట్టుకొని చట్టబద్ధంగా ఎన్నికైన ఎన్.టి. రామారావు ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ బర్తరఫ్ చేయించడం గుర్తుందా? ఇదీ వీరి ప్రజాస్వామ్య అభిమానం.

1947 నుండి 2023 వరకు గల కాంగ్రెసు చరిత్ర మొత్తం అవినీతి భరితంగా విదేశీ సంతుష్టీకరణ విధానాలతో సాగింది. వీరికి మాఫియా గాంగ్స్, స్మగ్లర్లు, అంతర్జాతీయ ఉగ్రవాదులు, రెడ్ డైరీ కాదర్లు మద్దతునిస్తున్నారు.

భారత ప్రధాని నరేంద్రమోదీ 28 జులై రాజస్తాన్‌లోని ఒక సభలో మాట్లాడుతూ "రెడ్ డైరీ చిట్టా విప్పితే గెహ్లోత్ ప్రభుత్వం వీధిన పడుతుంది" అన్నాడు. ఇప్పుడు ఎర్రడైరీ నుంచి వాస్తవ చరిత్రలోకి వద్దాం.

2014 మేలో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు గార్డియన్ పత్రిక (లండన్) సంపాదకీయంలో ఈ వాక్యాలు రాసింది.

"1947 నుండి ఇప్పటి వరకు భారతదేశాన్ని పరోక్షంగా మనమే పాలిస్తూ వచ్చాం. ఇప్పుడు భారతీయులు పాలించుకోవడం మొదలుపెట్టారు". ★

పుస్తకమంటే మస్తిష్కం


సురవరం

మాడపాటి

రంగారెడ్డి

'గ్రంథాలయోద్యమం అంటే ఏమిటో నాకు బాగా తెలుసు. ఈ విషయంలో బెంగాల్ నుంచి అనుభవం సంపాదించాను. గ్రంథాలయం అంటే విప్లవ సంఘం. విప్లవాన్ని మించింది గ్రంథాలయం' అన్నారు బ్రిటీష్ హోం సెక్రటరీ ఆర్మ్ స్ట్రాంగ్.

పుస్తకం మంచి నేస్తం. ఊహలకి రెక్కలు తొడిగి నిన్నటి చరిత్రలోకి రేపటి భవిష్యత్తులోకి తొంగి చూసి రావచ్చు. ఒక్క మనిషే ఎన్నో జీవితాల్ని అనుభవించ వచ్చు. పుస్తకంలో వేరు వేరు పాత్ర లుంటాయి. వాటి బంధాల్నీ, భావోద్వేగాల్ని, జీవన పోరాటాల్నీ చదువుతున్నంతసేపూ మనని మనం మరిచిపోయి ఆ పాత్రలతో మమేకమైపోతాం.

ఏ మతమూ సొంత భాషను సృష్టించుకోలేదు. వాస్తవంగా మతానికి భాష లేదు. ప్రజల భాషలనే తాము సొంతం చేసుకున్నారు. భారత ముస్లింలు ముఖ్యంగా ఉత్తర, దక్షిణ భారత ముస్లింలు ఉర్దూను తమ భాషగా నిర్ణయించారు. అందువల్ల దానిని బోధన, రాజకీయ, న్యాయాలయాల భాషగా చేశాడు నిజాం. బెంగాల్ ముస్లింకు ఉర్దూ భాష రాదు. వారు బంగ్లాభాషను ప్రేమిస్తారు, తిరుగుబాటు చేసి పాకిస్తాన్ నుండి విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పరచుకున్నారు. ఇతర దేశాల ముస్లింకు ఉర్దూ భాష ఉందని కూడా తెలియదు. ఉర్దూను ఇస్లాంకు అంటకట్టడం ఓ రాజకీయ కుట్ర.

నిజాం నవాబు ఇస్లాం సంవత్సరాన్ని హిజ్రీని రాజకీయ సంవత్సరం చేశాడు. ప్రధాన ముస్లిం దినాలను సెలవులుగా ప్రకటించారు. ముస్లింల నమాజు దినం శుక్రవారం సెలవు. మొహరం సందర్భంగా సుదీర్ఘ సెలవులు. రంజాన్ మాసంలో ఒంటిపూట ఆఫీసులు. రంజాన్ సందర్భంగా తిను బండారాలు కనిపించనీయరాదు. హోటళ్లకు, మిఠాయి దుకాణాలకు నల్లని తెరలు విధిగా వేయాలి. మసీదుకు వంద గజాలు అటు, వంద గజాలు ఇటు బాజాలు మోగించరాదు. అది దేవునిసేవ, పెళ్లి ఊరేగింపు, శవయాత్ర. ఏదైనగాని ఈ నిబంధన పాటించాల్సిందే. లేకుంటే శిక్షాస్మృతి ప్రకారం అది నేరం అవుతుంది. శిక్ష పడుతుంది. దీన్యాత్ అనే మత విషయకమయిన పీరియాడ్‌ను విద్యాలయాల్లో ప్రవేశ పెట్టి, ఖురాన్ బోధించేవారు.

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

కార్వే పండితుని అధ్యక్షతన నవంబర్ 11, 1922 ఏర్పాటైన నిజాం రాష్ట్ర సంఘ సంస్కరణ సభలో తెలుగుకు జరిగిన అవమానంతో ఆ మరునాడు టేకుమాల రంగారావు ఇంటిలో 11 మందితో 'ఆంధ్రజన సంఘం' ప్రారంభమైంది. కొద్ది రోజుల్లోనే అనేక చోట్ల దాని శాఖలు ఏర్పడ్డాయి. సమావేశాలు, ఉపన్యాసాలతో తెలుగు వారిలో ఉత్సాహం వెల్లివిరిసింది. హనుమకొండలో జరిగిన ప్రతినిధుల సభ, ఈ సంఘం ద్వారా లఘు పుస్తకాలు ప్రచురించాలని నిర్ణయించింది. రాజకీయాల జోలికి పోకుండా సంస్థ జాగ్రత్త వహించింది. అయినా నిజాం ప్రభుత్వం సహించలేదు. ఆంధ్రజన సంఘం స్ఫూర్తితో సూర్యాపేటలో ప్రారంభమైన 'ఆంధ్ర విజ్ఞాన వికాసిని' గ్రంథాలయాన్ని మూయించారు. అనుమతి లేనిదే గ్రంథాలయం నడపరాదని సర్కార్ ఆదేశించింది. సర్కారువారి దప్తరములలో, ఆఫీసులలో వ్యవహారమంతయు ఉర్దూలో ఉండగా చచ్చిపోయిన తెలుగును బైటికి గుంజవలసిన పనిలేదు" అంటూ సిరిసిల్ల గ్రంథాలయాన్ని తాహశీల్దారు మూయించి వేశాడు.

ఆంధ్రోద్యమం ప్రారంభమయ్యాక తెలంగాణ ప్రజలలో ధైర్యం, ఉత్సాహం కలిగాయి. గ్రంథాలయాలు స్థాపించారు. తెలంగాణలో గ్రంథాలయమంటే పుస్తకాలు ఉండే స్థలం మాత్రం కాదు..అది చైతన్య నిలయం. ప్రజలు ఒకచోట చేరడానికీ వివిధ విషయాలు చర్చించడానికి, కార్యక్రమాలు రూపొందించడానికీ ఉపకరించే స్థలం! అందుకే గ్రంథాలయం అంటే నిజాం బెదురు. ఏదో ఒక కారణం చూపి వాటిని మూయించాడు.

మడికొండ (వరంగల్ జిల్లా) ఆంధ్ర గ్రంథాలయం ఏర్పాటైంది. అందుకు ప్రభుత్వ అనుమతి అవసరమని పోలీసు పటేలు పట్టుబట్టాడు. కార్యదర్శి అది అవసరం లేదన్నాడు. గ్రంథాలయం నిర్వహణ కష్టమైంది. ఇది ఇలా ఉండగా కోర్టు నుండి ఓ లేఖ వచ్చింది.

"ప్రతిరోజూ సదరు లైబ్రరీకి పుస్తకములు, పత్రికలు చదువుకొనగలందులకు జనులు వచ్చుచున్నారు. మరిన్నీ ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, ముషీర్ దక్కన్ వగైరా పత్రికలు వస్తూ ఉన్నవి. హాలు-ప్రస్తుతం-సదరు లైబ్రరీ ఖాయం చేయుటకు, యే మహద్మ - డిపార్టుమెంటు నుండి అయినా (హుకుం) - అనుమతి పొంది ఉన్నారా? (ఆగరు) ఒకవేళ పొందకున్నట్లయితే -(ఫేరన్) - వెంటనే పొంద వలసింది. (కెంకె)-ఎందుకనగా (అక్సరు) తరచు మజహబీ మతపు - వార్తలతో జగడాలు అవుతూ ప్రాణహాని కూడా కలుగుతూ ఉన్నది. కాబట్టి మరొక హుకుం వరకూ గ్రంథాలయం మూసి ఉండవలెను". అని దాని సారాంశం.

మహిళలకు తెలుగులో విద్య బోధించాలని మాడపాటివారు తమ ఇంట్లోనే పాఠశాల నడిపారు. అందులో వారి భార్య మాణిక్యమ్మ సహా ఏడుగురు మహిళలు ఉన్నారు. వారిని మెట్రిక్యులేషన్‌కు సిద్ధం చేశారు. ఆ మహిళలను మెట్రిక్యులేషన్ పరీక్షకు బ్రిటిష్ ఆంధ్రాలోని ఒక విశ్వవిద్యాలయాన్ని అనుమతించవలసిందిగా కోరారు. ఆ విద్యాలయం "మాకు దేశీయ సంస్థానాలతో సంబంధం లేదు" అని తెలియచేయడంతో చివరకు మహారాష్ట్రలోని కార్వే

విద్యాలయం ఈ మహిళల కోసం ప్రత్యేకంగా తెలుగు విభాగం ప్రారంభించి, తెలుగులో పరీక్షలు నిర్వహించి డిగ్రీలు ప్రదానం చేసింది.

తెలంగాణలో తెలుగు భాషా అభివృద్ధి ప్రచారానికి 'అణా గ్రంథమాల' (ఏ పుస్తకమైనా అణా'.. ఆరు పైసలు) పేరుతో కేసీ గుప్తా ఆధ్వర్యంలో ప్రచురణ సంస్థ ప్రారంభమైంది. వెల్దుర్తి మాణిక్యాలరావు, గుండవరం హనుమంతరావు సంపాదకులుగా ఉన్నారు. 'ఆంధ్ర భాషా ప్రచారం బాగా జరగాలి. అత్యధిక సంఖ్యలో ప్రజలు మా గ్రంథాలను చదవి, విజ్ఞానాన్ని ఆర్జించాలి" అనేదే వారి లక్ష్యం. రమారమి ఎనభై పేజీలు గల పుస్తకాన్ని గుడ్డిదీపం వెలుగులో చదువుకునే వారు పుస్తక ప్రియులు.

ఈ సంస్థ ప్రచురించిన 'వీర సావర్కర్ జీవిత చరిత్ర'ను ప్రభుత్వం నిషేధించింది. వెల్దుర్తి మాణిక్యరావు 'రైతు' పుస్తకాన్ని రాసి ముద్రించగా,

లో బేజారు

(జనవరి 21, 1940) నిజాం నిషేధించాడు. ఆ పుస్తకం వల్ల రైతుల్లో అశాంతి, తిరుగుబాటు వస్తుందని వాదన లేపాడు. సాధారణంగా ఓ పుస్తకాన్ని నిషేధించాలంటే హోం శాఖ ఆదేశం చాలు. కానీ రైతు విషయలో నిజాం సర్కార్ అసాధారణ పద్ధతిని అవలంబించింది. 'ఫర్మానా' (ఉత్తరువు) జారీతో పుస్తకాన్ని నిషేధించింది. అణాకు లభించే ఈ పుస్తకం అంటే ప్రభుత్వానికి ఇంత భయం. రైతు సోదరులారా! నిద్రించుటకు ఇది సమయం కాదు. బద్ధకమునకు ఇది అదనుకాదు. బద్ధకంకణులై కార్యదీక్ష బూనుడు. విజయలక్ష్మి మిమ్ములను తప్పక వరించును. స్వాతంత్ర్యమాల మీ కంఠమునలంకరించగలదు. అప్పుడు మిమ్ముగన్న ఆంధ్రమాత సంతోషాతిశయమున ఆనందబాష్పములు రాల్చగలదు' మాణిక్యరావు రాసిన మాటలు ఆ ప్రభుత్వానికి విప్లవ వాఖ్యలుగా అనిపించాయి. నిజాంకు విశ్వాస పాత్రులుగా ఉన్న రైతుల గుండెల్లో ఈ పుస్తకం క్రాంతి బీజాలు వెదజల్లుతాయని వణికి పోయింది ప్రభుత్వం. నిజాం స్వయంగా ఫర్మానా జారీ చేసి ఈ పుస్తకాన్ని నిషేధించడాన్ని బట్టి, ఈ పుస్తకాల రాతలకు ప్రభుత్వం ఎంతగా భయపడిపోయిందో అర్థమవుతుంది. 'రైతు' పుస్తకానికి కొండా వెంకట రంగారెడ్డి (మాజీ ఉప ముఖ్యమంత్రి) పీఠిక రాస్తూ,'దీనిని చక్కగా చదివి, ఇందులోగల సమస్యలను గ్రహించిన పక్షమున రైతు తన ప్రాపంచిక, పారమార్థిక, రాజకీయ బాధ్యతలను తెలిసికొని, తన ఆర్థికస్థితిని బాగుపరచుకొని, స్వశక్తిపై ఆధారపడి ఆత్మ గౌరవమును కాపాడుకొను అవకాశమును పొందగలడు' అని పేర్కొన్నారు.

మహిళలకు తెలుగులో విద్య బోధించాలని మాడపాటి వారు తమ ఇంట్లోనే పాఠశాల నడిపారు. అందులో వారి భార్య మాణిక్యమ్మ సహా ఏడుగురు మహిళలు ఉన్నారు. వారిని మెట్రిక్యులేషన్‌కు సిద్ధం చేశారు. ఆ మహిళలను మెట్రిక్యులేషన్ పరీక్షకు బ్రిటిష్ ఆంధ్రాలోని ఒక విశ్వవిద్యాలయాన్ని అనుమతించ వలసిందిగా కోరారు. ఆ విద్యాలయం "మాకు దేశీయ సంస్థానాలతో సంబంధం లేదు" అని తెలియచేయడంతో చివరకు మహారాష్ట్రలోని కార్వే విద్యాలయం ఈ మహిళల కోసం ప్రత్యేకంగా తెలుగు విభాగం ప్రారంభించి, తెలుగులో పరీక్షలు నిర్వహించి డిగ్రీలు ప్రదానం చేసింది.

'అణా గ్రంథమాల' ప్రచురణ రంగంలో ఆనాడు ఒక విప్లవాన్ని తెచ్చింది. నూరు పుస్తకాలు ఒకేసారి కొన్నవారికి అయిదు రూపాయలకే ఇచ్చేవారు.అధిక పేజీలు గల పుస్తకాలను అణాకు చొప్పున ఎలా అందించారో అర్థం కాదంటారు దాశరథి.

ఈ సంస్థ ప్రచురించిన 'నెహ్రూ జీవిత చరిత్ర'కు బూర్గుల రామకృష్ణారావు పీఠిక, 'హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణలు' పుస్తకానికి సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణరావు, మందుముల నరసింగరావు పరిచయవాక్యాలు రాశారు. ఉమ్మెంతుల కేశవరావు, సురవరం ప్రతాపరెడ్డి కలిసి 'జాగీరులు' పుస్తకం రాశారు. 'ఖాదీ' అనే పుస్తకానికి మాడపాటి హనుమంతరావు పీఠిక సమకూర్చారు. తమ ఇరవై నాలుగో పుస్తకంగా "కాళోజీ కథలు" ముద్రించారు. సురవరం ప్రతాపరెడ్డి "మొగలాయి కథలు" రెండు భాగాలుగా ప్రచురించింది.

ముఖ్దూం మొహియుద్దీన్ కవితా సంపుటిని ప్రచురించిన గౌరవం ఈ 'అణా గ్రంథమాల'కే దక్కుతుంది. ఆయన కలంలో వాడి గళంలో వేడి చిన్నతనం లోనే ప్రవేశించింది. ఆయన కులమతాల కతీతుడు. యుద్ధ వ్యతిరేకత, శాంతి కాముకత ఆయన ధ్యేయాలు. ఆయన కవితలను దాశరథి తెలుగులోకి అనువదించారు. మచ్చుకు దడదడలాడే గుండెల శబ్దం వినిపిస్తుంది

అంధకారమున పదముల వాదం వినపడుతోంది
ఎవరో! ఎవరో పిలిచే పిలుపు వినపడుతోంది
భవితవ్యమదే! బహు వేగంగా ఇటు వస్తుంది
ఇటు వస్తుంది, ఇటు వస్తుంది, ఇటు వస్తుంది.

అణా గ్రంథాల వలన నాటి రచయితలలో ఎక్కువమంది ప్రభావితమై తమ కథలలో ఈ విషయాన్ని తెలియజేశారు. మచ్చుకు ఓ కథ. బెల్లంకొండ నరసింహాచార్యులు "సియాసీ సభలు" అనే పేరుతో కథ రాశారు.ఆయన కష్టకాలంలో ఊరిను ఆదుకోవడమే గాక, హరికథలు చెప్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ముఖ్యంగా రంగంపేట, జోగిపేట, అందవోలు, టేకుమళ్ల, పొట్లం చేరు, బిక్కనూరు ప్రజలను సమాయత్తం చేయించి యాసియాసి సభలకు యోచన చేస్తున్నాడు. "సియాసి సభలంటే" నిజాం రక్కసి ఫర్మానాలను ధిక్కరించే వ్యూహము. "ధిక్కరించి బతుకుతామా" "బతికినన్ని దినాలైనా చాలు" ఊరూవాడ కదిలితే మనమే గెలుస్తాం అన్నారు అయ్యవారు. ★



రామాయణంలో వ్యూహాత్మక సంస్కృతి

సంస్కృతంలో వెలువడిన మహాకావ్యాలలో మొదటిది వాల్మీకి రామాయణం కావడంతో దానిని 'ఆది కావ్యం'గా అభివర్ణిస్తారు. వేల ఏళ్ల కింద రచించిన ఈ గ్రంథం వైవిధ్యభరితమైన ఆదర్శ జీవిత విలువలను అందిస్తుంది. అయితే, వాల్మీకి రామాయణంలోని వ్యూహాత్మక కోణంపై సమాజం శ్రద్ధ వహించలేదు. రాముడిని ఆదర్శ కుమారుడిగా, భర్తగా, రాజుగా అభివర్ణించేవారే ఎక్కువగా కనిపిస్తారు తప్ప ఆయన వ్యూహాత్మక ఆలోచనలను వెలుగులోకి తెచ్చినవారు బహు తక్కువ.



కౌటిల్యుని ముందు కాలంలోని వ్యూహాత్మక ఆలోచనా/ రచన సంప్రదాయంలో రామాయణ స్థానం చెప్పుకోదగినది. సమకాలీన అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతం (ఐఆర్‌టి) ఐరోపా కేంద్రంగా, యధాతథ స్థితిని సమర్థిస్తూ, అందరినీ కలుపుకుపోదు. ఇందులో భారతీయ విజ్ఞానానికి పాశ్చాత్య మేధావులు చోటు కల్పించలేదు. అయితే, భారతీయ మేధావి, పండితుడు అయిన బినయ్‌కుమార్ సర్కార్ అంతర్జాతీయ సంబంధాలలో భారతీయ దృక్పథం అన్న అంశాన్ని అధ్యయనం చేసి, 1919లో అంతర్జాతీయ సంబంధాల పట్ల భారతీయ వైఖరి అన్న అంశంపై 'హిందూ థియరీ ఆఫ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్' అన్న ఇతివృత్తంతో 'అమెరికన్ పొలిటికల్ సైన్స్ రివ్యూ' అన్న పత్రికలో వ్యాసాన్ని ప్రచురించి, చర్చను ప్రారంభించాడు. అనంతరం కాలంలో వి.రామచంద్ర దీక్షితార్, జార్జ్ మొడెల్‌స్కీ, జిటి డేట్, ఆర్ఎస్ యాదవ్, కౌశిక్ రే, అరుణా నార్లికర్, అమృతా నార్లికర్, ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ సహా పలువురు ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లారు. డా॥ వివేక్ కుమార్ మిశ్రా ఫిబ్రవరి 2023లో 'ఇండిక్ పరస్పెక్టివ్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్' అన్న పుస్తకాన్ని సంకలనం చేయడం ఈ దిశలో ఒక నిర్మాణాత్మక చర్యనే చెప్పాలి. 'రామాయణ్ మే సామరిక్ సంస్కృతి: అంతర్‌రాష్ట్రీయ సంబంధోంకా ఇండిక్ సిద్ధాంత్' అన్న పేరుతో పుస్తకాన్ని రచించి డాక్టర్ అనూప్ కుమార్ గుప్తా ఈ భావనను మరింత ముందుకు తీసుకువెళ్లడం అభినందనీయం.

'వ్యూహాత్మక సంస్కృతి' అన్న భావన జాతీయ భద్రతకు సంబంధించింది. భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారతీయ వ్యూహాత్మక అంశాల సైద్ధాంతిక, ఆచరణాత్మక కోణాలపై పని సాగింది. అయితే, మేధావులు మన ప్రాచీన సాహిత్యంలో 'వ్యూహాత్మక సంస్కృతి' అధ్యయనానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వలేదు. సాధారణంగా రామాయణాన్ని మతపరమైన, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహితీ, సామాజిక కోణాల నుంచి చూసి అర్థంచేసుకుంటారు. కానీ, అది కూడా ముఖ్యమైన వ్యూహాత్మక అంశాలు గల గ్రంథం. ఈ కీలక కోణానికి మేధావులు, పండితులు ఎప్పుడూ ప్రాముఖ్యతనిచ్చి, ఆవైపుగా దృష్టి పెట్టలేదు. డా॥అనూప్ కుమార్ గుప్తా రచించిన ఈ పుస్తకం, రామాయణంలో వ్యూహాత్మక సంస్కృతికి సంబంధించిన సమగ్ర విశ్లేషణ అని చెప్పవచ్చు.

రాముడి వ్యూహాత్మక ఆలోచన రాజకీయ, సైనిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక పద్ధతులను ప్రతిఫలిస్తుంది. ఇందుకు భిన్నంగా రావణుని ఆలోచన కేవలం భౌతికవాదం, సైన్యంపై ఆధారపడినట్టు కనిపిస్తుంది. రాముడి వ్యూహాత్మక ఆలోచనలో న్యాయం, ప్రజా సంక్షేమం కోసం శక్తిని ఉపయగించడం, ధర్మాన్ని కాపాడేందుకు యుద్ధం చేయడంలో ఎటువంటి సంకోచం ఉండదు.

రామాయణంలోని వ్యూహాత్మక అంశాన్ని విశ్లేషించడం అన్నది భారతీయ అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత అంతర్జాతీయ సిద్ధాంతం ఐరోపా కేంద్రంగా ఉంటూ, ఐరోపా విలువలు, మూల సూత్రాలకు ప్రాముఖ్యతను ఇస్తున్నది. దీనికి ప్రధాన కారణం భారతీయ మేధావులు తమదైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించే దిశగా పని చేయకపోవడమే. ప్రస్తుత అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంత వర్ణపటం నుంచి ఖించి, దానిని మరింత సమగ్రం, సమ్మిళితం చేయడమే కాక అధికారం, దానికి సంబంధించిన అంశాలపై భారతీయ అవగాహనను అభివృద్ధి చేసేందుకు ఈ పుస్తకం తోడ్పడుతుంది.

ఈ పుస్తకాన్ని తొమ్మిది అధ్యాయాలుగా విభజించారు. తొలి అధ్యాయం వ్యూహాత్మక సంస్కృతికి సంబంధించిన వివిధ అంశాలను, మహా వ్యూహాన్ని (గ్రాండ్ స్ట్రాటజీ) గురించి చర్చించడంతోపాటు పాశ్చాత్యేతర అంతర్జాతీయ సిద్ధాంతాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను, ప్రత్యామ్నాయంగా భారతీయ సిద్ధాంతాన్ని అభివృద్ధి ఎలా చేయాలన్న అంశం గురించి వివరణాత్మకంగా విశదీకరిస్తుంది. రెండవ అధ్యాయంలో, సమకాలీన భారతదేశంలో వ్యూహాత్మక సంస్కృతిపై ప్రసంగాలను విస్తృతంగా విశ్లేషించి, చర్చించారు. మూడవ అధ్యాయంలో, ప్రాచీన భారతదేశ వ్యూహాత్మక సంస్కృతిపై సమగ్ర విశ్లేషణను ఇచ్చారు. ఆ తరువాతి అధ్యాయాలు రామాయణంలో వ్యూహాత్మక సంస్కృతి, భౌగోళిక వ్యూహాత్మక పర్యావరణంతోపాటుగా రావణుడి పాలనలో లంక అస్థిర విస్తరణను గురించి చర్చిస్తాయి. ఐదవ అధ్యాయంలో రావణుని వ్యూహాత్మక ఆలోచనల స్వభావాన్ని, ఆరవ అధ్యాయంలో రావణుని వ్యూహాత్మక ఆలోచనల విశ్లేషణను అందించారు. ఏడవ అధ్యాయంలో రాముడి వ్యూహాత్మక ఆలోచనలను చర్చించి, ఎనిమిదవ

అధ్యాయంలో వాటిని విశ్లేషించారు. చివరి అధ్యాయంలో రామాయణంలోని వ్యూహాత్మక సంస్కృతి హేతుబద్ధతను చర్చిస్తూ, అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతంలో భారతీయ దృక్పథాన్ని నెలకొల్పడంలో రామాయణాన్ని వ్యూహాత్మకంగా అధ్యయనం చేయడం ఎందుకు ఉచితమో వివరించారు.

కనుక, ఈ పుస్తకం ప్రధానంగా రామాయణంలోని వ్యూహాత్మక సంస్కృతి, మహావ్యూహంపై దృష్టి పెడుతుంది. రచయిత రామాయణంలోని రెండు వ్యూహాత్మక సంస్కృతులకు సంబంధించిన రెండు రూపావళుల గురించి విస్తృతంగా వివరించారు. ఒకవైపు రాముని వ్యూహాత్మక సంస్కృతి నమూనా, మరొకవైపు రావణుని వ్యూహత్మక సంస్కృతి ప్రతిరూపం కనిపిస్తాయి. వ్యూహాత్మక ఆలోచన, వ్యూహాత్మక ప్రవర్తనలలో రామ, రావణుల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. రాముడి వ్యూహాత్మక సంస్కృతిలో మూల విలువ ఆధ్యాత్మిక అద్వైత భావం కాగా, రావణుని వ్యూహాత్మక సంస్కృతికి పునాది భౌతికవాదం. రాముని ఆలోచనలో ఆదర్శవాదం, యదార్థత మధ్య అద్భుతమైన సమతుల్యత కనిపిస్తుంది. కానీ రావణుని ఆలోచనలో దూకుడుతో కూడిన వాస్తవికత లేదా యదార్థత మాత్రమే ఉంటుంది.

రాముడి వ్యూహాత్మక ఆలోచన రాజకీయ, సైనిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక పద్ధతులను ప్రతిఫలిస్తుంది. ఇందుకు భిన్నంగా రావణుని ఆలోచన కేవలం భౌతికవాదం, సైన్యంపై ఆధారపడినట్టు కనిపిస్తుంది. రాముడి వ్యూహాత్మక ఆలోచనలో న్యాయం, ప్రజా సంక్షేమం కోసం శక్తిని ఉపయోగించడం, ధర్మాన్ని కాపాడేందుకు యుద్ధం చేయడంలో ఎటువంటి సంకోచం ఉండదు. భిన్నంగా రావణుడు ఆలోచనలో అధికారమనేది పెత్తనం చెలాయించేందుకు, విస్తరణకు, ఇతరులను అణచివేసేందుకు ఉపయోగించడం కనిపిస్తుంది. కనుక, రాముడి భావజాలం, రావణుడి భావజాలానికి మధ్య ఉన్న తేడాని, ధర్మం, అధర్మం మధ్య ఉన్న వ్యత్యాసంగా చూడవచ్చు. రాముడి, రావణుడి వ్యూహాత్మక ఆలోచన, వ్యూహాత్మక ప్రాధాన్యతల గురించి ఈ పుస్తకంలో అద్భుతంగా వివరించారు.

రామాయణ గ్రంథాన్ని చదవడం, వ్యూహాత్మకంగా అధ్యయనం చేయడం ద్వారా భారతీయ విజ్ఞాన సంప్రదాయంలోని వ్యూహాత్మక రచన, సంస్కృతి వంటి కీలకమైన అంశాన్ని పరిశీలించి, అందించడంలో పుస్తక రచయిత చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం.

(– ఆర్గనైజర్ నుంచి)

ఇదే రకం జిహాద్?

ఉడిపి పారామెడికల్ కాలేజీ ఉదంతం మీద మొత్తానికి పోలీస్ యంత్రాంగం ఒక అడుగు ముందుకు వేసింది. సాటి విద్యార్థినిని అసభ్య చిత్రాలను తీసి బహిరంగం చేసినందుకు ముగ్గురు అమ్మాయిల మీద జూలై 27న మాల్పే పోలీసులు కేసు నమోదు చేశారు. నేత్ర జ్యోతి అనే ఆ సంస్థలో ఆ దుర్మార్గం జరిగిన సంగతిని సంచాలకులు రష్మి కృష్ణప్రసాద్ అంగీకరించినట్టు పోలీసులు చెప్పారు. షబనాజ్, అల్ఫియా, అలీమా అనే ముగ్గురు విద్యార్థినులపై కేసు నమోదైంది. ఇందులోని దారుణం ఏమిటంటే, ఈ ముగ్గురు ముస్లిం యువతులు, హిందూ యువతుల అసభ్య చిత్రాలు తీసి తమ వారికి ఎవరికో పంపించారు. ఈ సంగతి తెలిసిన ఒక బాధితురాలు ఆ ముగ్గురిని నిలదీస్తే సరదా కోసం తీసినట్టు వారు కొట్టిపారేశారు. ఆ ముగ్గురు విద్యార్థినులు సంస్థ యాజమాన్యం దగ్గర తమ తప్పుని ఒప్పుకున్నారు కూడా. జూలై 19న ఈ వివాదం బయటకు పొక్కడం, సామాజిక మాధ్యమాలలో హిందూ సంఘాలు ధ్వజమెత్తడం జరిగాయి. దానితో యాజమాన్యం ఆ ముగ్గురిని సంస్థ నుంచి సస్పెండ్ చేసింది. ఇద్దరు హిందూ యువతులు స్నానాల గదిలో ఉండగా ఈ ముస్లిం యువతులు ఫొటోలు తీశారు. దానితో ఈ ముగ్గురు యువతులు హిందూ యువతుల ఫొటోలు తీయడమే పనిగా పెట్టుకున్నారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. స్నానాల గదిలో కెమెరా ఏర్పాటు చేసి మరీ ఆ చిత్రాలు తీయడ మంటే సాధారణ విషయంగా పరిగణించడం సాధ్యం కాదని చాలామంది అభిప్రాయం.

నిజానికి ఈ దుర్మార్గానికి పాల్పడిన ముగ్గురు యువతులను పట్టించుకోకుండా, ఈ విషయం మీద సామాజిక మాధ్యమాలలో పోరాడుతున్న వారిని పోలీసులు వేధిస్తున్నారన్నది ఆరోపణ. నిందితులుగా చెబుతున్న ఆ ముగ్గురు విద్యార్థులను యాజమాన్యం సస్పెండ్ చేసిందనీ, నిజానికి ఈ గొడవ సామాజిక మాధ్యమాలలో హిందూ సంఘాలు రగడ సృష్టించడంతో పెద్దదయిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఇలా వేధింపులకు గురైన వారిలో రష్మి సామంత్ ఒకరు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూత్వ వాదుల నోళ్లు నొక్కడానికి ప్రయత్నిస్తున్నదని ఆమె ట్వీట్ చేశారు. ఉడిపి బీజేపీ ఎమ్మెల్యే ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు కూడా. రష్మి సామంత్ హిందూ అనుకూల ముద్రతో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్ష పదవిని కోల్పోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కాంగ్రెస్, కుహనా లౌకికవాదుల హిందూ ద్వేషం గురించి ఆమె మాట్లాడుతున్నారు. ఇలా ఉండగా జూలై 28న బీజేపీ నాయకురాలు శకుంతలను కూడా పోలీసులు అరెస్టు చేసినా, ఆమెకు వెంటనే బెయిల్ లభించింది. ఇలాంటి దుర్ఘటన మీ ఇంట్లోనే జరిగితే మీ స్పందన ఏమిటి అని ఆమె నేరుగా ముఖ్య మంత్రిని ఉద్దేశించి వెలువరించిన ట్వీట్ రగడకు కారణమైంది.

రాష్ట్ర, ఉడిపి జిల్లాస్థాయిలో బీజేపీ నాయకులు ఈ అంశం మీద ఆందోళనలకు సిద్ధమయ్యారు. ఆ ముగ్గురు ముస్లిం యువతుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బీజేపీ ఉడిపి జిల్లాశాఖ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ప్రత్యేక దర్యాప్తు బృందంతో ఈ ఘటన మీద దర్యాప్తు చేయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం ఈ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన విమర్శించారు. ఆ ముగ్గురు ముస్లిం యువతులతో పాటు మరొక ఇద్దరు అబ్బాయిలు కూడా ఈ వివాదంలో ఉన్నారని నాయక్ చెప్పారు. తాము కేశాలతో సహా తనువంతా బుర్ఖాతో, హిజాబ్‌తో కప్పుకోవాలని అనుకునేవాళ్లు, అవతలి మతానికి చెందిన యువతికి తెలియకుండా అసభ్యంగా చిత్రీకరించి ఆ ఫొటోలు బయటకు ఎలా పంపించారు? అసలు దీని వెనుక ఎవరు ఉన్నారు? విద్యా సంస్థలలో ఇలాంటి దుష్ట సంస్కృతి ఎందుకు ప్రవేశిస్తున్నది? ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సిందే. ఒకరి జీవితాన్ని నాశనం చేసే చర్య సరదా అవుతుందా? ★

మనదీ, వన



జనాభాలో 8 శాతం ఉన్నప్పటికీ వనవాసీల గురించి ఈ దేశంలో పెద్దగా చర్చ జరగదు. వాళ్ల సమస్యల గురించీ పట్టదు. మతం మారిన వారికి రిజర్వేషన్ వర్తింప చేయాలా వద్దా? ఈ సౌకర్యం ఎవరికి ఇచ్చారు? వంటి విషయాలు ఇప్పటికీ తేలకుండానే ఉన్నాయి. మూలవాసీ దివస్ జరపడం గిరిజనులను గౌరవించుకునే చర్య అవుతుందా? వనవాసీ సముదాయానికి

వనవాసీ, ఆదివాసీ, గిరివాసీ– ఇట్లాంటి పదాలు వాడుతుంటారు. ఇంగ్లిష్‌లో ట్రైబల్ అంటారు. దీనిలో షెడ్యూల్ ట్రైబ్స్ (ఎస్‌టి) అని ప్రభుత్వం చెపుతుందో దానికి ఏ పదం ఉపయోగించడం సరైనది?

వనవాసీ శబ్దం ప్రారంభం నుంచి ఈ దేశంలో వినిపించిన శబ్దం. మన ఇతిహాసాలు, గ్రంథాలు వనంలో ఉండేవారిని వనవాసీ అన్నాయి. అదే కొన సాగుతూ వచ్చింది.రాములవారు 14 సంవత్సరాలు వనవాసం చేయడం వలన వనవాసీ రాముడైనాడు. ఆదివాసి రాముడు కాలేదు. ఎప్పుడైతే ఆంగ్లేయులు పాలన వచ్చిందో, అప్పుడు వారు కొత్త శబ్దాన్ని తీసుకొచ్చారు– అది ఆదివాసి. వనంలో ఉండేవారిని ఆదివాసీలుగా పిలవడం ప్రారంభించారు. ఆదికాలం నుండి ఈ దేశంలో మీరు ఉంటున్నారు, మిగతా వారంతా తరువాత వచ్చారన్న భావన కలిగించారు. ఆ మిగతావారూ మీకు శత్రువులు అనే భావన కూడా కలిగిస్తూ ఆదివాసి శబ్దాన్ని స్థిరపరిచే ప్రయత్నం చేశారు. కాబట్టి 'వనవాసి' సరైన శబ్దం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆ సమాజానికి (వనవాసి) ఏ పేరు ఉంటే బాగుంటదో అన్న చర్చ రాజ్యాంగ పరిషత్‌లో జరిగింది. డా॥ అంబేద్కర్ అనుసూచిత జనజాతి అనే శబ్దాన్ని ఉపయోగించారు. ఎవరైతే షెడ్యూల్డ్ లిస్ట్‌లో ఉంటారో వాళ్లంతా ఈ సూచిలో ఉంటారని చెప్పారు. ఆదివాసీ శబ్దాన్ని డా. అంబేద్కర్ స్వీకరించ లేదు. రాజ్యాంగం ప్రకారం అనుసూచిత జనజాతి శబ్దం సరైన శబ్దం.

వనవాసీ, ఆదివాసీ అనే పదాల వెనుక ఆర్యద్రావిడ సిద్ధాంతం ఛాయ ఏదైనా ఉందని మీకు అని పిస్తుందా?

ఆదివాసీలు మొదటి నుండి ఇక్కడ ఉన్నారు.. ద్రావిడులు బయట నుంచి వచ్చారు, వారు సంఘర్షిం చారు. ఆర్యులు వచ్చారు.. ద్రవిడులను దక్షిణానికి తరిమేసి, మిమ్మల్ని అరణ్యాలకు గెంటేశారు.. కాబట్టి ఆర్యద్రవిడ సిద్ధాంతాన్ని చొప్పించడం కూడా ప్రారంభించారు. అంటే మీరే ఆదివాసీలు అని వారిని నమ్మింపచేయడానికి, రుజువు అన్నట్టు ఆర్య ద్రవిడ అనే కొత్త సిద్ధాంతాన్ని దేశంలోకి తీసుకొచ్చారు.

చరిత్ర చూస్తే వనవాసులకూ, నగరవాసులకూ మధ్య పెద్ద తేడా లేదని, వారు నివసించే ప్రాంతం వేరన్నది పదిలేస్తే వీరిద్దరి పరంపరలు, పూజా విధానం, జీవన విధానం దాదాపుగా సమానంగా ఉంటూ వచ్చింది.

వాస్తవానికి భారతీయ సంస్కృతిని అరణ్య సంస్కృతి అంటారు. మన సంస్కృతి, జీవన పద్ధతి అంతా అరణ్యం నుంచి మైదానాలకు వచ్చింది. కాబట్టి అరణ్యంలో ఏదైతే పాటిస్తున్నారో అదే మనందరం పాటిస్తున్నాం. రెండోది వనంలో లేదా, నగరంలో ఉంటున్నా అనేక విషయాలలో సమాంతరంగా కనిపిస్తాయి. ఉదాహరణకు మన షోడశ సంస్కారాలు. ఈ పదహారు సంస్కారాలు వనవాసులలోనూ, నగరవాసులలోనూ కూడా ఉన్నాయి. ఇది నా అనుభవం. ఝార్ఖండ్‌లో పనిచేస్తు న్నప్పుడు నేను, కార్యకర్తలందరం జీపులో వెళుతూ ఒక కార్యకర్త ఇంటి ముందు ఆపాం, ఛాయ్ తాగి వెళ్దాంఅని. అక్కడ నేను కొత్తవాడిని. ఆయన లోపలికి రమ్మన్నాడు. చర్చించుకుంటున్నాం. ఆ కార్యకర్త మంచి నీళ్లు అడగలేదు. మా కార్యకర్త, ఛాయ్ తాగిస్తే తాగించండి అన్నాడు. క్షమించండి అన్నాడా కార్యకర్త. పత్తా (టీ పొడి) లేదా? లేక పాలు లేవా అని అడిగాం. అలా కాదు, మా కోడలు ప్రసవించింది. పిల్లగాడు పుట్టాడు. మాకు సూతకం వచ్చింది. కాబట్టి తాగించ లేమని చెప్పాడు. చెవులు కుట్టించడం, నామ కరణోత్సవం, అన్నప్రాశన, పెళ్లిలో మంటపాలు కచ్చితంగా ఉంటాయి. ఎవరైనా చనిపోతే శిరో ముండనం చేయిస్తారు. భోజనాలు పెడతారు. అన్నీ మైదానప్రాంతాల వారివలే చేస్తారు. రెండో భాగం– అందరూ భగవంతుడు ఉన్నాడనే నమ్ముతారు. మన రాష్ట్రపతి గౌ॥ ద్రౌపది ముర్ము ఐఏఎస్‌కు ఎంపికైన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఒక అనుభవం చెప్పారు, 'నా చిన్నప్పుడు నాన్నతో అరణ్యానికి వెళ్తుండేదానిని. చెట్టు నుంచి పుల్లలు విరచాలనుకున్నప్పుడు నాన్నగారు మొట్టమొదటగా చెట్టుకు నమస్కారం పెట్టేవారు. పుల్లలు సేకరించిన తరువాత కూడా నమస్కారం పెట్టేవారు. నేను ఎందుకు నాన్న అని అడిగాను. ఆయన, ఈ చెట్టు మన దేవుడు, మన జీవనానికి ఆధారం.ఈయనే పరమాత్మ అన్నారు. నేను కూడా ఆ చెట్టుకు నమస్కా రించాను. జలాశయం కనిపిస్తే కూడా నమస్కారం చేశారు.' అందరిలో దైవత్వం ఉన్నది. మనం కూడా ఆత్మవత్ సర్వభూతాని అంటాం. వారూ అదే పాటిస్తారు.

గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య ధార్మికంగా గానీ, సామాజికంగాగానీ ఎక్కడా, ఏమీ తేడా లేదా?

ఇక్కడ అందరూ తూర్పు తిరిగి పూజ చేస్తాం. అంతా ఈ భూమిని తల్లిగా భావిస్తాం. అదే విధంగా వారూ భావిస్తారు. అందరూ పూజకు నీటిని ఉపయో గిస్తారు. ఇది సర్వసాధారణం. అయితే నైవేద్యం విషయం వేరు. ఎవరైతే మహమ్మదీయులు ఆక్రమణకు వచ్చారో వాళ్లందరు కూడా శత్రువులుగా భావించి తీవ్రంగా సంఘర్షించారు. ఆంగ్లేయులతో కూడా తీవ్రంగా సంఘర్షణ చేశారు. కాబట్టి ధార్మిక, సామాజిక అంశాలు మనకీ వారికీ వేర్వేరు కావు, ఒకటే.

మిగిలిన సమాజంతో వనవాసీల సంబంధాలు ఆనాడు ఎలా ఉన్నాయి?

బ్రిటిష్ వాళ్ల కంటే ముందు మహమ్మదీయులు వచ్చారు. గిరివాసులకు వారితోటీ సంఘర్షణ జరి గింది. అక్బర్ సైన్యంతో రాణాప్రతాప్ పోరాట మప్పుడు భిల్ సమాజం పెద్ద ఎత్తున సహకరించింది. హల్దీఘాట్ యుద్ధం అయిపోయిన తరువాత



సంబంధించిన ఇలాంటి కొన్ని మౌలిక అంశాలను గురించి గత 30 సంవత్సరాలుగా వనవాసీ క్షేత్రంలో ఉంటూ దేశవ్యాప్తంగా ఉన్న వనవాసుల గురించి పని చేస్తున్న పొన్నపల్లి సోమయాజులు చెప్పారు. గిరిజనుల సమస్యల మీద, వారి ఆవేదన మీద సోమయాజులుకు పూర్తి అవగాహన ఉంది. సోమయాజులతో సీనియర్ జర్నలిస్ట్ రాకాసుధాకర్ ముఖాముఖి జాగృతి పాఠకుల కోసం.

వాసీలదీ ఒకే సంస్కృతి

రాణాప్రతాప్ వెళ్లి పోవలసి వచ్చింది. అక్బర్ సైనికులు ఆయనను పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు మొత్తం బిల్ సమాజం రాణా ప్రతాప్‌ని అరణ్యానికి తీసుకెళ్లి జాగ్రత్త కాపాడింది. కుంజా భిల్ సేనాపతికి రాణా కుంజ్ భిల్ అని బిరుదు ఇచ్చారు కూడా. శివాజీ మహారాజ్ సైనికులలో ఎక్కువమంది గిరిజనులే. అఫ్జల్‌ఖాన్‌ను కలవడానికి వెళ్లినపుడు శివాజీ జనజాతి కుర్రాడు జీవమాలాని తీసుకు వెళ్లాడు. ఆయన వల్ల శివాజీ బ్రతికాడని చెపుతారు. మొగలులతో రాణి దుర్గావతి పోరాటం చరిత్రాత్మకం. భర్తను కోల్పోయాక రాజ్యాన్ని పాలించింది. రెండుసార్లు అక్బర్‌ను ఓడించింది. మూడోసారి ఓడించడం కష్టమని భావించి, తాను ముస్లిం చేతిలో చనిపోకూడదనుకొని, ఒక సైనికుని అడిగింది, నా తల నరకమని. ఆ సైనికుడు ధైర్యం చేయలేకపోయాడు. స్వయంగా తాను నరుక్కుంది. ఇవేకాదు, ఆ రోజుల్లో ఉత్తర ఈశాన్య రాష్ట్రంలోకి ఒక ముస్లిం కూడా ప్రవేశించలేకపోయాడు. ఈ విధంగా మొగలులతో గిరిజనులు చాలా పోరాడారు. ఆ రోజుల్లో ఏ ఒక్క గిరిజనుడు ముస్లింల దగ్గర తలవంచలేదు. ఇది చాలా గొప్ప విషయం. ఈ ఇతిహాసం అంతా కూడా ఆంగ్లేయులు గిరిజనుల విషయంపై ఒక్క గౌరవమైన విషయం కూడా రాయలేదు. ఎందుకంటే మీకు చరిత్ర తెలియదనే అభిప్రాయం కలిగించటానికి ఒక అపోహను తీసుకువచ్చారు.

మూల నివాసీ దివస్, ఆదివాసీ దివస్ ఈ భావన వెనుక ఏముంది? ఇది ఎలా వచ్చింది?

1982లో మొట్టమొదటిసారిగా ఇండిజీనిస్ వార్షిక సంచికను ఇంటర్నేషనల్ ఫోరమ్ ఫర్ ఇండీజీనిస్ వెలువరించాలని ఆగష్టు 9న చర్చించారు. తరువాత ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ డిసెంబర్ 23,1994న ప్రతి దేశంలో ఇండీజీనిస్ పీపుల్ ఎవరు ఉన్నారో ప్రకటించాలని కోరారు. అప్పుడు పీవీ.నరసింహారావు ప్రధాని. వనవాసీ కల్యాణాశ్రమ సంస్థాపకులు బాలాసాహెబ్ దేశపాండేజీ ఒక మెమో రాండం పీవీకి ఇచ్చారు. ఈ దేశంలో ప్రత్యేకంగా మూలవాసులు ఎవరూ లేరు, అందరూ మూలనివాసులే అన్నదే దాని సారాంశం. ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ప్రతినిధి సభకు కూడా ఆయన వెళ్లారు. అక్కడా స్పష్టంగా ఇదే చెప్పారు. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలను బలహీనపరచడానికి కొందరు ప్రయత్నం ప్రారంభించారు. ఇక్కడ ఉండే గిరిజనులు, మూలవాసులను వేరు చేసి దేశాన్ని బలహీన పరచి, వేరు చేసే ప్రయత్నం అందులో భాగమే.



వనవాసీ కల్యాణాశ్రమ సంస్థాపకులు బాలాసాహెబ్ దేశపాండే

విదేశాలలో మూలనివాసులు అంటే వేరే అర్థం. ఎక్కడి నుంచో తెల్లవాడు వెళ్లాడు. దోచుకున్నాడు. జాతిని సమూలంగా నాశనం చేశాడు. మన దేశంలో అలా జరగలేదు. ఇక్కడి మైదాన ప్రాంతవాసులు, వనవాసుల, గిరివాసుల మధ్య మొదటి నుంచి సంబంధాలున్నాయి. కాబట్టి మూలనివాసీ దే (ఆగస్ట్ 9 ఇండీజినస్ పీపుల్ దే) మనకు వర్తిస్తుందా? చాలామంది జరుపుకుంటున్నారు. ఈ మధ్య గిరిజన సంస్థలు ఉపయోగిస్తున్నాయి. దీన్ని ఎలా చూడాలి?

విశ్వమహిళా దివస్, విశ్వయోగా దివస్, విశ్వ మూలనివాస్ దివస్ ఇవన్నీ ఉన్నాయి. విశ్వ మూల నివాస్ దివస్ చేయవచ్చు. మేము కొన్నిచోట్ల కార్యక్రమాలుచేశాం. విశ్వమూలనివాస్ దివస్ సందర్భంగా ప్రపంచంలో ఏ దేశంలోనైతే మూల నివాసులపై అత్యాచారాలు జరిగాయో దాన్ని ఖండించాలి. అక్కడున్న ప్రజల్ని చూడాలి. మనం ఆ విధంగా చెప్పాం. మన దేశంలో ఆ విధంగా జరగలేదు. కొలంబస్ అమెరికాను కనుగొన్నాడు. ఐరోపా వారు చెబుతున్నట్టు ఇక్కడ పెద్ద ద్వీపం ఉంది. పెద్ద ఎత్తున నావికులు, సైనికులు అక్కడ అత్యాచారాలు చేశారు. లక్షలమందిని చంపేశారు. అనేకమంది క్రైస్తవంలోకి మార్చారు. వారు ఆగస్ట్ 9న ఆ విధమైన విజయం సాధించారు. ఇలాంటి నేపథ్యాన్ని బట్టే ఈనాటికి ఆగస్ట్ 9న విశ్వమూల నివాస్ దివస్ నిర్వహించడానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. 2006లో ఇంటర్నేషనల్ ఫోరమ్ ఫర్ ఇండీజినస్ సంస్థ జెనివాలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. దానికి సుప్రీంకోర్టు జస్టిస్ శబరివాలాను పిలిచారు. ప్రపంచంలో ఏయే దేశాలలో మూలనివాసుల మీద అత్యాచారాలు జరిగాయో చెప్పి, వాటిని ఖండిస్తూ ప్రసంగించారు. అయితే భారత్ విషయం వేరు. రెండోది గిరిజనులు అనేక ప్రాంతాలకు మారుతుంటారు. అక్కడి

సమాజంతో కలిసిపోతుంటారు. కాబట్టి మాకు కూడా సభ్యత, సంస్కృతి ఒకే విధంగా ఉంటాయి అని శబరి వాలా చెప్పారు. యు.ఎన్.ఓ ఇండీజినస్ డెవలప్ మెంట్ కోసం 18 పాయింట్లు ఇచ్చారు. ఎవర్నైతే మీరు ఇండీజినస్ అంటున్నారో వాళ్ల వికాసం కోసం ఆ18 పాయింట్ల కంటే ఎక్కువ చేస్తున్నామని చెప్పారు కూడా. ప్రభుత్వ విధానం అప్పటికీ ఇప్పటికీ స్పష్టంగానే ఉంది.

మూలవాసుల దినోత్సవం వెనుక ఇంత విషాదం ఉన్నా కొన్ని సంస్థలు దేశంలో కూడా ఆ కార్యక్రమం జరుపుతున్నాయి. దీని వెనుక కుట్ర ఏమిటి?

ఆంగ్లేయులది విభజించి పాలించే విధానం. వనవాసీ సమాజాన్ని విభజించటానికి ఆదివాసీ శబ్దాన్ని ఉపయోగించారు. మీరందరూ ఆదివాసీలు. మీరెవరూ హిందువులు కానే కారు. హిందువులు విగ్రహాన్ని పూజిస్తారు. మీరు ప్రకృతిని పూజిస్తారు. మీరు ప్రకృతి ఆరాధకులు అని చెప్పారు. మూడవది మీకు ఇతిహాసం ఏమీ లేదు. ముక్కులు, చేతులు కడుక్కోవడం చేతకాదు. సంస్కార విహీనులు అని ఈసడిస్తూ న్యూనతా భావం నింపే ప్రయత్నం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సమాజాన్ని విభజించాలన్న ధ్యేయంతో ఇదే భావాన్ని సమాజంలోకి తీసుకువెళ్లటానికి ప్రయత్నం చేశారు, చేస్తున్నారు. ఆదివాసీలు హిందువులు కారని ప్రచారం అలాంటిదే. ఇంకా కొన్ని భ్రమలను కూడా నిర్మాణం చేయడానికి కొంతమంది మనం రావణాసురుల వారసులం. రాముడు మన వ్యతిరేకి. కాబట్టి విజయ దశమికి రావణ దహనం చేయడానికి వీల్లేదని అభ్యంతరాలు లేవనెత్తడం ఆరంభించారు. కొంత మంది మహిషాసురుల వంశజులం, దుర్గ మాకు శత్రువు అంటూ మొదలుపెట్టారు. అలాగే మనం ఆదివాసీలం, అధికారం కోసం పోరాడాలి, ఈ దేశం మీద హక్కు మనదే అన్న భావనను కూడా గిరిజన సమాజంలోకి తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.

అయితే వనవాసీ కల్యాణాశ్రమం ఈ రకంగా గిరిజనుల గౌరవార్థం ఒక ప్రత్యేక సందర్భాన్ని, లేదా దినాన్ని గుర్తించిందా?

బిర్సా ముండా జయంతిని-నవంబర్ 15ను జనజాతి (వనవాసి) గౌరవదివస్‌గా ప్రారంభించాం. చాలా అదృష్టం. ప్రభుత్వం కూడా ఆలోచించింది. రెండు సంవత్సరాల క్రింద కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయాన్ని సమర్థించింది. నవంబర్ 15 జనజాతి గౌరవ దివస్‌గా ప్రకటించింది. ఆ సందర్భాన్ని ప్రభుత్వం, ప్రజలు కూడా ఆనందంగా జరుపుకుంటున్నారు. ఈ సంగతిని ప్రకటించినప్పుడు నేను ఈశాన్య భారతంలో ఉన్నాను. వారు చాలా సంతోషంగా ఉన్నారు. మాకు కూడా ఒక జాతీయ పండుగ వచ్చిందని చెప్పారు. ఇంతవరకు ఆగస్ట్ 9 తరహా కార్యక్రమాలకే అంతా వెళ్లేవారు. విని వచ్చేవారు. దీనికి మించి ఏం చేస్తే బాగుంటుంది అన్న ఆలోచన నుంచే నవంబర్ 15ఉత్సవం జనించింది. మనం కూడా కార్యక్రమాన్ని నిర్వహించుకుందాం. విశ్వమూలనివాస్ దివస్ ఆశయం చెబుదాం. ప్రపంచంలో ఎక్కడ మూల నివాసుల మీద అత్యాచారం జరుగుతున్నదో గుర్తించి ఖండిద్దాం. దాంతోపాటు ఆ దేశ ప్రజల్ని చైతన్యవంతం చేయాలని అనుకున్నాం. మన దేశంలో గిరిజన వికాసం ఏం జరుగుతున్నదో ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని అనుకున్నాం. నవంబర్ 15 ను గుర్తించే సమయంలో మరొక విషయం దృష్టిలోకి వచ్చింది. షెడ్యూల్ కులాల వారు బాబా సాహెబ్ అంబేడ్కర్ జన్మదినాన్ని పండుగగా జరుపుకుంటారు. గిరిజనులలో చాలామంది దేశభక్తులు ఉన్నారు. సంఘర్షణ చేశారు. కాని ఎవరి జన్మదినం కూడా జాతీయ పండుగగా చేసుకోవటంలేదు. జనజాతికోసం పోరాడి, త్యాగం చేసిన చరిత్ర పురుషుని స్మరించుకుంటే బాగుంటుందని బీర్సాను గుర్తు చేసుకున్నాం. జనజాతీయుల కోసం పనిచేసిన వారిని స్మరించుకుంటే వాళ్ల అడుగుజాడలలో నడవాలన్న భావన కలుగుతుంది.



బిర్సాముండా

షెడ్యూల్డ్ కాస్ట్ (అనుసూచిత) వారు మతం మారితే రిజర్వేషన్లు పోతాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు ఆ పరిస్థితి లేదు. దీని విషయంలో వనవాసీ కల్యాణాశ్రమం గానీ, లేకపోతే మిగతా వనవాసీ జాతీయవాద సంస్థల వైఖరి ఏమిటి?

ఉపేక్షిత వర్గాలను ముందుకు తీసుకుపోయే సౌకర్యాలను కల్పించే ఆలోచన వచ్చినప్పుడు రాజ్యాంగ పరిషత్‌కు షెడ్యూల్డు క్యాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్స్ రెండు దృష్టిలోకి వచ్చాయి. షెడ్యూల్డు క్యాస్ట్ విషయం వచ్చేసరికి చదువులో, ఉద్యోగాలు, రాజకీయంగా వారికి రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. డా.అంబేడ్కర్‌ని అడిగారు మతం మారితే ఏమిటని? అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు, మా వాళ్లు ఎవరైనా సరే మతంమారితే వారు మా వాళ్లు కాదు అని. కాబట్టి రాష్ట్రపతి ఆదేశం

మేరకు వీరికి రిజర్వేషన్ ఉంటుంది. ఎవరైతే మతం మార్చుకుంటారో వాళ్లకి ఇది వర్తించదని ఆదేశం వచ్చింది. జనజాతి సమాజం కూడా చాలా వెనుక బడినదే. వారిది సంకోచ స్వభావం. కానీ పరంపర సంస్కృతి విశిష్టమైనవి. వాటిని కాపాడాలి. కాబట్టి వాళ్లకు కూడా రిజర్వేషన్లు అవసరమని నిర్ణ యించారు. అయితే అంబేద్కర్ లాంటి నాయకుడు జనజాతీయులలో లేరు. అపుడు జార్ఖండ్‌లోని ఒక వ్యక్తిని అడిగారు. ఆయన క్రైస్తవంలోకి మారిన హిందువు. మతం మారినవారికి రిజర్వేషన్లు ఉంటే మీకెట్లా అనిపిస్తుంది అని అడిగారు. ఆయన మాకు ధర్మం ఏమీ లేదు, గిరిజనులుగా ఉంటామని అన్నారు. రాష్ట్ర ఆదేశంతో ఇందుకు సంబంధించిన నిబంధన ఎత్తివేశారు. కార్తి ఓరామ్ అనే జార్ఖండ్ ప్రాంతీయుడు, మాజీ కేంద్రమంత్రి. విదేశాలలో చదువుకున్నారు. అక్కడ పనిచేస్తుండేవారు. నెహ్రూ గారితో పరిచయమైతే భారతదేశానికి తీసుకొచ్చి హెచ్.ఈ.సీ కంపెనీ పటియాలలో చీఫ్ ఇంజనీర్‌గా ఉద్యోగం ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకున్నారు. దాంతో ఎంపీగా ఎంపికైనారు. అలా మంత్రి కూడా అయ్యారు. తర్వాత గిరిజనులలో ఎంతమందికి రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందో

కార్తి ఓరామ్

కమిటీలో 33 మంది సభ్యులున్నారు. చర్చించినపుడు ఒక వ్యక్తి మాత్రమే వ్యతిరేకించాడు. మిగతావారు చర్చించాలని, బిల్ తీసుకురావాలని అన్నారు. 1970 డిసెంబర్‌లో దీనిమీద చర్చ ప్రారంభం కావాలి. అపుడు మరలా ఇంకో వినతి పత్రం ఇచ్చారు. అందులో 300పైన ఎంపీల సంతకం పెట్టారు. అపుడు అంతా అయిపోయింది. కానీ ఆ సమయంలో కొంతమంది క్రైస్తవులు ఇందిరా గాంధీ మీద వత్తిడి తీసుకొచ్చారు. ఆమె భయపడింది. పక్కనపెట్టింది.

గణాంకాలు కావాలని ప్రభుత్వాన్ని అడిగారు. కానీ అందులో 90శాతం క్రైస్తవులు. ఓరామ్‌కు బాధ కలి గింది. ఈ పరంపరను కాపాడేది మేం. పరంపరలో ఉన్నవారం మేం. ధర్మాన్ని పాటించేవాళ్లం మేం. కానీ మాకేమీ లేదు. మతం మారిన వారికి అన్నీ సౌకర్యాలు పోతున్నాయి. ఇది అన్యాయమని ప్రకటించారు. తరువాత ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి అయ్యారు. ఈ విషయంలో వారి దగ్గరికి వెళ్లి మాట్లాడారు. అపుడు ఇందిరాగాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వినతిపత్రం ఇమ్మని చెప్పారు. 250 మంది ఎంపీల సంతకంతో ఆయన ఇచ్చారు. ఈ విషయంమీద కార్తీ ఓరావ్ కన్నీటితో పార్లమెంటులో 40 నిమిషాలు ఉపన్యాసం ఇచ్చారు. నిన్న మా స్థితి ఏమిటి, నేడు మేం ఎట్లా ఉన్నాం, రేపు మేం ఏమైపోతామో అని బాధపడ్డారు. ఓరామ్ మరణించారు. అయినా జనజాతి సమాజంలో చైతన్యం కలగలేదు. చైతన్యం తెచ్చేవారు లేరు. తర్వాత వనవాస కల్యాణాశ్రమం ఆవిర్భవించింది. 2006లో జనజాతి సురక్షామంచ్ వేదిక ఏర్పా టయింది. ఎవరైతే మతం మార్చుకున్నారో వాళ్లని సూచీనీ నుంచి తొలగించాలని కోరింది. ఆ మధ్య సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చింది. ఒకటి కేరళకు సంబంధించినది, రెండోది మేఘాలయ జడ్జిమెంట్. రెండు జడ్జిమెంట్లో కూడా సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జి మెంట్ ఇచ్చింది. గిరిజనులలో ఎవరైతే మతం మార్చుకుంటారో, రీతి రివాజు పరంపర పాటించక పోతే సూచీలో ఉండరని స్పష్టం చేసింది. పరంపర మారితే రిజర్వేషన్ సౌకర్యం వర్తించదని చెప్పాయి. బైబిల్ ప్రకారం కూడా మతం మార్చుకుంటే మిగతా వారు దేవుళ్లు కారు. వాళ్లను సైతాన్లు అంటారు. ప్రసాదం కూడా తీసుకోరు. కాబట్టి వారు మతం మారిన సంగతి రుజువు చేయవలసిన అవసరంలేదు. వీరికి రిజర్వేషన్ ఉండకూడదని నినదిస్తున్నాం. సంస్థ ఇప్పుడు ఉధృతంగా పనిచేస్తుంది.

2009లో గిరిజనులలో చైతన్యం కలిగించాలని సంతకాలసేకరణ చేపట్టాం. 28లక్షల మంది గిరిజన ఓటర్లు సంతకం పెట్టారు. అప్పుడు ప్రతిభా పాటిల్ రాష్ట్రపతి. వారిని కలవడానికి వెళితే ఆవిడ కూడా మతం మారిన వారికి రిజర్వేషన్లు ఉన్నాయా అని ఆశ్చర్యపోయారు. ఈ విషయం ఎవరికీ తెలి యదు. గిరిజనులలో ఎక్కువ చైతన్యం తేవడానికి ప్రయత్నం జరిగింది. మూడు సంపత్సరాల లోపల మొత్తం వనవాసీ జిల్లాలు ఎన్నైతే ఉన్నాయో అన్ని జిల్లాల నుంచి కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రికి, రాష్ట్రపతి గారికి ఒక వినతిపత్రం పంపించాం. గిరిజన జిల్లా లలో ప్రదర్శనలు నిర్వహించాం. వాటితో ప్రజలలో చాలా చైతన్యం కలిగింది. ఈ ఉద్యమమంతా నడిపిన వారు గిరిజనులు. కార్తీ ఓరామ్ తరువాత ఎవరూ ముందుకురాలేదు. ఇప్పుడు మొత్తం గిరిజన సమాజం ముందుకు వచ్చింది. గౌహతి నుంచి 60 వేలమంది వచ్చారు. ఆదిలాబాద్ 13 వేల మంది, పాడేరునుంచి 16వేలమంది వెళ్లారు. వీరంతా ఎవరైతే మన దేవుళ్లను నమ్మరో వారు మావాళ్లు కాదని చెప్పారు.

మణిపూర్‌లో గిరిజనులకు, గిరిజనేతరులకు ఘర్షణ జరుగుతున్నది. వనవాసీ కల్యాణాశ్రమం ద్వారా మీరు ఏమి చెబుతారు?

ఈ సంఘర్షణకు రకరకాల కారణాలు. అవి ఎలా ఉన్నా రెండు వర్గాల మధ్య వైషమ్యం మంచిది కాదు. ఇళ్లు తగులబెట్టుకుంటున్నారు, మనుషులను చంపుకుంటున్నారు. ఇది సబబు కాదు. దాని గురించి మా అఖిల భారతీయ అధ్యక్షులు ఒక విజ్ఞప్తి చేశారు. ఉద్రిక్తతలను చల్లార్చడానికి మేధావులు, ప్రజలలో పలుకుబడి ఉన్నవారి సహకారమడిగారు. మీ తరపున నుంచి ఒక స్టేట్‌మెంట్ఇస్తే దానిని అక్కడ వైరల్ చేస్తామనీ, ఈ స్టేట్‌మెంట్‌ను రాష్ట్రపతికి పంపిస్తామనీ చెప్పారు. చాలామంది మేధావులను కలసి ఇలాంటి ప్రకటనలు తీసుకున్నారు. రాష్ట్రపతికి పంపించారు. బాధితులకు సేవాకార్యక్రమాలు, సహాయసహకారాలు అందిస్తున్నాం. తొందరగా వారి మధ్య వైషమ్యాలు తొలగి అందరూ కలిసిమెలసి ఉండే వాతావరణం నెలకొనాలని కోరుతున్నాను. ★

హామీలకు కొదవలేదు.. ఖజానాలో పైసా లేదు

తెలంగాణ ప్రభుత్వం తాజా కేబినెట్ భేటీ (జూలై 31)లో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే, వీటిని ప్రభుత్వం సాధారణ పరిపాలనలో భాగంగా తీసుకునే నిర్ణయాలు అనే కన్నా.. ఎన్నికల నిర్ణయాలుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలు మాత్రమే కాదు.. ఇటీవల బీఆర్ఎస్ సర్కారు ఏం చేసినా, ఏ కార్యక్రమం చేపట్టినా, ఎలాంటి ప్రకటనలు చేసినా.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే చేసినట్లు అర్థమవుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా 43 వేల మందికి పైగా ఉన్న ఆర్టీసీ కార్మికుల్లో ప్రభుత్వంపై గల వ్యతిరేకతను తొలగించుకోవాలన్న ఉద్దేశంతో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ సమావేశం ఐదుగంటల పాటు జరగగా.. అందులో రెండున్నర గంటల పాటు ఆర్టీసీ అంశంపైనే చర్చించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్టీసీ సిబ్బంది అంతా ఇకపై ప్రభుత్వ ఉద్యోగులేనని ప్రకటించారు. అయితే, వీరి కోసం ప్రభుత్వంలో ప్రజా రవాణా శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి.. దాని కిందకు వీరిని తెచ్చి ఆ శాఖ నుంచే వీరికి జీతభత్యాలు చెల్లించడంతో పాటు ఇతర అంశాలను పర్యవేక్షిస్తారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. అయితే, కార్పొరేషన్‌ను యథావిధిగా కొనసాగించనున్నారు. ఉద్యోగులు మాత్రం ప్రభుత్వంలో విలీనమవుతారు. మరోవైపు.. ఆర్టీసీ ఉద్యోగులకు దీర్ఘకాలంగా బకాయి పడిన సీసీఎస్ నిధులు 1150 కోట్ల రూపాయలు, ఎస్ఆర్‌బీఎస్ కింద 500 కోట్ల రూపాయలు, ఎస్‌బీటీకి సంబంధించిన 500 కోట్ల రూపాయలు, 2013 పీఆర్‌సీ బకాయి నిధులు సుమారు 500 కోట్ల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఈ కేబినెట్ సమావేశంలో ఈ విషయాలన్నింటిపైనా చర్చ జరిగిందని చెబుతున్నారు. అయితే, ఇవన్నీ కాకుండా.. ఒక్కసారిగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. కాగా.. నిధుల లేమితో ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకే సకాలంలో జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం.. ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు ఎలా చెల్లిస్తుందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

మెట్రో ప్రతిపాదనలు పూర్తయ్యేనా?

హైదరాబాద్‌లో పెరిగిన అవసరాలు, రోడ్లమీద తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వాహనాల రద్దీ.. తదితర కారణాల నేపథ్యంలో ఇప్పుడు నడుస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్వే లైన్‌ను శంషాబాద్ వరకు విస్తరించనున్నట్లు గతంలో ప్రకటించిన ప్రభుత్వం.. ఇప్పుడు కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్, పరిసర ప్రాంతాలోని పలుమార్గాల్లోనే మెట్రో విస్తరణ చేపట్టనున్నట్లు ప్రకటించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేబినెట్ నిర్ణయించిన ప్రకారం 60 వేల కోట్ల రూపాయలతో వివిధ మార్గాల్లో మెట్రో లైన్ ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం సైతం జనాకర్షణ మాత్రంగానే కనిపిస్తోంది. హైదరాబాద్‌లోని శివారు ప్రాంతాలతో పాటు.. ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టూ మెట్రో లైన్ నిర్మించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. కానీ, ఇంత భారీ ఎత్తున ప్రకటించిన మెట్రో ప్రతిపాదనలు కనీసం దశాబ్ద కాలంలో కూడా పూర్తయ్యే పరిస్థితులు ఉండకపోవచ్చునంటున్నారు నిపుణులు. దీనిని భూసేకరణ, ఆర్థికపరమైన అంశాలు ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు.

ఇక, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల అభ్యర్థులపైనా ఎట్టకేలకు ఈ మంత్రివర్గం సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే, ప్రభుత్వం ప్రతిపాదించిన ఇద్దరూ ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరినవాళ్లే కావడం గమనార్హం.

ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ, బీసీ వర్గానికి చెందిన దాసోజు శ్రవణ్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎంపిక చేశారు. 1999-2004 మధ్య సంగారెడ్డి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న కె.సత్య నారాయణ ఆ తర్వాత కాలంలో బీఆర్ఎస్‌లో చేరగా.. ఆయన పేరు అనూహ్యంగా ఫైనల్ అయిందని అంటున్నారు. కాగా, ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి గతంలో

కొద్దిరోజులుగా రాష్ట్రాన్ని వర్షాలు అతలాకుతలం చేశాయి. వరదలు ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. వేలాది ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. నదులు, వాగుల పరీవాహక ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వెలిశాయి. అన్నదాత తీవ్రంగా కుంగిపోయాడు. అయినా, రైతులకు.. రాష్ట్ర కేబినెట్ మొండి చేయి చూపింది. వరదల

పోటీచేసిన దాసోజు.. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు.

చర్చిస్తారనుకున్నవి వదిలేశారు!

కేబినెట్ సమావేశంలో పలువురు మంత్రుల ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అయితే, పెండింగ్‌లో ఉన్న మరికొన్ని అంశాలను కేబినెట్ విస్మరించిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పే రివిజన్ కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి, బకాయి ఉన్న డీఏల చెల్లింపు, పాత పింఛను పథకం పునరుద్ధరణ తదితర అంశాలపై మంత్రివర్గంలో కీలక నిర్ణయం తీసుకుంటారని ఉద్యోగ సంఘాలు భావించాయి. కానీ ఆ విషయాలేవీ కేబినెట్‌లో ప్రస్తావనకు రాలేదు.

ఈ పరిణామంపై కొన్ని ఉద్యోగ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు.. ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే మరోసారి మంత్రివర్గ సమావేశం నిర్వహించాలనే ఉద్దేశంతో ఉన్నారని చెబుతున్నారు. రెండు వారాల్లోనే ఈ మంత్రివర్గ సమావేశం ఉండనుందని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఎన్నికల షెడ్యూలు కూడా మరికొద్ది రోజుల్లోనే విడుదల కానున్న దృష్ట్యా.. రాబోయే సమావేశంలో మిగిలిన ఇంకొన్ని ప్రజాకర్షక అంశాలపై నిర్ణయాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

అన్నదాతకు ఆసరా ఏది?

కొద్దిరోజులుగా రాష్ట్రాన్ని వర్షాలు అతలాకుతలం చేశాయి. వరదలు ప్రజా జీవనాన్ని అస్తవ్యస్థం చేశాయి. గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. వేలాది ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. నదులు, వాగుల పరీవాహక ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వెలిశాయి. అన్నదాత తీవ్రంగా కుంగిపోయాడు. అయినా, రైతులకు.. రాష్ట్ర కేబినెట్ మొండి చేయి చూపింది. వరదల నేపథ్యంలో తక్షణ సాయంగా 500 కోట్ల రూపాయలు ప్రకటించినప్పటికీ.. అవి ఏ మూలకూ సరిపోవనే చర్చ జరుగుతోంది. గతంతో పోలిస్తే ఈసారి పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. ఎకరాకు రూ. 10-20 వేల వరకు నష్టం జరిగింది. గతంలో మాదిరిగా ఎకరాకు రూ. పదివేలైనా పరిహారంగా ప్రకటిస్తారని రైతులు ఆశించగా.. అలాంటిదేమీ జరగలేదు. పంట నష్టపోయిన వారికి పరిహారంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో అన్నదాతలు నిరాశకు గురవుతున్నారు.

నేపథ్యంలో తక్షణ సాయంగా 500 కోట్ల రూపాయలు ప్రకటించినప్పటికీ.. అవి ఏ మూలకూ సరిపోవనే చర్చ జరుగుతోంది. గతంతో పోలిస్తే ఈసారి పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. ఎకరాకు రూ.10-20 వేల వరకు నష్టం జరిగింది. గతంలో మాదిరిగా ఎకరాకు రూ. పదివేలైనా పరిహారంగా ప్రకటిస్తారని రైతులు ఆశించగా.. అలాంటిదేమీ జరగలేదు.

అన్నదాతలకు ఈ వానాకాలం సీజన్ కలిసి రాలేదు. నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో జూన్‌లో వర్షాలు పడలేదు. జూలైలోనూ రెండు వారాల తర్వాతే వర్షాలు ప్రారంభమయ్యాయి. అయితే, కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు, రోడ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల చెరువులు, కుంటలు తెగిపోయాయి. వ్యవసాయ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, నీటిపారుదల శాఖల పరంగా వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. 41 మంది వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. వీరి కుటుంబాలకు ఏ మేరకు పరిహారం ప్రకటిస్తారనే అంశంపైనా ఇంకా స్పష్టత రాలేదు. అయితే, కేబినెట్ భేటీ తర్వాత మంత్రి కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ... వర్షాలు ఇంకా పడుతున్నాయని, పంట నష్టంపై సమగ్ర వివరాలు సేకరించిన తర్వాత చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

సర్కారు లెక్కలపైనా చర్చించని కేబినెట్

ఇక, రాష్ట్రంలో సుమారుగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనాకు వచ్చారు. ప్రధానంగా వరి, పత్తి పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. జూలై చివరి నాటికి సేకరించిన వివరాల మేరకు.. ఖమ్మం జిల్లాలో 4,300 ఎకరాల్లో వరి, పత్తి, పెసర పంటలు దెబ్బతిన్నాయి. వికారాబాద్ జిల్లాలో 10 వేల ఎకరాల్లో పత్తి, కంది, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. నిర్మల్ జిల్లాలో 30వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

నిర్మల్, ఖానాపూర్, భైంసా ప్రాంతాల్లో ఇసుక మేటలు వేసిన చోట ఈ సీజన్‌లో పంటలు సాగుచేసే పరిస్థితే లేదు. పెద్దపల్లి జిల్లాలో 5వేల ఎకరాల్లో వరి పంట, వెయ్యి ఎకరాల్లో పత్తిపంట దెబ్బతిన్నాయి. భూపాలపల్లి జిల్లాలో 15,700 ఎకరాల్లో వరి, 15,300 ఎకరాల్లో పత్తి, 2,500 ఎకరాల్లో మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. నిజామాబాద్‌లో 22వేల ఎకరాల్లో వరి, 5 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 5,279 ఎకరాల్లో సోయాబీన్, 1,447 ఎకరాల్లో పసుపు పంటలు దెబ్బతిన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 17 వేల ఎకరాల్లో పత్తి, 3 వేల ఎకరాల్లో కంది, 6 వేల ఎకరాల్లో సోయాబీన్ పంటలకు నష్టం జరిగింది. జగిత్యాల జిల్లాలో 16 వేల ఎకరాలు, మంచిర్యాల జిల్లాలో 5 వేల ఎకరాలు, వరంగల్ జిల్లాలో 15వేల ఎకరాలు, హనుమకొండ జిల్లాలో వెయ్యి ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల ఎకరాల పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. స్వల్పంగా మేటలు వేసిన చోట్ల ఇసుక తొలిగించినా.. మళ్లీ కొత్తగా విత్తనాలు నాటాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

రాష్ట్రంలో రెండోసారి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అటకెక్కించారు. దాని స్థానంలో కొత్తగా ఎలాంటి పథకాన్నీ ప్రకటించలేదు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది. గత యాసంగిలో ప్రకటించినట్లుగా.. ఎకరాకు రూ. 10వేలు ఇచ్చినా కొంత మేర రైతులకు ఊరట కలిగే అవకాశం ఉంది. కానీ, తాజా కేబినెట్ భేటీలో ఈ అంశంపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

కథ

పోలీస్ స్టేషన్...

"మేడమ్, యస్.ఐ.గారు మిమ్మల్ని రమ్మంటున్నారు, వెళ్లండి."

కానిస్టేబుల్ పిలుపుతో రవ్వంత బెరుకుగా, లోపలికి వెళ్తూ..

'నిన్న తోడుగా అపర్ణ వచ్చింది. కానీ, స్టేషన్ నిండా జనం, గందరగోళంగా ఉండటంతో ఈరోజు రమ్మన్నారు.

తనకి పనుండి ఈవేళ రాలేదు.

ఏమిటో..పోలీస్‌లను, ఖాకీడ్రెస్‌లను చూస్తుంటే భయం, అభయం కూడా కల్గుతుంటాయి' మనసులో అనుకుంటూ లోపలికి వెళ్ళింది హంసలేఖ.

"చెప్పండి. మీపేరు, ఎక్కడ ఉంటారు ఏమిటి మీ ఇబ్బంది?"

యస్.ఐ.అడిగినవాటికి జవాబులు చెప్పిందామె.

"ఆ పక్క గదిలో రైటర్‌గారుంటారు. వెళ్లి కంప్లైయింట్ రాసివ్వండి."

యస్.ఐ. మాటతో అటు నడిచింది.

తలవంచి రాసుకుంటున్న రైటర్ జేబుమీదున్న నేమ్‌ప్లేట్‌పై పేరు కనిపిస్తోంది.. ధర్మారావు అని.

"నమస్తే సర్" అంది హంసలేఖ.

కిందికి జారిన కళ్లద్దాల పైనించి చూస్తూ అన్నాడు ఆయన

"నమస్తే, చెప్పండి ..." ఆగాడు.

"కంప్లైయింట్ ఇవ్వడానికి వచ్చాను సర్" అందామె.

"మీరూ అందుకే వచ్చారా? ఈరోజు 'కార్తీక విదియ' కదా...ఏ సోదరీమణి ఐనా భగినీహస్త భోజనానికి రమ్మని పిలవటానికి వస్తారేమోనని ఆశగా చూస్తున్నానులెండి. సరే, కూర్చోండి" ఎదురుగా ఉన్న కుర్చీ చూపాడు.

చిన్నగా నవ్వింది హంసలేఖ

ఇప్పుడామెకు బెదురు పోయినట్లు, తేలిగ్గా అనిపించింది.

కుర్చీలో కూర్చున్న ఆమె ముందుకు వైట్ పేపర్ పెట్టిన పేడ్, పెన్ జరిపి "రాయండి" అన్నాడు రైటర్.

కుడిచేతి బొటనవేలుకున్న కట్టుని చూపుతూ చెప్పింది హంసలేఖ

"కూరగాయలు కోస్తుంటే పొరపాటున తెగి, బాగా గాయమయ్యింది. చెప్తానండీ, రాస్తారా" అడిగింది.

పేడ్ తన ముందుకు లాక్కుని "చెప్పండమ్మా" అన్నాడు.

చెప్పసాగింది హంసలేఖ

"నేను జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా చేస్తున్నానండీ. నా భర్త కూడా ఒక ప్రభుత్వోద్యోగే. నేని క్కడ, ఆయన.." చెప్పటం ఆపి, "మీరు రాయడంలేదు" అడిగింది హంసలేఖ.

"మీరు విషయం మొత్తం చెప్పండి. దాన్ని క్రమపద్ధతిలో రాస్తాను."

అన్నాడు రైటర్.

చెప్పసాగింది హంసలేఖ

"మాకు ఇద్దరు బాబులు. తొమ్మిది, ఏడు తరగతులు చదువుతున్నారు. ఉద్యోగాలు మూలంగా చెరొక ఊర్లో ఉంటున్నాం. శని, ఆదివారాల్లో తను ఇక్కడకు వచ్చి వెళ్తుంటారు..."

ఆగింది హంసలేఖ.ఆమె చెప్పేది శ్రద్ధగా వింటున్నాడు రైటర్.

"కొన్నాళ్లుగా ఆయన ప్రవర్తనలో మార్పు గమనించాను. ఇంటి విషయాలు కూడా పట్టించుకోక పోవడంతో ఆరా తీశాం.

...గత మూడేళ్లుగా ఆయన అక్కడ ఎవరో ఒక మహిళతో బాగా సన్నిహితంగా ఉంటున్నట్లు తెల్సింది.. అడిగితే ముందు బుకాయించినా, తర్వాత "అవును. అయితే నువ్వేం చేస్తావ్?" అన్నారు.

"ఏం చేస్తాను? ఇద్దరం చదువుకుని, ఉద్యోగాలు చేస్తున్నవాళ్లం. అరుచు కుంటే పిల్లల ముందు, వినే వాళ్లకు అసహ్యంగా ఉంటుందని మౌనంగా ఉండిపోయాను.

అప్పటి నుండి ఆయన వచ్చిన్నాడు పిల్లలతో పాటు వండి పెట్టడం.. వెళ్లి పోతే నాపనేదో నేను చూసుకోవడం చేస్తున్నాను." అంది హంసలేఖ.

హంసలేఖ

- విజయశ్రీముఖి

''అలా చేస్తున్నందుకు మీరు గట్టిగా వ్యతిరేకించ లేదా?'' అడిగాడు రైటర్.

"లేదు..." అందామె.

ఆశ్చర్యంగా చూశాడు ఆమె వైపు.

కొద్దిక్షణాలు ఎటో చూస్తూ నిశ్శబ్దంగా ఉండిపోయింది హంసలేఖ. తర్వాత నెమ్మదిగా స్పష్టంగా చెప్పసాగింది...

"సర్! భర్తగాని..ఎవరైనా సరే, మనల్ని తమకు తాముగా మనస్ఫూర్తిగా అభిమానించటమో, ప్రేమించటమో చేయాలి. మనం నచ్చకో, వాళ్లకిష్టం లేకనో దూరం జరిగేప్పుడు, మనం వాళ్లను అడుక్కోవడం, వెంటపడి, ఏడ్చి..అరచి అల్లరిచేసి.. కేవలం మనిషిని మాత్రమే పొందగలగడం అవసరమా? నే నలా ఇష్టపడనండి" ఆమె మాటల్లో విసుగు విరక్తి మిళితమైనట్లు అనిపించింది రైటర్ కి. "కానీ...మీకు పిల్లలున్నారు.వాళ్లకు తండ్రి..."

రైటర్ మాటలకు మధ్యలోనే అంది

"అందుకేగా వచ్చినప్పుడు వాళ్లతో పాటు వండిపెట్టేది?" చెప్పింది.

ఆయనకేవో సందేహాలున్నా...అడగ లేక పోయాడు.

"అలాంటప్పుడు ఇంక మీ ఫిర్యాదు ఏమిటి? ఎవరి మీద?" అన్నాడు.

"అదే చెప్తున్నాను. ఆయనీ మధ్య నెలజీతాలు రాగానే వచ్చి, నాజీతంలో ఎంతోకొంత ఇమ్మని అడగటం... ఇవ్వకపోతే..అరుపులు కేకలు తిట్లు ఇంట్లో రగడ...గోలెందుకని కొన్నాళ్లు తప్పక ఇచ్చి, ఇబ్బంది పడేదాన్ని. కానీ ఎన్నాళ్లు? పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు...పైగా ప్రతినెలా కట్టే ఇ.ఎమ్. ఐ.ల్లాంటివి ఎన్ని ఉన్నాయి? "నా జీతంతో ఇల్లు గడుపుకుందాం''

అంటూ కొన్న ఫ్లాట్‌కి, వెహికల్స్‌కి నా జీతంలో లోన్లు పెట్టించా రప్పుడు. తనేం పట్టించుకోకపోగా, నెలనెలా ఈ టార్చర్ భరించలేక పోతున్నాను."

మౌనంగా విన సాగాడు రైటర్.

"...ఆయన వచ్చిన ఆ ఒక్కపూట పిల్లల్ని ఇంట్లో లేకుండా ట్యూషన్ కో, సెలవైతే ఆడుకోడానికో పంపిస్తాను."

ఆగి ఆగి చెప్తోంది హంసలేఖ

"...ఇరుగు పొరుగువాళ్లు అలా పంపటం మా ఏకాంతానికి కాబోలు అనుకుంటారు. కానీ, తిట్లలో ఆయన వాడే భాషా, ఇవ్వనందుకు నన్ను.."

ఆగిపోయిందామె.

కళ్లు వాల్చుకుని రైటింగ్ పేడ్ వైపు చూడ సాగాడు రైటర్.

"..తల్లిగా, వాళ్లను సరిదిద్దే పెద్దగా ఉన్న నేనే వాళ్ల కళ్ల ముందు తిట్లు, దెబ్బలు తింటూ పడి ఉంటే..పిల్లలకు గౌరవం, భయంలాంటివి ఎందుకు ఉంటాయి? ఇలాగే పెరుగుతూంటే రేపువాళ్లెలా తయారవుతారు? మొన్న కూడా ఇదే జరిగింది. మరింత భయంకరంగా. ఇంక భరించే ఓపిక నాకు లేదు సర్...

ఆయనతో అవసరాలు, హక్కులూ నేనేం ఆశించటంలేదు. ఇక మీదట మా జోలికి రాకుండా, మమ్మల్నింకా హింసించకుండా ఉంటే..అంతే చాలు మాకు."

చెప్పటం ముగించి, తన హ్యాండ్ బ్యాగ్‌లో

నుంచి నీళ్ల బాటిల్ తీసుకొని తాగింది. చేతి రుమాలుతో నుదుటిపై, చెంపలపై పట్టిన చిరు చెమటలను అద్దుకుంది హంసలేఖ.

పైన ఫ్యాన్ తిరుగుతున్నా ఆమెకు చెమటలు పడుతున్నాయంటే,ఎంత మానసిక ఒత్తిడికి లోనవు తోందో ... అర్థమౌతోంది రైటర్‌కి.

అలవాటయిన కంప్లైంట్లే కనుక చకచక రాస్తూనే అడిగారాయన.

"మీ ఫిర్యాదు మీ భర్తపై మాత్రమే కదా?" అని.

అప్పుడే గుర్తుకు వచ్చినట్లుగా అంది, "మా అత్తా మామగార్ల పేర్లు కూడా చేర్చండి. వాళ్ల పేర్లు..."

రాస్తున్నవాడల్లా ఆగి తలెత్తి చూస్తు అడిగాడు

"వాళ్లు కూడా ఆయన్ని సపోర్ట్ చేసి, మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారా? వాళ్లెక్కడ ఉంటున్నారు?" అని.

"మా అత్తామామగార్లు మాతో కాక, వేరుగా కాస్త దూరంగా ఉంటారు" చెప్పింది హంసలేఖ.

"అది సరేనండీ...మిమ్మల్ని ఇబ్బంది పెట్టడంలో ఆయనకు వాళ్ల నుండి ప్రోత్సాహం ఉందా? లేకపోతే, వాళ్లు కూడా మిమ్మల్ని ఏదోకటి అంటూ సతాయిస్తూ ఉంటారా?" అడిగాడు.

ఒక్క నిమిషం ఆగి. "నిజానికి కొడుకు ప్రవర్తన వాళ్లకూ నచ్చడం లేదండీ. ఇద్దరూ వయసు పైబడిన వాళ్లే. చెప్పినా వినటం లేదని వదిలేసి ఊరు కున్నారు" చెప్పింది.

"మీతో, పిల్లలతో ఎలా ఉంటారు?"

"వాళ్లొక చోట, మేమిక్కడ కదా.. కలిసినప్పుడు బాగానే ఉంటారు."

''మరెందుకు వాళ్లని కూడా చేర్చడం'' సందేహంగా అడిగాడు రైటర్.

"ఫోర్ నైన్టీ ఎయిట్ -ఎ. సెక్షన్ గృహ హింస.. చట్టం కింద కుటుంబంలో మిగతా వాళ్లను కూడా

ఆనందంగా జీవితాన్ని అనుభవించాల్సిన వయస్సులో నేనిలా కృంగి పోవటం మాత్రం భావ్యమా? నాకు మాత్రం ఎందుకీ వ్యథ? పెంపకం అలా ఉన్నందుకు వాళ్లకీ ఆ మాత్రం శిక్ష ఉండాలి లెండి." ఆమె గొంతులో కాస్త కరుకుదనం ధ్వనించటం గమనించాడు రైటర్.

ఇరికిస్తే కేసు బలంగా ఉంటుందనీ...మా వాళ్లు చెప్పారు..." చెప్పింది హంసలేఖ.

ఆమె మాటలు విన్న రైటర్ చేతిలోని పెన్ ప్రక్కన పడేశాడు. కనిపించనివ్వని విసుగుతో, హంసలేఖ వైపుచూస్తూ అన్నాడు

"కేసు, సెక్షన్ల మాట అలాఉంచి... ఒక సోదరిలా మీతో ఒక్క నిమిషం మాట్లాడవచ్చా?" అని.

"తప్పకుండా సర్" అందామె.

"చూడండమ్మా! మిమ్మల్ని వారించడమో, మీ వాళ్లను వద్దని చెప్పడమో కాదు నా ఉద్దేశ్యం. వేరు వేరు కారణాలకు కూడా ఈ సెక్షన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు.

హింసించే అత్తా మామ, ఆడపడుచులు లేరనను కానీ, సంఘటనలకు దూరంగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి వాటిలోకి లాగుతున్నారు కొందరు. ఏమంటే, కేసుకి బలం కోసం అంటున్నారు..."

ఆగి ఆమె వైపు చూశాడు.

'వింటున్నాను' అన్నట్లు తలూపింది.

"...మీ అత్తామామ గార్లు వృద్ధులు అంటున్నారు, పైగా కొడుకు చేష్టలు వాళ్లకు కష్టంగా ఉన్నాయని, వారు చెప్పినా వినటంలేదనీ మీరే అంటు న్నారు. మరి...వారినెందుకు దీనిలో కలపడం? "

"అలాగైతేనే కేసు బలంగా..."

"కేసుబలం కోసం వృద్ధుల్ని బాధపెడతారా? ఈవయసులో వాళ్లను అకారణంగా స్టేషన్లని, రిమాండ్ కని, కోర్టులకు తిప్పటం న్యాయమా?

మీ ఆయన మీపట్ల ప్రవర్తించే దానికి, మీరు చేయాలనుకునే దానికి తేడా ఉందా? మీరు చదువుకున్నవారు, తార్కికంగా ఆలోచించండి"

"....."

''ఇలా మేమేదైనా చెప్పామనుకోండి. పోలీసోళ్లు అవతలివాళ్ల దగ్గర డబ్బులు తినేశారు. అందుకే అటు మాట్లాడుతున్నారనే అపవాదులు వేసి ప్రచారం చేస్తారు కొంతమంది.

మీరెలాచెప్తే అలాగే రాస్తాను. మీరు చూసి సంతకం చేద్దురుగాని" నిర్ణయం మీదే అన్నట్లు చూశాడు. కొన్నిక్షణాలు తర్వాత అందామె,

"వృద్ధాప్యందేముంది సర్! వద్దన్నా వచ్చి మీద పడుతుంది.

ఆనందంగా జీవితాన్ని అనుభవించాల్సిన వయస్సులో నేనిలా కృంగి పోవటం మాత్రం భావ్యమా? నాకు మాత్రం ఎందుకీ వ్యథ? పెంపకం అలా ఉన్నందుకు వాళ్లకీ ఆ మాత్రం శిక్ష ఉండాలి లెండి.'' ఆమె గొంతులో కాస్త కరుకుదనం ధ్వనించటం గమనించాడు రైటర్.

హంసలేఖ ఆలోచనలో పడింది. 'ఇద్దరు పిల్లల్లో పెద్దాడు నెమ్మదే గానీ, చిన్నాడు కాస్త గోలగాడే. వాడున్నూ తండ్రిలాగే తినే రుచుల్లో ఒకలాంటివే ఇష్ట పడతాడు.

ఖర్మగాలి రేపుపెద్దయ్యాక వాడికీ తండ్రి బుద్ధే వస్తే? మైగాడ్! అప్పుడు నేనెలా స్పందించాలి...??

కొన్ని నిమిషాల తరువాత చటుక్కున లేచి నిలబడింది ఆమె.

ప్రశ్నార్థకంగా చూశాడు రైటర్.

"మీరు నాకో ప్రశ్నను సంధించి, నాలో అలజడి రేపారు. రేపు మా అత్తా మామగార్లను కూడా ఇక్కడకు పిల్చుకొస్తానండి. పరిస్థితి అంతా వారికీ తెల్సు కనుక, వారినే కంప్లైయింట్ ఇమ్మంటాను. వారు మాపై చూపించేది కేవలం సానుభూతో, సమన్యాయమో మీకు, నాకుకూడా విషయం పూర్తిగా అర్థమైపో తుంది కదా? వాళ్లతో పాటు వస్తానండీ, నమస్తే!" చేతులు జోడించి చెప్పింది.

బైటకువెళ్లిన హంసలేఖ అక్కడనిల్చి ఉంచిన తన స్కూటీని స్టాండ్ తీసి, ముందుకు దూసుకు పోవటం కిటికీలో నుండి రైటర్‌కి కనిపిస్తూనే ఉంది. ★



భారత ఫుట్‌బాల్‌కు ప్రధాని అండ!

క్రీడలు ఏవైనా క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించడంలో ప్రధాని నరేంద్ర మోదీ తర్వాతే ఎవరైనా. ఆసియా క్రీడల్లో పాల్గొనటానికి తహతహ లాడుతున్న భారత ఫుట్ బాల్ జట్లకు ప్రత్యేక అనుమతి దక్కేలా చేయటంలో ఆయన చొరవ అంతా ఇంతా కాదు.

నాలుగేళ్లకోమారు జరిగే ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ లాంటి అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనటమే లక్ష్యంగా క్రీడాకారులు అహరహం శ్రమిస్తూ ఉంటారు. దానికి ఫుట్‌బాల్ క్రీడాకారులు సైతం ఏ మాత్రం మినహాయింపుకాదు. అయితే.. ఒలింపిక్స్, ప్రపంచ ఫుట్‌బాల్ పోటీల సంగతి అటుంచి..కనీసం ఆసియాక్రీడల్లోనైనా పాల్గొనే అవకాశం భారత పురుషుల, మహిళల జట్లకు లేకుండా పోతోంది.

ప్రవేశానికి నిబంధనల కళ్లెం!

అంతర్జాతీయ క్రీడల్లో భారతజట్లు లేదా క్రీడా కారులు పాల్గొనటానికి భారత ఒలింపిక్స్ సంఘం ప్రత్యేక నిబంధనలను రూపొందించి అమలు చేస్తోంది. ఆసియా క్రీడల్లో జట్లు ఏవైనా భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలంటే ఆసియా ఖండ ర్యాంకింగ్స్ మొదటి ఎనిమిది అత్యుత్తమ జట్లలో ఒకటిగా ఉండి తీరాలి. ఈ నిబంధనల కారణంగా గత రెండు ఆసియా క్రీడల్లోనూ భారత ఫుట్‌బాల్ జట్లకు ప్రవేశమే లేకుండా పోతోంది.

ప్రపంచంలోనే నంబర్ వన్ గేమ్ ఫుట్ బాల్‌లో మొత్తం 204 దేశాల జట్లు పోటీ పడుతుంటే... జనాభాపరంగా భూఖండంలోని అతిపెద్ద దేశంగా అవ తరించిన భారత్, పురుషుల ప్రపంచ ర్యాంకిం గ్స్‌లో 98వ స్థానంలో కొనసాగుతోంది. 45కు పైగా దేశాలు కలిగిన ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్యలో భారత ర్యాంక్ 18గా ఉంది.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

గత రెండేళ్లుగా భారత ఫుట్ బాల్ జట్టు అత్యంత నిలకడగా రాణిస్తూ వస్తోంది. పలు అంతర్జాతీయ టోర్నీలలో విజేతగా నిలుస్తూ తన 104వ ర్యాంక్ ను 98వ ర్యాంక్‌కు మెరుగుపరచుకోగలిగింది. ఇటీవలే ముగిసిన నాలుగుదేశాల ఇంటర్ కాంటి నెంటల్ కప్, ఎనిమిది దేశాల శాఫ్ ఫుట్ బాల్ టోర్నీలలో భారత పురుషుల జట్టు విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో సైతం భారతజట్టు చెప్పుకోదగ్గ విజయాలే నమోదు చేసింది. అయినా.. ఈ రెండుజట్లు ఆసియాక్రీడల్లో పాల్గొనటానికి అవసరమైన ప్రమాణాలను అందుకోలేక పోయాయి.

ప్రధానికి ఫుట్ బాల్ శిక్షకుడి లేఖ...

చైనా వేదికగా త్వరలో జరిగే ఆసియాక్రీడల ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనటానికి భారతజట్లకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని, నిబంధనల పేరుతో అడ్డుకోడం భావ్యం కాదంటూ.. ఫుట్‌బాల్ ప్రధాన శిక్షకుడు ఇగోర్ స్టిమాక్ ప్రధాని నరేంద్ర మోదీ లేఖ అందచేశారు. ఫుట్‌బాల్ జట్లను కరుణించాలని వేడుకొన్నారు.ఆసియాక్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని ప్రధానికి మొరపెట్టుకొన్నారు. అలా పాల్గొనగలిగితే జపాన్, ఇరాన్ లాంటి పలు మేరుగైన, ప్రపంచ మేటి జట్లతో తలపడే అవకాశం భారత్ జట్టుకు దక్కుతుందని విన్నవించుకొన్నారు.ఆ లేఖకు ప్రధాని మోదీ సత్వరం స్పందించారు.ఆయన ఆదేశం మేరకు, భారత ఫుట్‌బాల్ జట్లు ఆసియా క్రీడా పోటీల్లో పాల్గొనటానికి ప్రత్యేక అనుమతి ఇస్తున్నట్లు కేంద్ర క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు.

చైనా ప్రధాన ప్రత్యర్థిగా భారత్ పోరు...

ఆసియాక్రీడల ఫుట్‌బాల్‌లో భారత్ గ్రూప్-ఏ నుంచి తన అదృష్టం పరీక్షించుకోనుంది. నిర్వాహక సంఘం విడుదల చేసిన డ్రా ప్రకారం..గ్రూప్ - ఏ లీగ్ లో ఆతిథ్య చైనా, బంగ్లాదేశ్, మియన్మార్ జట్లతో భాంత్ పురుషుల జట్టు తలపడుతుంది. మహిళల గ్రూప్-బీ లీగ్‌లో థాయ్ లాండ్, చైనీస్ తైపీ జట్లతో భారతజట్టు పోటీపడుతుంది. మొత్తం 24 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ దశలో మొదటి రెండు స్థానాలు సాధించిన జట్లు క్వార్టర్ ఫైనల్లో తలపడాల్సి ఉంది. మొత్తం ఆరు జట్లలోని నాలుగు అత్యుత్తమ మూడోస్థానం సాధించిన జట్లకు సైతం క్వార్టర్స్ లో చోటు కల్పిస్తారు. పురుషుల గ్రూపు-ఏ నుంచి చైనా, భారతజట్లు క్వార్టర్ ఫైనల్స్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తమ గ్రూపులో భారత్ కు చైనాతో మాత్రమే పోటీ అని, మిగిలిన జట్లను ఓడించడం ఏమంత కష్టంకాబోదని భారత కోచ్ స్టిమాక్ ధీమాగా చెబుతున్నారు.

రెండుసార్లు ఏషియాడ్ విజేత భారత్....

భారత ఫుట్‌బాల్ జట్టుకు ఆసియాక్రీడల్లో రెండుసార్లు బంగారు పతకం సాధించిన ఘనత ఉ ంది. 1951లో తొలిసారిగా నిర్వహించిన ఆసియా క్రీడల పోటీల ఫుట్‌బాల్‌లో స్వర్ణపతకం సాధించిన భారతజట్టు తిరిగి 1962 లోనూ బంగారు పతకం సంపాదించింది. 2002 ఆసియాక్రీడల నుంచి 23 సంవత్సరాలలోపు వయసున్న వారికి మాత్రమే ఫుట్‌బాల్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. అయితే.. గతేడాది జరగాల్సిన 2022 ఆసియా క్రీడలు కరోన దెబ్బతో ఏడాది వాయిదా పడటంతో.. ప్రస్తుత ఆసియాక్రీడల్లో 23 సంవత్సరాలు పైబడిన ముగ్గురు ఆటగాళ్లకు ఆడే అవకాశం ఇచ్చారు. దీంతో సునీల్ ఛెత్రీ, గోల్ కీపర్ గురుప్రీత్ సింగ్ సంధు, డిఫెండర్ సందేశ్ జింగాన్ లకు ఆసియాక్రీడల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ ముగ్గురు ఆటగాళ్లు మినహా మిగిలిన వారంతా 23 సంవత్సరాల లోపు వారై మాత్రమే ఉండాలి. ఆసియా క్రీడలు సెప్టెంబర్ మూడోవారం నుంచి అక్టోబర్ 8 వరకూ చైనా నగరం హాంగ్జు వేదికగా జరుగనున్నాయి. ఆసియా క్రీడల ఫుట్ బాల్ పోటీలు మాత్రం సెప్టెంబర్ 19న ప్రారంభంకానున్నాయి. అక్టోబర్ 7న ఫుట్ బాల్ గోల్డ్ మెడల్ మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ★

జవానుదీ, జన్మభూమిదీ 'రక్త'బంధమే!

కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్

కార్గిల్ యుద్ధంలో మన వీర జవాన్లు ప్రాణాలను వదులుకున్నారు గానీ, అంగుళం భూమి కూడా పొరుగు దేశానికి వదిలిపెట్టలేదని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరాజన్ అన్నారు. విజయ్ దివస్ 24వ సంస్మరణ దినం హైదరాబాద్‌లోని కేశవ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉద్విగ్న భరితంగా, దేశభక్తిపూరితంగా సాగింది. మంచుకొండలలో మన సైనికులు రోజుల తరబడి ఉండి దేశం కోసం ప్రాణత్యాగాలు చేశారని తమిళిసై అన్నారు. కానీ నేటి తరానికి అలాంటి త్యాగధన్యుల జీవితాల గురించి తెలియడం లేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. నేటి యువతకు సినీమా తారలు, క్రికెట్ తారలు బాగా తెలుస్తున్నారుగానీ, దేశం కోసం పోరాడే సైనిక దళాల గురించి కొంచెం కూడా తెలియడం లేదని అన్నారు. వీరు ఏసీలు లేకపోతే జీవితం లేదని అనుకుంటున్నారని, అలాంటిది వారు ఎండనక, వాన అనక, చలి అనక సరిహద్దులలో నిలిచిదేశాన్ని రక్షిస్తున్నారన్నారు. అటువంటి సైన్యాన్ని ఎప్పుడూ తలుచుకోవాలని అన్నారు. ఆపరేషన్ విజయ్ పేరుతో 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరులైన 527మందికి తాను నివాళి ఘటిస్తున్నాని గవర్నర్ అన్నారు. ఆ యుద్ధంలో మరొక 1400 మంది క్షతగాత్రులయ్యారు.

ఆపరేషన్ పోలో జరిగిన నేలలో (నిజాం విముక్తి కోసం పటేల్ నిర్వహించినది) ఆపరేషన్ విజయ్ 24వ సంస్మరణ కార్యక్రమం జరగడం ఎంతో విధాయకమని కూడా గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఆ రెండింటి స్ఫూర్తి నేడు కనిపిస్తున్నదని ఆమె చెప్పారు.

సైనికుడికీ, మాతృభూమికీ మధ్య ఉండేది రక్త బంధమేనని గవర్నర్ స్ఫూర్తిదాయకమైన ఒక ఉదంతాన్ని గుర్తు చేశారు. అది నేతాజీ సుభాశ్ చంద్ర బోస్ అండమాన్ మీద దాడి చేసినప్పటి సంగతి. సుభాశ్ బోస్ విదేశాలకు వెళ్లి జపాన్‌లో దేశదేశాల సైన్యాన్ని ఒకే దళంగా తీర్చిదిద్దారు. అంతా కలసి అండమాన్‌కు వచ్చారు. కానీ ఇక్కడ ఒక సైనికుడు భారతీయులే మొదట వెళ్లాలని తరువాతనే విదేశీయులు రావాలని గట్టిగా కోరాడు. నిజానికి ఆ సైనికుడి చిత్రం వేసి, వివరాలు చెబుతుంటే సభలోని వారంతా సవినయంగా లేచి నిలిచి కరతాళ ధ్వనులు చేసి దేశం పట్ల, దేశాన్ని రక్షించే సైనికుల పట్ల తమకు ఉన్న గౌరవ ప్రతి పత్తులను ప్రకటించుకున్నారు. లాన్స్ నాయక్ రామ్ చందర్ భార్య దివ్యను గవర్నర్ సత్కరించారు. పెళ్లయిన కొత్తలోనే రామ్‌చందర్ యుద్ధరంగానికి వెళ్లి అమరుడైనారు. సార్జంట్ రవిప్రసాద్ భార్య అనూరాధ పిల్లా, రైఫిల్ మ్యాన్ టి. శ్రీనివాసులు భార్య శివనీల పసారిని తరువాత సత్కరించారు. కొడుకు పుట్టిన 20వ రోజున శ్రీనివాసులు యుద్ధంలో మరణించారు. హవల్దార్ సురేశ్ గణపతి చవాన్ భార్య పూలా

విదేశాలకు చెందిన సైనికులు ఈ ఆంక్షకు నొచ్చుకున్నారు. చివరికి ఆ సైనికుడు తన అంతరంగాన్ని విప్పాడు. ఇది నా మాతృదేశం. ఈ భూమిని రక్షించుకునే క్రమంలో, విముక్తం చేసే యత్నంలో నెత్తురు చిందించవలసి వస్తే అది నా రక్తమే కావాలి. అందుకే ముందు భారతీయులం వెళతాం అని చెప్పాడు. ఈ ఉదంతాన్ని గుర్తు చేయడంతో సభా మండపం ఉద్విగ్నభరితంగా మారిపోయింది. కరతాళధ్వనులు మార్మోగాయి. ఇలాంటి మహోన్నత సత్యాలను యువతరం గ్రహించాలని గవర్నర్ కోరారు.

ఈ సందర్భంగా గవర్నర్ వీరనారులను (కార్గిల్‌లో చనిపోయిన సైనికుల భార్యలు) సత్కరించారు. ఒక్కొక్కరిని నిర్వాహకులు వేదికమీదకు పిలుస్తుంటే, వెనుక ఏర్పాటు చేసిన తెర మీద అమరుడైన దేవి కూడా గవర్నర్ చేతులు మీదుగా సత్కారం అందుకున్నారు. క్షతగాత్రుడు, హవల్దార్ ఎస్ ఆదిశంకర్ నారాయణరావును కూడా గవర్నర్ సత్కరించారు. రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్‌ను కూడా గవర్నర్ సత్కరించారు.

ఈ సందర్భంగా తాను రాసిన 'హమ్ రాహి' గ్రంథాన్ని బ్రిగేడియర్ జి. సురేశ్ గవర్నర్‌కు అందించారు. తరువాత జర్నలిస్ట్ డాక్టర్ వీరేంద్ర సింగ్ నిర్వహించిన ముఖాముఖీలో మేజర్ జనరల్ పురోహిత్ తన అనుభవాలను వెల్లడించారు. సందీప్ చౌదరి (ఐపీఎస్, జేకే పోలీస్) కూడా తన అనుభవాలను వివరించారు.

మొదట సుమధుర బృందం ప్రదర్శించిన గణేశ వందనం ప్రేక్షకులను అలరించింది. ★

మదన్‌దాస్ : ఎందరికో స్ఫూర్తి, ప్రేరణ!

ఎమర్జెన్సీ సమయం సహా పలు సందర్భాలలో యువతకు స్ఫూర్తిగా నిలిచిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సీనియర్ ప్రచారక్, భారతీయ మజ్దూర్ సంఘ్ పూర్వ ప్రభారి మదన్‌దాస్ దేవి (81) జులై 24న మరణించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లోని కరమల గ్రామంలో 9 జులై 1942లో జన్మించిన మదన్‌దాస్‌దేవీజీ చాలా చిన్న వయసులో స్వయం సేవక్ అయ్యారు. పూణెలో ఎం.కాం., ఎల్ ఎల్‌బి పూర్తిచేసిన ఆయన చార్టర్డ్ అకౌంటెంట్ కూడా కావడం విశేషం. తాను చదువుకుంటున్న రోజుల్లో ఏబీవీపీలో చేరిన ఆయన 1966లో ముంబై శాఖ కార్యదర్శి బాధ్యతలను చేపట్టారు. రెండేళ్ల అనంతరం, పూర్తి స్థాయి కార్యకర్త అయిన ఆయన పశ్చిమ జోన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులయ్యారు. తన జీవితంలో ఎక్కువ కాలం ఆయన ఆ విద్యార్థి సంస్థకు స్ఫూర్తిగా నిలిచారు. అంటే, 1970 నుంచి 1992 వరకు జాతీయ కార్యదర్శిగా ఎమర్జెన్సీ కాలంలో సైతం కార్యకర్తలకు స్ఫూర్తిగా, ప్రేరణగా నిలిచారు. ఆయనను ఎమర్జెన్సీ కాలంలో కలుసుకుని, ఆయన చేస్తున్న రహస్య కార్యకలాపాలతో స్ఫూర్తిని పొంది సమాజసేవలో నిమగ్నమైన విద్యార్థులు ఎందరో! అనంతరం ఆయన ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ సహ ప్రచారక్‌గా, సహ కార్యవాహ్‌గా తన సేవలను అందించారు.

వాజ్‌పేయి ప్రభుత్వం కాలంలో ఆయన సంఘ్‌కు, బీజేపీ మధ్య వారధిగా,పాయింట్స్ పర్సన్‌గా పనిచేశారు. అనంతరం, 2009లో ఆయన ఆర్

ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యునిగా పనిచేశారు. చిన్నతనం నుంచే దేశ సేవలో తన జీవితాన్ని గడిపిన మదన్‌దాస్ దేవి తన సుదీర్ఘ ప్రయాణంలో సంఘ్ కార్యకర్త నుంచి బీజేపీకి రాజకీయ పరిశీలకుడిగా వివిధ హోదాల్లో పని చేశారు. ఆయన మార్గదర్శనంలో వివిధ ప్రాంతాలలో సంఘ్, సంఘటన పెరిగాయి.

దాస్ స్ఫూర్తితో అనేక మంది కార్యకర్తలు ఎదిగారు. అందులో ముఖ్యమైన వాళ్లు అరుణ్ జైట్లీ, అనంత కుమార్, ధర్మేంద్ర ప్రధాన్, జేపీ నడ్డా, సుశీల్ కుమార్ మోదీ, మహారాష్ట్ర మంత్రి చంద్రకాంత్ పాటిల్ తదితరులు బీజేపీలో నేడు కీలక బాధ్యతలు నిర్వహించారు, నిర్వహిస్తున్నారు. పుణెలోని తన ఇంటిని సంఘ పరివార క్షేత్రాలకు విరాళంగా ఇచ్చారు.

ఆయన బోధనలను అనుసరిస్తూ, పనిని పెంచుకోవడం అన్నది ఆయనకు నిజమైన నివాళి అన్నారు ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్. 'మదన్‌దాస్ దేవీజీ ప్రతి వ్యక్తి మనసును తాకి, వారిని గెలుచుకునేవారు. జీవితానికి సరైన దిశ చూపించే తల్లిదండ్రుల వంటి వారు. సంఘ్ పని చేసే సమయంలోనూ, వ్యక్తులతో అనుసంధానం అయ్యే సమయంలోనూ ప్రచారక్ ఎంతో భరించవలసి ఉంటుంది. అది అంత తేలికైన పని కాదు. అటువంటి స్థితిలో ఆయన అంతర్గతంగా వ్యధ చెందుతున్నా స్థితప్రజ్ఞుడిలా జీవించారు. ఆయన నవ్వుతూ, ఆహ్లాదకరంగా నిష్క్రమించారని డా॥ భగవత్ అన్నారు.

మదన్‌దాస్ దేవీజీ హఠాన్మరణం విచారంలో ముంచెత్తిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఆయన జీవితాన్నంతా దేశసేవకే అంకితం చేశారు. నేను ఆయనతో సన్నిహితంగా కలిసిపని చేయడమే కాక ఆయన నుంచి ఎన్నో విషయాలను నేర్చుకునే అవకాశం నాకు కలిగింది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు ఆ భగవంతుడు శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను' అన్నారు.

'మదన్‌దాస్ దేవీ మరణించారన్న సమాన చారందు:ఖదాయకమైంది. దేశసేవకై నిస్వార్థంగా జీవితాన్ని అంకితంచేసిన మదన్‌దాస్‌జీ మరణం సంస్థకు పూడ్చలేని నష్టం' అని అమిత్‌షా నివాళులర్పించారు. ★

మణిపూర్‌కు చొరబాట్లు పెద్ద సమస్యే

- ఐవైఆర్ కృష్ణారావు

హైదరాబాద్: 'మణిపూర్ సమస్య – శాశ్వత పరిష్కార మార్గాలు' అనే అంశంమీద హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాంగణంలో జూలై 31న వర్క్ షాప్ నిర్వహించారు. విశ్వసంవాద కేంద్రం, తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఈశాన్య ప్రాంతం సమస్యాత్మక ప్రాంతంగా మొదట గుర్తించినది సర్దార్ పటేల్ అని గుర్తుచేశారు. దీనిని భారతదేశ ప్రధాన భూభాగానికి అనుసంధానం చేయడంపై ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉందని కృష్ణారావు చెప్పారు. కానీ దురదృష్టవశాత్తు ఈ దిశగా అడుగులు పడటం లేదని విచారించారు. ఇది కొండప్రాంతం కావడం, చాలాకాలం అక్కడ పరిపాలన సజావుగా లేకపోవడం, ఉగ్రవాదం పెరిగిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కృష్ణారావు అన్నారు. మాదక ద్రవ్యాల సాగుతో ఇక్కడ పరిస్థితి ప్రమాదకరంగా మారిందని చెప్పారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలు, సమస్యలకు కొన్ని పరిష్కార మార్గాలని ఆయన సూచించారు. చొరబాట్లను నియంత్రించడం, సుపరిపాలన అందించడం, మాదకద్రవ్యాల సాగుపై ఉక్కుపాదం మోపడం, వివిధ

తెగలు, జాతుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడం ఇందుకు పరిష్కార మార్గాలని చెప్పారు. మరో అతిథి, జాగృతి పత్రిక సంపాదకులు డా॥ గోపరాజు నారాయణరావు మాట్లాడుతూ మణిపూర్ సమస్యను సమగ్రంగా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. కానీ స్వార్థపూరిత రాజకీయ శక్తులు దీనిని జఠిలం చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విశ్వనాథ్, తెలంగాణ ప్రాంత సహ ప్రచార ప్రముఖ్ రాజగోపాల్ పాల్గొన్నారు. ★

తెలుసుకుందాం

చాముండేశ్వరి దేవాలయం-మైసూర్

కర్ణాటకలోని మైసూరు జిల్లాలో మైసూరు ప్యాలెస్‌కి 13 కిలోమీటర్ల దూరంలో చాముండేశ్వరి కొండపై ఈ ఆలయం కొలువుదీరింది. ఈ అమ్మవారిని పార్వతి అని, శక్తి అని, దుర్గ అని కూడా పిలుస్తుంటారు. ఈ ఆలయాన్ని 12వ శతాబ్దంలో హొయసల పాలకులు నిర్మించారు. మైసూరు మహారాజులు ఈ అమ్మవారిని కులదేవతగా ఆరాధించారు.

కథ

గుమ్మడికాయ - మర్రిపండు



పక్క ఊరికి ఓ పని మీద బయలుదేరాడు నస్రుద్దీన్ అనేవ్యక్తి.

ఎండ ఎక్కువగా ఉండడంతో కాస్త దూరం నడిచేసరికి ఆయన బాగా అలసిపోయాడు.

ఆయన పాదాలకు ఓ పెద్ద గుమ్మడికాయ తగలడంతో ఒక్కసారి ఆగి గుమ్మడి తీగను పరీక్షగా చూశాడు.

'తీగ చూస్తే ఇంత సన్నగా ఉంది. అంత పెద్దకాయలు ఎలా కాస్తున్నాయి?' అని ఆశ్చర్యపోయాడు.

కొంచెం ముందుకు జరిగాడు. మర్రిచెట్టు నీడ కిందకు చేరుకున్నాడు. అక్కడ నస్రుద్దీన్ కాళ్లకు మర్రిపళ్లు తగిలాయి. వాటిని కూడా పరీక్షగా చూశాడు.

'ఇంత పెద్ద చెట్టుకి ఇంత చిన్నపళ్లేంటి! ఇది మరి అన్యాయం. ఆ గుమ్మడిపాదు పెద్దకాయలతో ఎక్కువ

పద్యము

వంపుకర్రగాచి వంపు తీర్చగవచ్చు
కొండలన్ని పిండిగొట్టవచ్చు
కఠినచిత్తు మనసు కరిగింపగా రాదు.
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : వంకరగా ఉన్న కర్రను మంటలో వేడి చేసి తిన్నగా చేయవచ్చు, కొండలను పిండి చేయవచ్చు. కానీ కఠిన చిత్తుని దయావంతునిగా మార్చలేం.

శ్లోకము

సత్యం మాతా పితా జ్ఞానం,
ధర్మో భ్రాతా దయా సఖా
శాంతిః పత్నీ క్షమా పుత్రః
షడేతే మమ బాంధవాః

భావం : సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి,ధర్మమే సోదరుడు, దయయే మిత్రుడు, శాంతియే భార్య, క్షమయే పుత్రుడు. ఈ ఆరుగురు నా ఆప్తబంధువులు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అమృతం	వడి
అక్షి	వెన్నెల
యవనిక	సుధ
కౌముది	తెర
వేగం	కన్ను

ఇక్షు-ంగ్ల ;ఇన్లైట-ర్యాఖ ;ర్ధత-క్షడ్యాయ
ఇన్లైక్ష-క్లోఖ ;ర్ధన్ల-ంఖాన్లో : ణాఖమ్యాన్ల

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

సీఎన్ ముత్తురంగ ముదలియార్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త. 1888వ సంవత్సరంలో తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా, పూవిరుంతవల్లిలోని నజరేత్‌పేట్‌లో జన్మించారు. ముదలియార్ కమరాసర్ వంటి వారితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయి జైలు శిక్ష కూడా అనుభవించారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేశారు. ఫిబ్రవరి 2, 1949న తుదిశ్వాస విడిచారు.

భారం మోస్తుంటే ఇంత బలమైన మర్రిచెట్టుకి చిన్న చిన్న కాయలా? నేనే గనుక దేవుణ్ణయితే మర్రిచెట్టుకి గుమ్మడికాయలు, గుమ్మడి పాదులకు మర్రిపళ్లు కాయించేవాణ్ణి' అనుకున్నాడు.

కాసేపు కునుకు తీద్దామని చెట్టుకింద పడుకున్నాడు. ఇంతలో చిన్నగా గాలి వీచింది.

ఆ గాలికి చెట్టుకొమ్మలు కదలడంతో ఓ మర్రిపండు నస్రుద్దీన్ తలపై పడింది. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

'దేవుడు చాలా తెలివైనవాడు కాబట్టే మర్రిచెట్టుకు ఇంత చిన్న పళ్లు కాయిస్తున్నాడు.

ఒకవేళ ఈ చెట్టుకి గుమ్మడికాయలే కాసుంటే ఇప్పుడు నా బుర్ర పగిలిపోయుండేది. భగవంతుడిలో తప్పులెన్నడం ఎంత తెలివితక్కువ' అనుకుంటూ లెంపలు వేసుకున్నాడు నస్రుద్దీన్. ★

జనరల్ నాలెడ్జ్

1. పశ్చిమ బెంగాల్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎవరు?
2. ప్రపంచ ఆహార దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
3. గ్రీస్ దేశ రాజధాని ఏది?

జవాబులు: 1. మమతా బెనర్జీ 2. అక్టోబర్ 16, 3. ఏథెన్స్

మెదడుకు మేత

కిటకిట తలుపులు
కిటారి తలుపులు
ఎప్పుడు మూసినా
చప్పుడు కావు?

జవాబు : ఉమ్మెత్త

మంచిమాట

ఎగతాళి చేయడం, వ్యంగ్యంగా మాట్లాడటం వాదనలో సత్తా లేదనడానికి నిదర్శనాలు!

వారఫలాలు

07 - 14 ఆగస్టు 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

చేపట్టిన కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. ఆత్మీయులు, బంధువులతో ఆనందాన్ని పంచుకుంటారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. విద్యార్థులకు ఆశించిన అవకాశాలు తథ్యం. ఉద్యోగులు అనుకున్న హోదాలు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు, రచయితలు, కళాకారులకు పట్టింది బంగారమే. 12,13 తేదీల్లో దూరప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఇంటిలో శుభకార్యాలు నిర్వహిస్తారు. నిరుద్యోగుల శ్రమ ఫలిస్తుంది. ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఇంటి నిర్మాణయత్నాలలో కదలికలు. కొత్త ప్రత్యర్థులను సైతం ఆకట్టుకుంటారు. విద్యార్థులకు అనుకూల సమయం. రావలసిన సొమ్ము కొంత జాప్యమైనా పూర్తిగా అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగులకు అనుకూల మార్పులు. 10,11 తేదీల్లో అనారోగ్యం. బంధువులతో వివాదాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడి ఉత్సాహంగా గడుపుతారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆస్తుల వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. వ్యాపారులు అనుకున్న విధంగా విస్తరణ చేస్తారు. ఉద్యోగస్తులకు మరింత అనుకూల కాలం. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు లక్ష్యాలు సాధిస్తారు. 10,11 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

పరిచయాలు మరింత విస్తృతమవుతాయి. ఆర్థికంగా బలం చేకురుతుంది. దీర్ఘకాలిక సమస్యల నుంచి గట్టెక్కుతారు. ఒక సంఘటన విశేషంగా ఆకట్టుకుంటుంది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటి నిర్మాణాల్లో జాప్యం తొలగుతుంది. పారిశ్రామివేత్తలు,కళాకారులు, క్రీడాకారులకు విస్తృత అవకాశాలు. 12,13 తేదీల్లో దుబారా ఖర్చులు. ఆరోగ్య సమస్యలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పరిస్థితులు అనుకూలిస్తాయి. స్వల్ప అనారోగ్యం కలిగినా ఉపశమనం పొందుతారు. ఆస్తుల వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. యుక్తితో కొన్ని వివాదాలు పరిష్కరించుకుంటారు. విద్యార్థులు విదేశీ విద్యావకాశాలు సాధిస్తారు. వ్యాపారులు నూతన పెట్టుబడులను అందుకుంటారు. 7.8 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆంజనేయ దండకం పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. విలువైన సమాచారం అందుతుంది. ఆస్తుల వ్యవహారాలలో సమస్యలు తీరి ఊరట లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రావచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 9,10 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులతో వివాదాలు. శివాష్టకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వ హిస్తారు. నిరుద్యోగులకు శుభవర్తమానాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రాగలవు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు విశేష గుర్తింపు పొందుతారు. 11,12తేదీల్లో దూరప్రయాణాలు. సోదరులతో వివాదాలు. శివాలయంలో అభిషేకం చేయించుకుంటే మంచిది.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

పెండింగ్‌లో పడిన కార్యక్రమాలను పూర్తి చేస్తారు. రాబడి మరింత ఉత్సాహాన్నిస్తుంది. ఆస్తుల వివాదాలు పరిష్కారదశకు చేరతాయి. కాంట్రాక్టర్లకు శుభదాయకంగా ఉంటుంది. వ్యాపారులు లాభాల దిశగా అడుగులేస్తారు. ఉద్యోగస్తులకు అనుకూల సమాచారం రాగలదు. 8.9 తేదీల్లో వృథాఖర్చులు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కార్యక్రమాలలో ఆటంకాలు తొలగుతాయి. విద్యార్థులు, నిరుద్యోగులకు విజయాలు సొంతమవుతాయి. వాహనాలు, స్థలాలు కొంటారు. రావలసిన సొమ్ము సకాలంలో అందుతుంది. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అంచనాలు నిజమవుతాయి.7,8 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. బంధువిరోధాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కార్యక్రమాలు చకచకా పూర్తి చేస్తారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. గృహ నిర్మాణయత్నాలు సానుకూలం. రావలసిన సొమ్ము అంది అవసరాలు తీరతాయి. ఉద్యోగులు సంతోష కరమైన సమాచారం అందుకుంటారు. కళాకారులు, రచయితలకు గుర్తింపు లభిస్తుంది. 9,10 తేదీల్లో వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో తగాదాలు. వేంకటేశ్వరస్వామిని పూజించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ముఖ్య కార్యక్రమాలలో కొద్దిపాటి అవరోధాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు నెలకొంటాయి. ఆస్తుల విషయంలో అగ్రిమెంట్లు వాయిదా వేస్తారు. ఉద్యోగులకు స్థానచలనం. వ్యాపారులకు సామాన్య లాభాలు దక్కుతాయి. కళాకారులు, పరిశోధకులు, క్రీడాకారులకు పురస్కారాలు అందుతాయి. 9.10 తేదీల్లో ఆకస్మిక ధనలాభం, యత్నకార్యసిద్ధి. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం.రావలసిన సొమ్ము అందుతుంది. భాగస్వామ్య వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నత హోదాలు తథ్యం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 12,13 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. కుటుంబంలో చికాకులు. లక్ష్మీనృసింహ స్తోత్రాలు పఠించండి.

పదరసం-427

ఆధారాలు

అడ్డం

1. అయోధ్య నెలవైన నదీతీరం (3)
3. వింటే దీనినే వినాలట (3)
5. రుచి, అనుభవం (2)
7. రాబడి కాదు....(2)
8. శరీరం (2)
9. భోజనమే...అచ్చ తెలుగు (2)
10. గాథాసప్తశతి రచయిత (3)
11. సగం..సొరుగు..అటు నుంచి (2)
13. స్వల్పం...అల్పం (2)
17. తల్లులు (3)
18. కొబ్బరి (4)
20. భార్య (2)
21. కట్టడానికి ఇదే బలం (3)
25. వాయసం అరుపు (2)
26. పొట్టి
27. పలుకు, వాక్కు
28.కీర్తి, ప్రతిష్ఠ
30. అలసట (4)
31.స్వామికి వికృతి (2)
32. కవిత్వం చెప్పేవాడు (2)

నిలువు

1. రెండు చేతులతో బాణాలు వేసేవాడు (4)
2. వేగం, శీఘ్రం (2)
3. సూర్యుడు (3)
4. ఒక వాద్య పరికరం (3)
6.లోహ విహంగం (3)
8. సుప్రభాతం, చైతన్యం (5)
12. తాత జోడి...కింద నుంచి (2)
14. చేతి వస్త్రం (3)
15. ఆదిలేనిది, ప్రాచీనం (3)
16.భుజగం, పాము (2)
19. రాహువుతో పాటే....(3)
20. ఊరగాయని ఇలానూ అంటారు (4)
22. పెళ్లిలో వరుడు చేసే బాస (5)
23. ఈ కవిని ఎటు చదివినా ఒకటే (5)
24.వంక, నెపం (2)
25. ఆడకోయిల, బాణుని కావ్యం (4)
27. దండ, హారం (3)
29. సందేహం, ఊహ (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

1	2		✠	3		4	✠	5	6
7		✠	8		✠	9		✠	
	✠	10			✠	11	12	✠	
13	14	✠		✠	15	✠	✠	16	✠
✠	17			✠	18		19		✠
20		✠	21	22		✠		✠	23
	✠	24	✠		✠	25		✠	
	✠	26			✠		✠	27	
28	29	✠	✠		✠	30			
✠		✠	31		✠		✠	32	

పదరసం - 427

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

సమాధానాలను పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 ఆగష్టు 21 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 423 సమాధానాలు

1 శృం	గా	2 రం	✠	3 వి	4 భు	డు	✠	5 హం	న
గే	✠	6 వ	7 గ	✠	వ	✠	8 పా	ఖి	✠
9 రి	10 గు	✠	11 తి	12 క్కు	న	✠	ల	✠	13 బ
✠	14 రు	బి	✠	15 అ	వి	✠	16 ము	షి	కం
17 పా	వు	✠	18 ని	✠	జ	✠	రు	✠	✠
✠	✠	19 బా	వ	✠	20 యం	త్రం	✠	21 సా	22 మ
23 అ	శ	ని	పా	తం	✠	✠	24 జ	✠	హా
న	✠	వ	✠	25 తు	బి	✠	ల	✠	వం
26 సూ	రి	✠	27 పూ	వు	✠	28 వి	ధి	✠	క
య	✠	స	29 రి	✠	30 పా	త్తు	✠	31 త	ల్పం

విజేతలు: శాంతికుమారి, పి.సీతామహాలక్ష్మి, నాయని రాములు,పులికంటి రాజేశ్వరరావు, నిడసనమెట్ల రంగా రావు, ఎస్.భాగ్యశ్రీ, ఎస్.పూర్ణకుమారి, గండ్లూరి ఆనంద్, పొన్నపల్లి సువర్చల, సోమవరుణ్, ఎ.ప్రదీప్‌కుమార్, వారణాసి ప్రవంతి, రాయవరపు శేషు, తత్త్వాది రాజేంద్ర ప్రసాద్, డా.జి.యన్.ప్రసాదు, ఆడారిలక్ష్మి, యర్రమిల్లి ప్రభాకరరావు, వై.విజయలక్ష్మి, ఎ.కె.ఎ.విశాలాక్షి, కె.వరుణ్, బాచరాజు విజయలక్ష్మి, డా. బి.ధన్వంతరి, విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, ప్రదీప్, సుధారాణి, కాశీభట్ల సూర్యప్రభ,గట్టు బుచ్చయ్య, కాంతామణి

ఈ వారం విజేత : ఎస్. ఫణి మంజరి, విజయవాడ

అరుణ

BRO

పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టి క్రియాశీలకంగా ఆ రంగంలో పనిచేసే క్రమంలో కొన్నేళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్నారు. రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిన తర్వాత, కారణాలు ఏవైనా మళ్లీ నటనవైపు దృష్టి మరల్చారు. ఆ క్రమంలో ఆయన రీ-ఎంట్రీ ఇచ్చిన 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' చిత్రాలు ఒకటి హిందీకి, మరొకటి మలయాళ చిత్రానికి రీమేక్. విశేషం ఏమంటే తాజాగా వచ్చిన మూడో సినిమా 'బ్రో' సైతం తమిళ చిత్రం 'వినోదాయ సిత్తం'కు రీమేక్. టి.జి. విశ్వప్రసాద్‌కు చెందిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుండి వచ్చిన 25వ చిత్రం 'బ్రో'. ప్రముఖ నటుడు, దర్శకుడు సముతిర కని మాతృకను డైరెక్ట్ చేసి కీలక పాత్ర పోషించారు. ఆయన ఈ తెలుగు రీమేక్‌నూ తెరకెక్కించారు. సముతిర కనికి తెలుగులో ఇది దర్శకుడిగా నాలుగో చిత్రం.

సందేశాత్మక వినోద చిత్రం

కథ విషయానికి వస్తే... మార్కండేయులు (సాయితేజ్) చిన్నప్పుడే తండ్రిని కోల్పోతాడు. దాంతో తల్లితో పాటు ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత అతని భుజాలపై పడుతుంది. తాను కూడా ఓ పెద్ద కంపెనీలో ఉన్నతమైన స్థానం సంపాదించుకుంటాడు. ఈ క్రమంలో ఓ హిట్లర్ అన్నయ్యలా తయారవుతాడు. అన్నీ తాను చెప్పినట్టే, తన ఇష్టప్రకారమే జరగాలని అనుకుంటాడు. ప్రేమ, ఆప్యాయతల కంటే బాధ్యతలకే ప్రాధాన్యం ఇస్తాడు. అనుక్షణం టైమ్ లేదంటూ కాలంతో పరుగులు తీస్తుంటాడు. అలాంటి మార్కండేయులు రేపు తన పుట్టిన రోజు అనగా వైజాగ్ నుండి హైదరాబాద్ వస్తూ మార్గం మధ్యలో ప్రమాదంలో చనిపోతాడు. కాలం చేతుల్లోకి వెళ్లిపోతాడు. పెద్ద చెల్లి పెళ్లి, చిన్న చెల్లి చదువు, జీవితంలో సెటిల్ కావాల్సిన తమ్ముడు, తన ప్రేమ వ్యవహారం అన్నీ పెండింగ్‌లో ఉండగానే ఇది జరిగిపోతుంది. అయితే... టైమ్ ఆఫ్ గాడ్ (పవన్ కళ్యాణ్) సహకరంతో ఓ తొంభై రోజులు అతనికి జీవించే ఆస్కారం కలుగుతుంది. ఈ సమయంలో అతను తన బాధ్యతలను ఎలా పూర్తి చేశాడు? చేసిన తప్పుల్ని ఎలా సరిచేసుకున్నాడు? అనేదే మిగతా కథ.

మరణం చుట్టూ తిరిగే ఇలాంటి కథలను తెర మీద చూసిన ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నలభై యేళ్లు దాటిన వారు బాగా కనెక్ట్ అవుతారు. అదే సమయంలో అందులోని చేదు నిజాన్ని అంగీకరించడానికి వాళ్లకు మనస్కరించదు. 'మేం లేకపోతే కుటుంబం ఏమైపోతుందో' అని బెంగపడటంలోనే వాళ్లకు ఓ తెలియని ఆనందం ఉంటుందేమో! అయితే ఎవరు ఉన్నా లేకపోయినా జరగాల్సినవి జరిగిపోతాయనే సత్యాన్ని ఈ సినిమా ద్వారా తెలిపారు. అంతేకాదు. మనం కేవలం ఈ భూమి మీదకు అతిథులుగా వచ్చాం. ఏదో ఒకరోజు దీనిని విడిచి వెళ్లాల్సిన వాళ్లమే. దీనిని రాబోయే తరాలకు చక్కగా అందించడమే మనం చేయాల్సిన మంచి పని. అలా కాకుండా దీనిని నాశనం చేయాలి? దోపిడీ చేయాలి? అనుకోవడం తప్పు అని కూడా స్పష్టంగా చెప్పారు. ఈ సంభాషణలకు పొలిటికల్ టచ్ ఇవ్వడంతో అలా దోపిడీ, దౌర్జన్యాలకు దిగుతున్న ప్రభుత్వాలు భుజాలు తడుముకుంటున్నాయి. అలానే ఆంధ్రప్రదేశ్‌లోని మంత్రి అంబటి రాంబాబును దృష్టిలో పెట్టుకుని పృథ్వీరాజ్‌పై చిత్రీకరించిన కామెడీ సీన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సినిమాకు మరింత ప్రచారాన్ని తెచ్చిపెడుతున్నాయి.

నటీనటుల విషయానికి వస్తే... పవన్ కళ్యాణ్ తన బిజీ షెడ్యూల్‌లో కేవలం మూడు వారాలు మాత్రమే ఈ సినిమాకు వర్క్ చేశారని దర్శక నిర్మాతలే చెబుతున్నారు. దాంతో ఆయన నటన చాలా సాదా సీదాగా ఉంది. ఏ సీన్ కోసం కూడా అదనంగా కష్టపడినట్టు అనిపించదు. అలానే రీటేక్స్‌కూ ఛాన్స్ లేకుండా చేసింది చేసినట్టు తీసుకున్నారనే అనిపిస్తోంది. అయితే ఆయన పోషించింది 'టైమ్' పాత్ర కాబట్టి గ్రాఫిక్ మాయాజాలంతో ఆ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్లారు. పవన్ కళ్యాణ్ పాత సినిమాల్లోని పాటలను, మేనరిజమ్స్‌ను సందర్భానుసారంగా వాడేయడంతో నటనపై దృష్టి పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. సాయితేజ్ తన పాత్రకు చక్కని న్యాయం చేకూర్చాడు. అతని ప్రియురాలిగా కేతిక శర్మ ఓకే. యువతను ఆకట్టుకునే విధంగా వాళ్ల మీద ఓ డ్రీమ్ సాంగ్, మాస్‌ను ఎట్రాక్ట్ చేయడం కోసం ఐటమ్ సాంగ్ పెట్టేశారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను భరణి, చేంబోలు రాజా, ప్రియా ప్రకాశ్, రోహిణి, సుబ్బరాజు, వెన్నెల కిశోర్, యువ లక్ష్మీ, అలీ రెజా, సూర్య శ్రీనివాస్ తదితరులు పోషించారు. దర్శకుడు సముతిర కని కూడా అతిథి పాత్రలో మెరిశారు.

తమన్ నేపథ్య సంగీతం బాగుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు ఎలివేట్ కావడానికి తమన్ సంగీతం ఎంతో దోహదపడింది. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ పవన్ పాత సినిమా పాటలు వాడుకోవడంతో ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. సుజిత్ వాసుదేవ్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నాయి. నిర్మాణ విలువలూ బాగున్నాయి. ఈ చిత్రానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, చిత్రానువాదం సమకూర్చారు. అర్థవంతమైన, ఆలోచింపచేసే సంభాషణలను త్రివిక్రమ్ అందించారు. మరణం తదనంతర పరిణామాల నేపథ్యంలో తెరకెక్కిన 'బ్రో' యువతను ఎంతవరకూ ఆకట్టుకుంటుందో చెప్పడం కష్టమే. పవన్ కళ్యాణ్ అభిమానులకు, ఫ్యామిలీ ఆడియెన్స్‌కు ఇది నచ్చే ఆస్కారం ఉంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

ఎడారిలో రాజసం

ఇది రాజస్తాన్‌లోని రణక్‌పూర్‌లోని జైన దేవాలయం. పాలీ జిల్లాలో ఆరావళి పర్వత శ్రేణులలో దీనిని నిర్మించారు. క్రీస్తుశకం 14-15 శతాబ్దాలలో నిర్మించిన ఈ ఆలయంలో రుషభనాథ తీర్థంకరుని ఆరాధిస్తారు. దేశంలోని పెద్ద జైన దేవాలయాలన్నీ మూడు అంతస్తులతో నిర్మిస్తారు. ఇది కూడా అంతే. 1,444 స్తంభాలు ఇందులో ఉన్నాయి. అన్నీ శిల్పకళతో ఉట్టి పడుతూ ఉంటాయి. ఒక స్తంభం మీద ఉన్న ఉలి చిత్రణ మరొక స్తంభం మీద కానరాదు. దేనికదే ప్రత్యేకం. ఇక్కడ పార్శ్వనాథుడి విగ్రహాన్ని 1008 తలల పాము పడగ కింద ఉన్నట్టు చెక్కారు. ఇంత పెద్ద పాముకి అన్ని తోకలు కూడా ఉన్నాయి.

రెండో మందిరం మొదటి మందిరం ఒకేలా కనిపిస్తున్నా నిజానికి రెండూ వేర్వేరు. ఇది అబూ పర్వతశ్రేణులలోని దిల్వారా మందిరం. ఇది కూడా మందిరమే.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 42

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-

వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-

వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687